


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు





సంపుటి : 12 సంచిక : 2 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ ఆదివారం 08 సెప్టెంబర్ 2024 వెల : 5/-రూ॥

VOLUME :12 ISSUE : 2 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED FROM : KAKINADA SUN 08 SEPTEMBER 2024 PRICE : 5/- RS

*Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur*


## ప్రజలను చల్లగా చూడు స్వామీ

- విఘ్నరాజుకు తొలి పూజ చేసిన సీఎం చంద్రబాబు
- విజయవాడ కలెక్టరేట్‌లో చవితి వేడుకలు
- ఆశీర్వచనం అందజేసిన వేద పండితులు
- వరద సహాయక చర్యల పర్యవేక్షణతో సీఎం చంద్రబాబు బిజీ
- నేడు వినాయకచవితి
- జిల్లా కలెక్టర్ కార్యాలయంలోనే పండుగ జరుపుకున్న చంద్రబాబు



**పెన్ పవర్,విజయవాడ :** వరద ముంపు ప్రాంతాల పరిశీలన, సహాయక చర్యల పర్యవేక్షణతో గత కొన్ని రోజులుగా ఏపీ సీఎం చంద్రబాబు క్షణం తీరిక లేకుండా ఉన్నారు. విజయవాడ వరద గుప్పిట్లో చిక్కుకున్నప్పటి నుంచి ఆయన విజయవాడ కలెక్టరేట్ తన నివాసంగా చేసుకున్నారు. అక్కడి నుంచే కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో, చంద్రబాబు ఇవాళ వినాయక చవితి పండుగను తన నివాసంలో కాకుండా విజయవాడ కలెక్టరేట్ లోనే జరుపుకున్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గణేశుని పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదపండితులు సీఎంకు ఆశీర్వచనం అందించారు. ఈ పూజలో చంద్రబాబుతో పాటు మంత్రులు, అధికారులు కూడా పాల్గొన్నారు. వరద ముంపు ప్రాంతాల పరిశీలన, సహాయక చర్యల పర్యవేక్షణతో గత కొన్ని రోజులుగా ఏపీ సీఎం చంద్రబాబు క్షణం తీరిక లేకుండా ఉన్నారు. విజయవాడ వరద గుప్పిట్లో చిక్కుకున్నప్పటి నుంచి ఆయన విజయవాడ కలెక్టరేట్ తన నివాసంగా చేసుకున్నారు. అక్కడి నుంచే కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో, చంద్రబాబు ఇవాళ వినాయక చవితి పండుగను తన నివాసంలో కాకుండా విజయవాడ కలెక్టరేట్ లోనే జరుపుకున్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గణేశుని పూజలో పాల్గొన్నారు.



ఈ సందర్భంగా వేదపండితులు సీఎంకు ఆశీర్వచనం అందించారు. ఈ పూజలో చంద్రబాబుతో పాటు మంత్రులు, అధికారులు కూడా పాల్గొన్నారు.

## ఖైరతాబాద్ గణేశుడికి తొలిపూజలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి



- ఉత్సవాలను కమిటీ గొప్పగా నిర్వహిస్తోందన్న ముఖ్యమంత్రి
- భాగ్యనగరంలో లక్షా 40 వేల విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడి
- గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్ అందించాలని నిర్ణయించామన్న సీఎం

**పెన్ పవర్,హైదరాబాద్:** ఖైరతాబాద్ సప్తముఖ మహాశక్తి గణపతిని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దర్శించుకొని తొలిపూజలు చేశారు. గణేశ్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు సీఎంకు ఘనస్వాగతం పలికారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే దానం నాగేందర్, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ తదితరులు గణేశుడిని దర్శించుకున్న వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... మన దేశంలోనే అత్యంత గొప్పగా ఖైరతాబాద్ గణేశుడి ఉత్సవాలను కమిటీ నిర్వహిస్తోందన్నారు. ఏడు దశాబ్దాలుగా భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ ఉత్సవాలను తమ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని, అందుకే ఉత్సవ కమిటీ సమస్యలను అడిగి తెలుసుకున్నామని పేర్కొన్నారు.

భాగ్యనగరంలో లక్షా 40 వేల విగ్రహాలను ఏర్పాటు చేసి పూజిస్తున్నారని వెల్లడించారు. గణేశ్ మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందించాలని నిర్ణయించిందన్నారు. అకాల వర్షాలతో పలు జిల్లాల్లో వరద బీభత్సం నెలకొందని... అందరి పూజలు, దేవుడి ఆశీస్సులతో వరదల నుంచి బయటపడ్డామన్నారు. గతంలో పీసీసీ అధ్యక్షుడిగా, ఈరోజు సీఎంగా గణనాథుడి ఆశీస్సులు తీసుకున్నట్లు చెప్పారు.

## కుట్ర అని తేలితే ఎవరున్నా విడిచిపెట్టబోం



- ప్రకాశం బ్యారేజీ గేట్లను బోట్లు ఢీ కొట్టిన ఘటనపై మంత్రి సందేహాలు
- బోట్లు అన్నీ ఒకే రంగులో ఉండడంపై మంత్రి కొల్లు రవీంద్ర అనుమానం
- విచారణ జరుపుతున్నామని వెల్లడించిన మంత్రి

2

## శభాష్ నిమ్మల గారు.. అభినందించిన నారా లోకేశ్




2

## వరద బాధితులకు రూ కోటి అందించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

- విజయవాడ కలెక్టరేట్‌లో చంద్రబాబుతో పవన్ భేటీ
- సీఎం సహాయ నిధికి రూ.1కోటి చెక్ అందజేసిన జనసేనాని
- పవన్ ఆరోగ్యం గురించి ఆరా తీసిన చంద్రబాబు

2లో



## ఈ గణేశుడు చాలా కాస్ట్ లీ గురూ.. ఏకంగా రూ. 400కోట్లతో బీమా!

- దేశవ్యాప్తంగా ఘనంగా గణేశ్ చతుర్థి వేడుకలు
- వివిధ రూపాల్లో వినాయకుడి కనువిందు
- స్పెషల్ అట్రాక్షన్‌గా ముంబైలోని జీఎస్‌బీ సేవా మండల్ మహాగణపతి
- ఈసారి విఘ్నేశ్వరుడి విగ్రహాన్ని 66 కేజీల బంగారం, 325 కేజీల వెండి ఆభరణాలతో అలంకరణ
- అందుకే ఈ ఉత్సవాలకు రూ. 400 కోట్లతో బీమా చేయించిన నిర్వాహకులు

2లో





## బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం... కోస్తా జిల్లాలకు వర్ష సూచన

- వాయవ్య, మధ్య బంగాళాఖాతంలో బలపడిన అల్పపీడనం
- బెంగాల్, బంగ్లాదేశ్ తీరాల వైపు పయనం
- ఈ నెల 9 నాటికి వాయుగుండంగా మారే అవకాశం

**పెన్ పవర్,విజయవాడ:** వాయవ్య, మధ్య బంగాళా ఖాతంలో అల్పపీడనం మరింత బలపడి తీవ్ర అల్పపీడనంగా మారింది. దీనికి అనుబంధంగా 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉంది. ఇది క్రమంగా ఉత్తర దిశగా కదులుతూ పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ తీరాల వైపు పయనిస్తుందని, ఎల్లుండి (సెప్టెంబరు 9) నాటికి వాయుగుండంగా మారుతుందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) అమరావతి విభాగం వెల్లడించింది. తీవ్ర అల్పపీడనం ప్రభావంతో కోస్తా జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కోస్తా జిల్లాల్లో ఒకట్రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం కూడా ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. అదే సమయంలో బలమైన ఈదురుగాలులు వీస్తాయని, సముద్రం అల్లకల్లోలంగా మారే అవకాశం ఉన్నందున మత్స్యకారులు వేటకు

మిగతా 2లో

## వరదల వల్ల రాష్ట్రానికి జరిగిన నష్టం రూ.6,800 కోట్లు: ఏపీ ప్రభుత్వం

- ఏపీలో వరద విలయం - భారీ వర్షాలు, వరదలతో విజయవాడ అతలాకుతలం
- నష్టంపై ప్రాథమిక నివేదిక రూపొందించిన ఏపీ సర్కారు



ఏపీలో భారీ వర్షాలు, వరదలు ఎంతటి విలయం సృష్టించాయో తెలిసిందే. ముఖ్యంగా విజయవాడ నగరం ఇప్పటికీ వరద బీభత్సం నుంచి పూర్తిగా తేరుకోలేదు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం 32 మంది మృతి చెందగా, పెద్ద సంఖ్యలో ప్రజలు ఇళ్లు కోల్పోయారు. 1.69 లక్షల ఎకరాల్లో సాధారణ పంటలు... 18 వేల ఎకరాల్లో ఉద్యానవన పంటలకు నష్టం జరిగింది. 2.34 లక్షల మంది రైతులు నష్టపోయారు. ఈ నేపథ్యంలో, ఏపీ ప్రభుత్వం వర్షాలు, వరదల కారణంగా జరిగిన నష్టంపై ప్రాథమిక నివేదిక రూపొందించింది. ఈ ప్రకృతి విపత్తు వల్ల రాష్ట్రానికి జరిగిన నష్టం రూ.6,800 కోట్లు అని పేర్కొంది. ఇందులో రోడ్లు భవనాల శాఖకు సంబంధించి రూ.2,164.5 కోట్లు, జలవనరుల శాఖకు సంబంధించి

వివరాలు 2లో..

## ప్రపంచ దేశాల్లో ఏక దంతుడు!

- భారత్‌తోపాటు విదేశాల్లోనూ ప్రత్యేక పూజలు
- అడ్డంకులు తొలగించే ఆది దేవుడిగా గుర్తింపు
- వినాయక చవితిని వైభవంగా నిర్వహిస్తారు
- హిందువులతో పాటు ముస్లింలు కలిసి చేసకునే సంబురం



2

## ప్రకాశం బ్యారేజిలో దెబ్బతిన్న గేట్లకు కొత్త కౌంటర్ వెయిట్లు...



2లో

- మరో రెండ్రోజుల్లో మరమ్మతులు పూర్తి
- ఇటీవల కృష్ణా నదికి భారీ వరద
- కొట్టుకు వచ్చిన నాలుగు బోట్లు
- ప్రకాశం బ్యారేజిలో గేట్లను ఢీకొట్టిన బోట్లు

కౌంటర్ వెయిట్లు దెబ్బతిన్న వైనం

## ఎడిటర్ వ్యూ

# ఆదిలోనే..!

హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బిజెపి 67 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితా ప్రకటించిన నిముషాల వ్యవధిలోనే ఏడుపులు, అలకలు, రాజీనామాలు, తిరుగుబాట్లు చోటుచేసుకోవడం కమలనాథులపై ప్రతికూలతకు సూచిక. 2014 నుండి పదేళ్లపాటు ప్రభుత్వం నిర్వహించిన ఆ పార్టీ ఇప్పుడు గడ్డు స్థితిని ఎదుర్కొంటోంది. హర్యానా తాజా అసంతృప్తులు, తిరుగుబాటుదార్ల జాబితాలో అత్యధికంగా మహిళలు, దళితులు, బలహీవర్గాలకు చెందినవారుండడం గమనార్హం. ఇద్దరు మంత్రులు కరణ్‌దేవ్ కాంభోజ్, భవానీ ఖేరాతోపాటు ప్రముఖ పారిశ్రామికవేత్త సావిత్రి జిందాల్ కూడా ఈ కోవలో వున్నారు. ఆమె కుమారుడు నవీన్ జిందాల్ బిజెపి సిటింగ్ ఎంపి. మరి పారిశ్రామికవర్గాల్లో దీని ప్రభావం ఎంతలా ఉంటుందో చూడాల్సివుంది. ఇప్పటికే పన్నెండు సీట్లలో తిరుగుబాటు అభ్యర్థులు తమను తాము ప్రకటించుకోగా ఆ సంఖ్య ఇంకా పెరిగే అవకాశముందని మీడియా కథనాలు వెలువడుతున్నాయి. అధికారమే పరమావధిగాగల రాజకీయ పార్టీల్లో ఇలాంటివి మామూలే అని ఎవరైనా అనవచ్చు. కానీ క్యాడర్ బేస్డ్ పార్టీగా కొందరు మేధావులు అభివర్ణించే బిజెపికి ఈ పరిస్థితి ఎందుకు ఏర్పడిందీ అన్నది ఓ ప్రశ్న. అయితే, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నయాబ్‌సింగ్ సైనీ స్పందిస్తూ ఇటువంటి స్పందన తప్పనిసరిగా వస్తుందని అంటూనే 'ఒక అసెంబ్లీ సీటుకు ఒకరికే టిక్కెట్ ఇవ్వగలం కదా!' అన్న హాస్యాస్పదమైన తర్కాన్ని వివరించడం దివాలాకోరుతనమే! బిజెపి హవా నడిచిన రోజుల్లో అంటే 2014 నుండి 2023 చివరివరకు అసంతృప్తులు, అసమ్మతులు వచ్చినా కిమ్మనకుండా ఎప్పటికప్పుడు ఎక్కడికక్కడ సర్దుకునేవారు. చాలా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లోనే కాదు ఇటీవలి పార్లమెంటు ఎన్నికల్లోనూ సీనియర్ నేతలకు సైతం టిక్కెట్ ఇవ్వకపోయినా లోలోపలే అణుచుకున్న స్థితి. కానీ 2024 సాధారణ ఎన్నికల్లో సొంతంగా మెజార్టీ పొందలేక మిత్రులపై ఆధారపడి కేంద్ర ప్రభుత్వాన్ని ఏర్పర్చాక బిజెపి పరిస్థితిలో మార్పు కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. మోడీ 3.0 అంటూ ఎంత హంగామా చేసినా దాచేయడం సాధ్యం కాదు. మారిన పరిస్థితికి ప్రస్ఫుటమైన ప్రతిబింబమే ఈనాటి హర్యానా పరిణామాలు. అందుకనే ఎలాగైనా హర్యానా సర్కారును చేజిక్కించుకోవాలని ఎన్నికల కమిషన్‌ను ప్రభావితం చేసి పోలింగ్ తేదీ పొడిగింపుతోసహా అనేక తప్పుడు పనులకు బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పాల్పడుతోంది. ఉన్న మిత్రులు జారిపోకుండా అన్ని రకాల ప్రలోభాలూ ప్రయోగిస్తోంది. హర్యానాలో కుల రాజకీయాలు, 'ఆయా రాం గయా రాం' తరహా ఫిరాయింపులూ చాలాకాలంగా ఉన్నాయి. అవకాశవాద ఎత్తుగడలు పరివార్ శక్తులకు వెన్నతో పెట్టిన విద్యే కదా! కనుక ఎత్తులు, పై ఎత్తులూ నడుస్తున్నాయి. ఫిరాయింపులూ జోరుగానే ఉన్నాయి. బిజెపి అలా ఆపసోపాలు పడుతుంటే మరోవైపు ప్రతిపక్షం రోజురోజుకూ పుంజుకుంటోంది. కాంగ్రెస్ ఆప్ మధ్య మైత్రీ చర్చలు సానుకూలంగా సాగుతున్నాయి. ఇటీవలి సాధారణ ఎన్నికల అనుభవాలను పరిగణనలోకి తీసుకొని బిజెపి వ్యతిరేక ఓటు చీలకుండా ఉండేందుకు ఇండియా వేదిక పార్టీల మధ్య సమన్వయం పెంపునకు కృషి జరుగుతోంది. తాజాగా ప్రముఖ రెజ్లర్లు వినేశ్ ఫొగాట్, బజరంగ్ పునియా చేరికతో హర్యానాలో కాంగ్రెస్ మరింత బలపడుతోంది. ఉపసంహరణల ఘట్టం ముగియకముందే, బిజెపితో ముఖాముఖీ పోటీ జరిగే పరిస్థితి నెలకొంటుందన్న ఆశావహ వాతావరణం రూపుదిద్దుకుంటోంది. అయితే ఇందుకు ప్రధాన ప్రతిపక్ష పార్టీగా కాంగ్రెస్ పటిష్ట చర్యలు తీసుకోవాలి. తన గురుతర బాధ్యతను నిర్వర్తించాలి. బిజెపియేతర పార్టీలతో చర్చల్లో ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఎంతో అవసరం. మరోవైపున పంజాబ్ హర్యానా రైతులు ఢిల్లీ సరిహద్దున ఉద్యమ పునరుద్ధరణ బిజెపి పట్ల మరింత వ్యతిరేకత పెరచుతుంది. అన్ని వైపులనుండి వ్యతిరేక పవనాలు 'ఇంతింతై వటుడింతై' అన్న చందంగా తీవ్రమై టోర్నెడోగా మారి కాషాయ కూటమిని ఇంటికి పంపే సూచనలు ప్రస్ఫుటమవుతున్నాయి.

# కుట్ర అని తేలితే ఎవరున్నా విడిచిపెట్టబోం

**పెన్ పవర్,విజయవాడ:** వరదలో కొట్టుకువచ్చిన బోట్లు ఇటీవల ప్రకాశం బ్యారేజీ గేట్లను ఢీ కొట్టిన విషయం తెలిసిందే. ఒకదాని వెనక మరొకటిగా మొత్తం నాలుగు బోట్లు వేగంగా వచ్చి బ్యారేజీ గేట్లను ఢీ కొట్టాయి. దీంతో బ్యారేజీలో 67, 69 నెంబరు గేట్లు స్వల్పంగా దెబ్బతిన్నాయి. ఈ ఘటనలో పెద్ద ప్రమాదం తప్పిందని అధికారులు చెప్పారు. తాజాగా ఈ ఘటనపై మంత్రి కొల్లు రవీంద్ర స్పందించారు. బ్యారేజీ గేట్లను బోట్లు ఢీ కొట్టడంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయని చెప్పారు. ముఖ్యంగా వరదలో కొట్టుకు వచ్చిన నాలుగు బోట్లు కూడా ఒకే రంగులో ఉండడంపై అనుమానం వ్యక్తం చేశారు. ఈమేరకు మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ప్రకాశం బ్యారేజీని బోట్లతో డ్యామేజ్ చేయాలని చూశారని ఆరోపించారు. ఒకే రంగులో ఒకే రకమైన బోట్లు కొట్టుకురావడం వెనక కుట్ర ఉందన్నారు. అధికారులు ఈ ఘటనపై ఇప్పటికే విచారణ ప్రారంభించారని వివరించారు. ఒకవేళ ఈ ఘటన వెనక కుట్ర ఉందని తేలితే మాత్రం కారకులు ఎవరైనా సరే వదిలిపెట్టబోమని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

**పండగపూట కూడా ప్రజల్లోనే సీఎం...**

తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో వినాయక చవితి పండగ ఘనంగా జరుపుకుంటున్నారని మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు. అలాంటి పండగ రోజు కూడా ఏపీ సీఎం చంద్రబాబు ప్రజల మధ్యే ఉన్నారని తెలిపారు.
వరదలతో సర్వం కోల్పోయిన వారికి అండగా ఉంటూ వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇబ్బంది పడుతున్న జనాలకు భరోసా కల్పిస్తూ సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారని గుర్తుచేశారు. సాధారణ పరిస్థితులు నెలకొనే వరకూ చంద్రబాబుతో పాటు ప్రభుత్వంమొత్తం ప్రజలతోనే ఉంటుందని మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు.

# శభాష్ నిమ్మల గారు.. అభినందించిన నారా లోకేశ్

- బుడమేరుకు మూడు గండ్లు - విజయవాడపై వరద పంజా
- యుద్ధ ప్రాతిపదికన గండ్లు పూడ్చివేత
- 64 గంటల పాటు నిద్ర కూడా లేకుండా శ్రమించిన మంత్రి నిమ్మల - పనులు జరిగిన తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన నారా లోకేశ్

పెన్ పవర్,విజయవాడ: బుడమేరుకు పడిన మూడు గండ్లు ఎంత పనిచేశాయో అందరికీ తెలిసిందే. విజయవాడ నగర చరిత్రలోనే కనీవినీ ఎరుగని స్థాయిలో వరద పంజా విసిరింది. బుడమేరుకు పడిన గండ్లు పూడ్చితేనే బెజవాడకు వరద తగ్గుతుందన్న నేపథ్యంలో, ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు యుద్ధ ప్రాతిపదికన గండ్లు పూడ్చించిన వైనం అందరినీ ఆకట్టుకుంది. ఇవాళ బుడమేరు మూడో గండి పూడ్చివేత పనులను పరిశీలించేందుకు వచ్చిన మంత్రి నారా లోకేశ్... సహచర మంత్రి నిమ్మల పడిన కష్టాన్ని గుర్తించి శభాష్ అని వీపు తట్టి మరీ అభినందించారు. నిమ్మల పనితీరును మెచ్చుకున్నారు. దాదాపు 64 గంటల పాటు నిద్ర లేకుండా, బుడమేరు కట్టపైనే మకాం వేసి అధికారులు, సిబ్బందితో గండ్ల పూడ్చివేతను పర్యవేక్షించిన విధానం నిమ్మల నిబద్ధత, బాధ్యతలకు అద్దంపడుతోంది.
ఓ రాత్రి ఈదురుగాలులతో వర్షం పడుతుండగా, నిమ్మల గొడుగు వేసుకున్నప్పటికీ తడుస్తూనే పనులు చేయించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.ఈ విధంగా మంత్రి నిమ్మల మూడు గండ్లను విజయవంతంగా పూడ్చించిన తీరు పట్ల నారా లోకేశ్ సంతృప్తి వ్యక్తం చేశారు. కాగా, బుడమేరు గండ్లు పడిన సైట్ కు వచ్చిన లోకేశ్ కు నిమ్మల పనులు జరిగిన తీరును వివరించారు.బుడమేరుకు పడ్డ గండ్లను పూడ్చే పనులను పూర్తి అయ్యాయి.. 24 గంటల పాటు నిర్విరామంగా శ్రమించిన ఆర్మీ అధికారులు, గండి పూడ్చవేత నిపుణులు, ఇతర సిబ్బంది కలిసి దిగ్విజయంగా మూడో గండిని కొద్ది సేపటిక్రితం పూడ్చివేశారు..
దీంతో విజయవాడలోకి ప్రవేశిస్తున్న వరద నీరుకు అడ్డుకట్టపడిం . ఆర్మీ సాయంతో మూడో గండి పూడ్చివేత పనులను అ గాబీయన్ బాస్కెట్ విధానంలో పూర్తి చేశారు..
గాబీయన్ బాస్కెట్ విధానం అంటే ఇనుప జాలీల్లో రాళ్ళను నింపి గండి పూడ్చివేత విధానమే అని అధికారులు వెల్లడించారు. ఒక్కొక్కొ బాస్కెట్ 522 మీటర్ల పరిమాణం గల గాబీయన్ బాస్కెట్‌లను తొలుత ఒకదానిపై ఒకటి పేర్చి వాటిల్లో నింపి గండికి అడ్డుకట్టగా వేశారు.. 100 మీటర్లు ఉన్న మూడో గండిలో 40 మీటర్లు శుక్రవారమే అధికారులు పూడ్చారు. ఇవాళ మిగతా 60 మీటర్లు పూడ్చివేసి వరద నీటిని అడ్డుకున్నారు.. జలవనరుల శాఖ ఆధ్వర్యంలో గండిని పూడ్చే పనులను ఒకవైపు ఏజెన్సీలు చేస్తుంటే చెన్నైకి చెందిన 6వ బెటాలియన్, సికింద్రాబాద్‌కు చెందిన రెజిమెంటల్ బెటాలియన్ జవాన్లు దాదాపు 120 మంది పాల్గొని బుడమేరు గండ్లను పూడ్చివేశారు..

# ఈ గణేశుడు చాలా కాస్ట్ లీ గురూ.. ఏకంగా రూ. 400కోట్లతో బీమా!

**పెన్ పవర్,ముంబై:** దేశవ్యాప్తంగా గణేశ్ చతుర్థి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఎక్కడ చూసిన వినాయకుడి మండపాలు దర్శనమిస్తున్నాయి. వివిధ రూపాల్లో వినాయకుడు కనువిందు చేస్తున్నాడు. అందరూ భక్తి శ్రద్ధలతో లంబోదరుడిని కోలుస్తున్నారు. అయితే, ఈసారి కూడా వినాయక వేడుకల్లో ముంబైలోని జీఎస్‌బీ సేవా మండల్ మహాగణపతి విగ్రహం వార్తల్లో నిలిచింది. దేశంలోనే సంపన్న గణపతిగా పేరొందిన ఈ లంబోదరుడి ఉత్సవాల కోసం నిర్వాహకులు ఈ ఏడాది ఏకంగా రూ. 400 కోట్లతో బీమా చేయించారు. దీనికి కారణంగా ఈ వినాయకుడిని భారీగా పసిడి, వెండి నగలతో అలంరించడమే. ముంబై శివారు ప్రాంతమైన మాతుంగాలో ఈ కాస్ట్ లీ గణేశుడిని ప్రతిష్ఠించడం జరుగుతోంది. ఇలా గత ఏడు దశాబ్దాలుగా జీఎస్‌బీ సేవామండల్ వినాయక వేడుకలను ఎంతో ప్రత్యేకంగా నిర్వహిస్తూ వస్తోంది. ఈసారి 70వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మండపంలోని లంబోదరుడిని ఏకంగా 66 కేజీల బంగారం, 325 కేజీల వెండి ఆభరణాలతో అలంకరించడం జరిగింది. అందుకే ముందుజాగ్రత్తగా ఈ ఉత్సవాలకు రూ. 400.58 కోట్లతో బీమా చేయించామని నిర్వాహకులు ప్రముఖ మీడియా ఏజెన్సీతో చెప్పారు. 2023లో కూడా ఈ గణేశ్ మండపానికి రూ. 360.40 కోట్లకు బీమా తీసుకోవడం జాతీయ స్థాయిలో మీడియా దృష్టిని ఆకర్షించింది. ఇక మండపంలో భద్రతా చర్యల్లో భాగంగా ఫేషియల్ రికగ్నిషన్ కెమెరాలను ఏర్పాటు చేశారు నిర్వాహకులు. అలాగే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా డిజిటల్ లైవ్ సేవలు, క్యూఆర్ కోడ్ వంటి వాటిని అందుబాటులో ఉంచారు. ఇవాళ్టి నుంచి ఈ నెల 11 వరకు ఐదు రోజుల పాటు ఈ సంపన్న గణేశుడి వేడుకలను నిర్వహించనున్నారు.

# ప్రపంచ దేశాల్లో ఏక దంతుడు!

**పెన్ పవర్,హైదరాబాద్:** %వినాయక చవితి రోజున దేశంలోని ప్రముఖ గణేష్ ఆలయాలు అయిన ముంబయిలోని సిద్ధివినాయక దేవాలయం, మహారాష్ట్రలోని అష్టవినాయక దేవాలయం, కేరళలోని మధుర్ మహాగణపతి దేవాలయం, గణేష్ టోక్ టెంపుల్ గాంగ్‌టక్, తమిళనాడు ఉచిలోని పిళ్లయార్ టెంపుల్, ఏపిలోని కాణిపాకం గణపయ్య, త్రినేత్ర గణేష్ రణతంబోర్ లాంటి ఆలయాలు అంగరంగ వైభవంగా ముస్తాబవుతాయి.ఇక.. దేశంలోనే కాకుండా ప్రపంచంలో కూడా వినాయకుడిని దేవుడిగా కోలుస్తారు అక్కడి ప్రజలు. ఇండియాలో కాకుండా విదేశాల్లో ప్రసిద్ధి చెందిన వినాయకుని ఆలయాల చరిత్రగతులను చదవి తెలుసుకుందాం..

**పిళ్లయార్ టెంపుల్.. శ్రీలంక**

తమిళంలో వినాయకుడిని పిళ్లయార్ అని కొలుస్తారు. అయితే.. భారతదేశానికి అతి దగ్గరగా ఉన్న శ్రీలంకలో పిళ్లయార్ ఆలయాలు చాలా ఉన్నాయి. ఇందులో ముఖ్యమైనవి అరియాలై సిద్ధివినాయకర్ దేవాలయం, కటరగామ దేవాలయం. ఈ రెండు ఆలయాలకు అటు శ్రీలంక భక్తులతో పాటు ఇండియా నుంచి భక్తులు వస్తుంటారు.

**సూర్యవినాయక దేవాలయం.. నేపాల్**

భారతదేశానికి పక్కనే ఉన్న మరో దేశం నేపాల్. అత్యధిక హిందువులు నివసించే దేశం కూడా ఇదే. నేపాల్‌లో కూడా పురాతన వినాయక దేవాలయం ఉంది. అదే నేపాల్‌లోని భక్తపూర్ జిల్లాలో ఉన్న సూర్య వినాయక దేవాలయం. ఈ ఆలయం నేపాల్ రాజధాని అయిన ఖాట్మండు సరిహద్దుల్లో ఉంటుంది. దీన్ని నడక మార్గం ద్వారా చేరుకోవాల్సి ఉంటుంది. సుదూరప్రాంతాల నుంచి ఇక్కడ స్వామివారి దర్శనం కోసం వస్తుంటారు. ఖాట్మండు లోయలో ఉన్న నాలుగు ప్రసిద్ధ గణేశ దేవాలయాలలో ఇది ఒకటి. ఈ ఆలయాన్ని సూర్య దేవాలయం అని కూడా అంటారు. జలవినాయక గణేష దేవాలయం నేపాల్‌లో ప్రసిద్ధి చెందిన ఆలయం.

**శ్రీ సితి వినాయగర్ టెంపుల్.. మలేషియా**

మలేషియాలో మురుగన్ టెంపుల్‌తో పాటు మరో ప్రసిద్ధి చెందిన ఆలయం ఉంది. అదే శ్రీ సితి వినాయగర్ ఆలయం. మలేషియాలోని సెలంగోర్‌లోని పెటాలింగ్ సమీపంలో ఈ ఆలయం ఉంటుంది. ఈ ఆలయాన్నే పీజే పిళ్లైయార్ దేవాలయం అని కూడా అంటారు. తమిళ ప్రజలు ఎక్కువ ఉండడం వలన ఆ పేరు వచ్చింది. శ్రీ సితి వినాయగర్ రూపంలో వినాయకుడు ఇక్కడ పూజలను అందుకుంటాడు.

**థాయిలాండ్‌లో..**

ఇండియా కాకుండా గణేషుడి విగ్రహాలు ఎక్కువ ఉన్న మరో దేశం థాయిలాండ్. ఇక్కడ ఉన్న హువాయ్ క్వాంగ్ స్క్వేర్‌లోని గణేశ దేవాలయాం చాలా ప్రసిద్ధి చెందింది. అంతేగాకుండా ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన గణేశ విగ్రహం కూడా థాయిలాండ్‌లోనే ఉంది. థాయ్‌లాండ్‌లోని చాచోంగ్‌సావో ప్రావిన్స్ నడిబొడ్డున ఈ విగ్రహం ఉండగా.. ఏటా లక్షలమంది భక్తులు ఈ వినాయకుడిని దర్శించుకోవడానికి ఇక్కడికి వస్తుంటారు.

**సెల్వవినాయకర్..**

నెదర్లాండ్స్ డెన్ హెల్డర్‌లో ఉన్న శ్రీ వరతరాజ సెల్వవినాయకర్ ఆలయం యూరోప్‌లో చాలా ప్రసిద్ధి చెందిన ఆలయం. ఈ ఆలయాన్ని 1991లో శ్రీలంక నుంచి వెళ్ళిన తమిళులు నిర్మించారు. హిందూయిజంను ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చేయాలని ఈ ఆలయాన్ని వారు నిర్మించారు.

**బ్రహ్మ వినాయకుడు.. మయన్మార్**

హిందూ మత విశ్వాసాల ప్రకారం మన దేశంలో వినాయకుడు తొలి పూజలందుకుంటాడు. కానీ మయన్మార్ దేశంలో మాత్రం గణేషుడిని బ్రహ్మ దేవుడిగా భావిస్తారు. ఈ దేశంలో బ్రహ్మదేవుడే వినాయకుడిగా మారాడని నమ్ముతారు. అందుకే ఈ దేశంలోనూ గణేష్ చతుర్థి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు.

**ఇండోనేషియా..**

ఇండియాలో కాకుండా గణపతి ఇష్టంగా కొలిచే మరో దేశం ఇండోనేషియా. పేరుకు అత్యధిక ముస్లిం జనాభా ఉన్న దేశం అయిన ఇక్కడి ప్రజలు అటు మసిద్‌తో పాటు గణేషుడి ఆలయాలకు వెళతారు. ఇక ఇండోనేషియాలోని బాలి దీవిలోనూ అనేక గణపతి దేవాలయాలున్నాయి. ఇక్కడ ప్రతి ఒక్క విద్యా సంస్థ, ఇతర నిర్మాణ సంస్థల్లో వినాయక విగ్రహాలు ప్రతిష్టిస్తుంటారు. అంతేకాకుండా ఇండోనేషియా కరెన్సీ నోటుపై కూడా గణపతి బొమ్మను చూడొచ్చు. ఇక్కడ కూడా గణేష్ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. ఇంకా ఇవే కాకుండా.. న్యూయార్క్ నగరంలోని శ్రీ మహావల్లభ వినాయక దేవాలయం, అరుల్మిగు నవశక్తి వినాయగర్ ఆలయం, సీషెల్స్ తదితర ఆలయాలు ప్రపంచమంతటా ప్రసిద్ధి చెందాయి.

# తిరుమల కొండపై విషాద ఘటన... క్యూలైన్‌లో మహిళ హఠాన్మరణం

- ఈ వేకువజామున క్యూ లైన్లో గుండెపోటుకు గురైన భక్తురాలు
- ఆసుపత్రికి తీసుకెళుతుండగా మార్గమధ్యంలో మృతి
- టీటీడీపై ఆగ్రహం వ్యక్తం చేసిన మృతురాలి కుటుంబ సభ్యులు
- మృతురాలిని కడపకు చెందిన ఝాన్సీగా గుర్తింపు లండన్ లో స్థిరపడిన మహిళ



సుప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రం తిరుమలలో ఝాన్సీ (32) మహిళ హఠాన్మరణం చెందింది. శ్రీవారి దర్శనం కోసం క్యూలైన్ లో నిలుచున్న ఆ భక్తురాలు గుండెపోటుతో కుప్పకూలింది. వెంటనే స్పందించిన ఇతర భక్తులు సీపీఆర్ చేసేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. సమాచారం అందుకున్న స్థానిక వైద్య సిబ్బంది అంబులెన్స్ తో వచ్చారు. నర్సులు కూడా సీపీఆర్ చేసినా ప్రయోజనం కనిపించలేదు. ఆ భక్తురాలిని ఆసుపత్రికి తీసుకెళుతుండగా, మార్గమధ్యంలోనే ప్రాణాలు విడిచింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్-2లో ఈ వేకువ జామున 3.30 గంటలకు ఈ ఘటన జరిగింది. మృతి చెందిన భక్తురాలి స్వస్థలం కడప అని గుర్తించారు. ఆమె లండన్ లో స్థిరపడినట్టు తెలిసింది. ఝాన్సీ అకాలమరణంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. మృతురాలికి కవల పిల్లలు ఉన్నారు. కాగా, అంబులెన్స్ రాక ఆలస్యమైందని, క్యూలైన్ లో కనీసం సమాచారం అందించేందుకు ఫోన్ సౌకర్యం కూడా లేదని మృతురాలి కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల కొండపై భక్తుల రద్దీ ఓ మోస్తరుగా ఉంది. టోకెన్లు లేకుండా వచ్చిన భక్తులకు శ్రీవారి దర్శనానికి 6 గంటల సమయం పడుతోంది. టోకెన్లతో వచ్చిన భక్తులను, క్యూ కాంప్లెక్స్ లలో వేచి ఉండాల్సిన పని లేకుండా, అధికారులు నేరుగా శ్రీవారి దర్శనానికి అనుమతిస్తున్నారు. నిన్న శుక్రవారం నాడు స్వామివారిని 58,100 మంది భక్తులు దర్శించుకున్నారు. నిన్న ఒక్కరోజే తిరుమల శ్రీవారికి హుండీ ద్వారా రూ. 3.39 కోట్ల ఆదాయం వచ్చింది.

## వరద బాధితులకు రూ కోటి అందించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**పెన్ పవర్,విజయవాడ:** విజయవాడ కలెక్టరేట్ ప్రాంగణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేడు భేటీ అయ్యారు. వరద బాధితులకు సహాయార్థం ప్రకటించిన రూ. కోటి చెక్కును సిఎంకు అందచేశారు.ఈ సందర్భంగా పవన్ ఆరోగ్యంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని పవన్ కు సూచించారు. విజయవాడ కలెక్టరేట్‌లో సీఎం చంద్రబాబు నాయుడుతో జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జనసేనాని ఇటీవల తాను సీఎం రిలీఫ్ ఫండ్‌కు విరాళం ప్రకటించిన రూ. కోటి తాలూకు చెక్కును ముఖ్యమంత్రికి అందజేశారు. అలాగే ఇరువురి నేతల మధ్య ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న వరద ప్రభావిత పరిస్థితులపై చర్చ జరిగినట్లు సమాచారం. ఇక పవన్ జ్వరంతో బాధపడుతున్నట్లు వార్తలు వచ్చిన నేపథ్యంలో ఆయన ఆరోగ్యం గురించి చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు.

## బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం... కోస్తా జిల్లాలకు వర్ష సూచన

వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేసింది.బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం శనివారం బలపడి తీవ్ర అల్పపీడనంగా మారిందని వాతావరణ శాఖ తెలిపింది. ఇది ఉత్తర దిశగా పయనించి సోమవారం నాటికి ఒడిశా, పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ తీరాల మీదుగా తుపానుగా మారుతుందని తెలిపింది. ఆ తర్వాత పశ్చిమ-వాయువ్య దిశగా కదిలి 3 రోజుల్లో ఉత్తర ఒడిశా, జారండ్, ఉత్తర ఛత్తీస్‌గఢ్‌లను దాటే అవకాశం ఉందని వెల్లడించింది. దీని ప్రభావంతో శనివారం ఉత్తర కోస్తాంధ్రలో ఆది, సోమవారాల్లో కోస్తా జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు. అలాగే రాయలసీమలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

## వరదల వల్ల రాష్ట్రానికి జరిగిన నష్టం రూ.6,800 కోట్లు: ఏపీ ప్రభుత్వం

రూ. 1,568.6 కోట్లు, మున్సిపల్ శాఖకు రూ. 1,160 కోట్లు, రెవెన్యూ శాఖకు రూ. 750 కోట్లు, విద్యుత్ శాఖకు రూ. 481 కోట్లు, వ్యవసాయ శాఖకు రూ. 301 కోట్లు, పంచాయతీరోడ్లకు రూ. 167.5 కోట్లు, మత్స్యశాఖకు రూ. 157.86 కోట్లు, గ్రామీణ నీటి సరఫరాకు 75.5 కోట్లు, ఉద్యానవన శాఖకు రూ. 39.9 కోట్లు, పశుసంవర్ధక శాఖకు రూ. 11.5 కోట్లు, అగ్నిమాపకశాఖకు రూ. 2 కోట్లు నష్టం జరిగినట్టు ప్రభుత్వం వివరించింది. కేంద్రానికి పంపేందుకు ఈ మేరకు ప్రాథమిక నివేదిక సిద్ధం చేశామని రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

## ప్రకాశం బ్యారేజిలో దెబ్బతిన్న గేట్లకు కొత్త కౌంటర్ వెయిట్లు...

**పెన్ పవర్,విజయవాడ:** ఇటీవల కృష్ణా నది వరదలకు నాలుగు బోట్లు కొట్టుకువచ్చి ప్రకాశం బ్యారేజీ గేట్లను బలంగా ఢీకొట్టిన సంగతి తెలిసిందే. దాంతో, బ్యారేజిలో 67, 69 నెంబరు గల గేట్లు దెబ్బతిన్నాయి. దాంతో, కూటమి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన స్పందించి, గేట్ల మరమ్మతు పనులు చేపట్టింది.
కేవలం రెండ్రోజుల్లోనే గేట్లకు మరమ్మతులు చేసి, కౌంటర్ వెయిట్లను విజయవంతంగా అమర్చారు. గేట్లకు సంబంధించిన మిగిలిన పనులను వేగంగా కొనసాగిస్తున్నారు. కృష్ణా నది ప్రమాదకర స్థితిలో ప్రవహిస్తున్న నేపథ్యంలో, ఎంతో రిస్క్ తీసుకున్న ఇంజినీర్లు, ఇతర సిబ్బంది మరమ్మతులు నిర్వహించారు.
5 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తున్నప్పటికీ వెనుదీయకుండా, భారీ వర్షాన్ని లెక్కచేయకుండా కౌంటర్ వెయిట్ పనులు పూర్తి చేశారు. ఇంజినీరింగ్ అండ్ ఇరిగేషన్ నిపుణుడు కన్నయ్యనాయుడు నేతృత్వంలో ఈ మరమ్మతుల ప్రక్రియ కొనసాగుతోంది. కాగా, ప్రకాశం బ్యారేజి గేట్లకు అమర్చిన కౌంటర్ వెయిట్లను హైదరాబాద్ కు చెందిన బెకెం ఇన్ ఫ్రా కంపెనీ తయారుచేసింది. వీటిని ఆధునిక టెక్నాలజీ సాయంతో ఉక్కు రాడ్లతో రూపొందించారు. ఒక్కో కౌంటర్ వెయిట్ బరువు 17 టన్నులు.దీనిపై నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాకు వివరాలు తెలిపారు. దెబ్బతిన్న గేట్లకు కౌంటర్ వెయిట్లు అమర్చడం పూర్తయిందని, మరో రెండ్రోజుల్లో గేట్లలో కాంక్రీట్ మిశ్రమం నింపడం కూడా పూర్తవుతుందని, ఆ తర్వాత గేట్లను బిగిస్తారని వివరించారు.
తద్వారా ఆ గేట్లు పడవలు ఢీకొన్నా చెక్కుచెదరవని స్పష్టం చేశారు. కాగా, బ్యారేజి గేట్లను పడవలు ఢీకొనడంపై అనుమానాలు ఉన్నాయని మంత్రి నిమ్మల పేర్కొన్నారు.
ఏదో ఒక పడవ వరద సమయంలో కొట్టుకువచ్చిందంటే అర్థం చేసుకోవచ్చని, కానీ ఒకటికిపైగా పడవలు ఒకే సమయంలో కొట్టుకురావడం ఆలోచించాల్సిన విషయమేనని అన్నారు.

## వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు

## -మంత్రి సుభాష్



**కాజులూరు, పెన్‌పవర్, సెప్టెంబర్7:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలందరికీ రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈమేరకు శనివారం మంత్రి అయినవిల్లి సిద్ధి వినాయక ఆలయాన్ని దర్శించుకుని, గణేష్‌ని ఆశీస్సులు ప్రతి ఒక్కరికీ సిద్ధించాలని ఆయన కోరుకున్నారు. ప్రతి ఇంట ఆనందంతో వెల్లి విరాయాలంటూ మంత్రి కోరారు. పర్యావరణ పరిరక్షణ కోసం గ్రామాల్లో ప్రతీ ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలను పూజలకు వినియోగించు కోవాలంటూ మంత్రి వాసంశెట్టి ప్రజలకు సూచించారు. ప్రతి కుటుంబానికి బొజ్జగణపయ్య ఆశీస్సులు నిండుగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు.

10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

## విజయవాడ వరద బాధిత

# 500 కుటుంబాలకు వరద సహాయం








### తొమ్మిది లక్షల విలువ గల నిత్యవసర కిట్లను అందచేత జమాల్ ఖాన్ జెకె సిటి ట్రస్ట్ చైర్మన్

**చింతూరు పెన్ పవర్ సెప్టెంబర్ 7:** భారీ వర్షాలు తుఫానుల కారణంగా విజయవాడ నగరంలోని సింగ్ నగర్, దాబా కొట్టు సెంటర్ బాంబే కాలనీతో పాటుగా మరెన్నో ప్రాంతాలు ముంపుకు గురై జన జీవనం అతలాకుతలం అవుతుంది మీడియా మాధ్యమాల ద్వారా ప్రసార సాధనాల ద్వారా విషయాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకున్న ప్రముఖ ఆయుర్వేద వైద్యులు తెలుగుదేశం నాయకులు మహమ్మద్ జమాల్ ఖాన్ తన సహచర సిబ్బందిని జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల సహాయంతో ప్రతి కుటుంబానికి ఐదు కేజీల బియ్యం, చింతపండు, ఉప్పు, పప్పు, కారం మంచి నూనె తోపాటుగా బంగాళ దుంపలు కూరగాయలను కూడా చేర్చి 500 కిట్లను స్వయంగా తన ఆవరణలోనే తయారు చేయించారు. అనంతరం వాటిని వ్యానులు ఏర్పాటు చేసి తన అనుచర సిబ్బందితో శనివారం విజయవాడ నగరానికి చేరుకున్నారు. నగరంలోని తొలుత సింగ్ నగర్ షాది ఖానా వీధిలో 200 మంది నిర్వాసిత కుటుంబాలకు అలాగే డాబా కొట్టు సెంటర్ లో 100 కుటుంబాలు బాంబే కాలనీలో మరో వంద కుటుంబాలు సుందర్ నగర్ లో వంద కుటుంబాల మొత్తం 500 కుటుంబాల నిర్వాసితులకు తొమ్మిది లక్షల రూపాయల విలువ చేసే నిత్యవసరాలను జమాల్ ఖాన్, ట్రస్ట్ కార్యదర్శి కుమారుడైన ఇమ్రాన్ ఖాన్ చేతుల మీదుగా నిత్యవసరాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సింగ్ నగర్ షాది ఖానా కు చెందిన కొందరు నిర్వాసితులు మాట్లాడుతూ ఇంతవరకు ఏ ఒక్కరు కూడా తమ వద్దకు వచ్చి తమ సమస్యలను తెలుసుకొని ఇంటి వద్దకు వచ్చి సహాయం చేసిన సందర్భాలు ఏమీ లేవని ఎవరో తెలియదు మన్యప్రాంత ముంపు మండలాల్లో ఉంటున్న వ్యక్తి మీడియా మాధ్యమాల ద్వారా మా బాధలను చూసి చలించి ఇక్కడకు వచ్చి సహాయం అందించినందుకు మాకు ఎంతో సంతోషంగా ఉందని వారి సహాయ సహకారాలు ఎప్పుడూ అందరికీ ఉండాలని కృతజ్ఞతలు తెలిపారు. కూనవరం మండల తెలుగుదేశం నాయకులు ఎడవల్లి భాస్కర్ మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి ఆపద్బాంధవుడిగా దీనవస్థలో ఉన్నవారికి దేవుడిలా ఏజెన్సీ మండలాలనే కాకుండా తమకు పరిచయం లే నటువంటి ప్రాంతం నిర్వాసిత నిర్భాగ్యులకు కూడా వందల కిలోమీటర్లు దూరం వచ్చి తన వంతు సాయం గా నిర్వాసితులకు నిత్యవసరాలు అందజేయడం చాలా గొప్ప విషయమని అలాంటి గొప్ప మనసు ఉన్న వ్యక్తి తో తాము కూడా వచ్చి సహకారాన్ని అందించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతి మనిషి తనకోసం ఈ సమాజం ఏమి చేసిందని ప్రశ్నించే కంటే తను సమాజం కోసం ఏమి చేశానని ఆత్మ విమర్శ చేసుకోవటమే మనిషి యొక్క నిజమైన నైతికత్వమని ఈ సందర్భంగా తెలిపారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు గత వారం రోజులుగా విజయవాడ నగరంలో కంటి మీద కునుక్కు లేకుండా నిద్రాహారాలు ఆరోగ్యం కూడా లెక్క చేయకుండా భారత ప్రజల కోసం పడుతున్న శ్రమ ను చూసి ఎందరో సహాయ సహకారాలు అందించేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. జమాల్ ఖాన్ మాట్లాడుతూ అన్ని జీవరాశుల్లో కల్లా మానవ జీవితం ఉన్నతమైందని ఆశయాలు కూడా ఉన్నతంగా ఉంటేనే ముందుకు వెళ్లడం జరుగుతుందని సాటి మనుషులు ఆపదలో ఉంటే తనకున్న సంపదలో వారికి పంచి కష్టాలను దూరం చేసే కనీస ధర్మం ప్రతి ఒక్కరూ పాటిస్తే ఏ ఒక్కరు కూడా మానవ సమాజంలో ఇబ్బందులకు గురికారు అని అన్నారు. జాతి మతకుల లింగ బేధం లేని నిస్వార్థమైన ప్రేమ కలిగి ఉండాలని దైవం దృష్టిలో సర్వ మతాలు సర్వ జీవరాసులు ఒక్కటేనని అందరికీ అవగాహన కలిగి ఉండాలన్నారు. తాను చేసిన ఈ చిరు సహాయం ఎంతో మందికి ఉపయోగపడుతుందని ఆ చిన్న ఆశతోనే రావటం జరిగింది. జరిగిన నష్టం ఎవరు ఎంత ఇచ్చినా తీర్చలేనిదని మానసిక క్షోభకు గురైన వారు ఎందరో ఉన్నారని చిరకాల గుర్తులు విలువైన వస్తువులు కళ్ళ ఎదుట వరదల్లో కొట్టుకుపోతుంటే ఆ బాధ అనుభవించిన వారికి మాత్రమే తెలుస్తుందని అన్నారు. అనంతరం బాధిత కుటుంబాలను ఓదారుస్తూ సహాయ కార్యక్రమాలను ముందుకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా సెంటర్ నాయకులు షేక్ గౌస్ బాషా, షేక్ సుభాని, నాగుల్ మీరా, తెలుగుదేశం వీఆర్పురం కూనవరం మండల నాయకులు మాజీ జడ్పిటిసి ముత్యాల రామారావు , జెడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, బురక కన్నారావు, పాయం రామారావు, రసూల్, శ్రీరామ్, పుట్టి రమేష్ బాబు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కనితి మధు, వెంకన్న, సురేశ్, సూఫీ సర్ఫరాజ్ అలీ, జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు జావేద్, రియాజ్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు





**జీలుగుమిల్లి, పెన్ పవర్ ,సెప్టెంబర్ 7** పోలవరం నియోజకవర్గ ప్రజలు వినాయక చవితి వేడుకలను జరుపుకొని సుఖ సంతోషాలతో ఉండాలని పోలవరం ఎమ్మెల్యే సిరి బాలరాజు అన్నారు .శనివారం వినాయక చవితి పురస్కరించుకొని జీలుగుమిల్లి ,తాటి ఆకుల గూడెం వినాయక మండపాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పని విజయవంతంగా అభివృద్ధి చెందాలని వినాయకుడి నీ వేడుకోవాలని అన్నారు నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన కార్యదర్శి, మాజీ జెడ్పిటిసి గడ్డమణుగు రవికుమార్, మండల జనసేన అధ్యక్షులు పసుపులేటి రాము, నాయకులు సిరి శ్రీను, గడ్డ మణుగు సత్యనారాయణ, సరిపల్లి సత్యనారాయణ రాజు, రాయి సుబ్బారావు, కోలా ధర్మరాజు ,వేగేసిన రాధాకృష్ణ, ఓబిల్లి శెట్టి రవితేజ ,సిహెచ్ పవన్ కుమార్, కక్కిరాల అప్పారావు, కక్కిరాల మురళి, నాని, సత్యనారాయణ ,డ్రింకుల సాయి తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలకు ఉండాలి

### ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 7:** తాడేపల్లిగూడెం నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని వినాయక చవితి సందర్భంగా గణేష్ ని ప్రార్థించాలని శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. శనివారం ఉదయం నుంచి పట్టణంలోని వివిధ గణేష్ మండపాలను ఆయన సందర్శించారు. పూజలు చేశారు. హిందువుల తొలిదైవం వినాయకుని పండుగను ఇంత ఘనంగా నిర్వహిస్తున్నందుకు పట్టణంలోని వివిధ కమిటీలకు శుభాకాంక్షలు తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా తొలి మూడు సంవత్సరాలు కరోనా ప్రభావం వల్ల తరువాత రెండు సంవత్సరాలు గత ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత ఆంక్షల వల్ల కమిటీ సభ్యులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవడం తమకు తెలుసన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎటువంటి ఆంక్షలులేకుండా సింగిల్ విండో విధానాల్లో అన్ని మండపాలకు పర్మిషన్ ఇచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో పాటు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హెూం మంత్రి అనితకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గానికి సంబంధించి ఎటువంటి అశ్లీల ప్రదర్శనలు గాని, ట్రాఫిక్కు అంతరాయం కలిగించే మండపాలు ఏర్పాటు గాని చేయవద్దని అది మన ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొస్తుందని ఆయన అభిప్రాయ. పడ్డారు. ఊరేగింపులకు సరైన అనుమతులు తీసుకోవాలని అవసరమైతే తన కార్యాలయాన్ని సంప్రదించి అనుమతులు కోసం అర్జీ పెట్టుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వర్తనపల్లి కాశి, పాలూరి వెంకటేశ్వరరావు, మద్దాల మణికుమార్, కేశవభట్ల విజయ్,చాపల రమేష్, పైబోయిన వెంకటరామ య్య, గుండుమోగుల సురేష్, అడబాల మురళి, అడ్డగర్ల సూరి, నల్లగంచు రాంబాబు, బయనపాలేపు ముకేష్, గట్టిం నాని, యౌవర్న సోము, తదిత%ఖు%రులు పాల్గొన్నారు.

## వైద్యులపై దాడి అమానుషం


### తప్పు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు : ఎమ్మెల్యే సత్యానందరావు



**కొత్తపేట, పెన్ పవర్ సెప్టెంబర్ 7** వైద్యులను దేవుళ్లుగా భావించే మన సంస్కృతిని మంటకలిపారు కొందరు ఆకతాయిలు, శుక్రవారం ప్రగతి నర్సింగ్ హెూమ్ వైద్యులు, సిబ్బందిపై దాడి చేసిన సంఘటన రావులపాలెం లో చోటుచేసుకుంది. అమానుషమైన ఈసంఘటనను తీవ్రంగా ఖండించిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు. ఈనేపథ్యంలో ఈ దాడికి సంబంధించి తమకు న్యాయం జరిగేలా చూడాలని రావులపాలెం వైద్యులు శనివారం వాడపాలెంలోని సత్యానందరావు స్వగృహం వద్ద బండారు ను కలసి వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ ఎటువంటి పరిస్థితులలో నైనా వైద్యం అందించి ప్రాణాలు కాపాడే వైద్యులపై దాడి చేయడాన్ని ఖండిస్తున్నానని అన్నారు. దీనిపై పోలీసు అధికారులతో మాట్లాడటం జరిగిందని చట్ట పరంగా తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి సంఘటనలు మరలా పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకుంటామని అలాగే బాధితులకు అండగా ఉంటామని తగు న్యాయం చేస్తామని సత్యానందరావు హామీ ఇచ్చారు.

# హైవే లో చిరుత సంచారం

-5 లో



## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు



**మండపేట. పెన్ పవర్.సెప్టెంబర్ 7 :**మండపేట: వినాయక చవితి సందర్భంగా మండపేట నియోజకవర్గం ప్రజలందరికీ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలంతా చవితి వేడుకలను కుటుంబ సమేతంగా ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో వెలసిల్లేలా గణపతి దేవుడు ఆశీస్సులు అందజేయాలని కాంక్షించారు. ఏడాది పొడవునా తలపెట్టిన ప్రతీకార్యం నిర్విఘ్నంగా విజయవంతమై ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వినాయకుని వేడుకున్నట్టు తెలిపారు. పండుగ వేళ వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలకు, ప్రభుత్వ ఉద్యోగులకు వినాయకుడు శుభాలు అందించి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు చేకూర్చాలని ఆకాంక్షించారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వేగుళ్ళ

**మండపేట, పెన్ పవర్ సెప్టెంబర్ 7 :**వినాయక చవితి సందర్భంగా మండపేట నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరికీ శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతీ ఒక్కరు చవితి వేడుకలను ఆనందగా జరుపుకోవాలని, విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరికీ కలుగజేయాలని ప్రార్థించారు.

## ఏపీడబ్ల్యూజేఎఫ్ ద్వారా బాధితులకు చెక్కులు పంపిణీ



**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 7 :** ఏపీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వం కలిగిన జగ్గంపేట నియోజకవర్గం చెందిన ముగ్గురు బాధితులకు శనివారం చెక్కులు పంపిణీ చేశారు. జగ్గంపేట ప్రెస్ క్లబ్ లో ఏపీడబ్ల్యూజేఎఫ్ సమావేశం నిర్వహించారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ జగ్గంపేట నియోజకవర్గం అధ్యక్షులు అడబాల వీరభద్రరావు(ఏవిఆర్), కార్యదర్శి తణుకు రామచంద్రరావు(పండు) ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ముమ్మిడి లక్ష్మణ్, రాష్ట్ర నాయకురాలు మున్ని, జిల్లా ట్రెజరర్ పి.రామకృష్ణ చేతుల మీదుగా అనారోగ్యంతో మృతి చెందిన పోతిరెడ్డి వీరబాబు కుటుంబానికి రూ.10వేలు, వివిధ ప్రమాదాల్లో గాయపడిన కొత్తపల్లి రాంబాబు, చింతపల్లి శివకు రూ.5వేలు చొప్పున చెక్కులు అందజేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ రిపోర్టర్లకు అండగా ఉండేది, ఆదుకునేది ఒక్క ఏపీడబ్ల్యూజేఎఫ్ మాత్రమేనని పేర్కొన్నారు. పాత్రికేయ వృత్తిలో ఉన్న వారందరూ అనేక సమయాల్లో వృత్తిపరంగా ఇబ్బందులు పడిన వారికి అండగా ఏపిడబ్ల్యుజేఎఫ్ నిలబడటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త సతీష్, వట్టూరి వీరబాబు, మా టీవీ కృష్ణ, వడ్డి సుధాకర్, అడబాల సుబ్రహ్మణ్యం తదితర మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## గణపతులను దర్శించుకున్న తుమ్మలపల్లి రమేష్



**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 7:**జగ్గంపేట మండలంలో రామవరం , జగ్గంపేట టౌన్, పలు గ్రామాలలో శనివారం వినాయక చవితి ఉత్సవాల్లో జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పాల్గొని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమం లో మాదారపు వీరబాబు, రాజనాల శ్రీను, బుద్ధిరెడ్డి శ్రీను, రామవరం ఎంపీటీసీ దొడ్డా శ్రీను, మొగిలి గంగాధర్, సూరపురెడ్డి నరేష్, రాయి సాయి, జట్ల భద్రం, మండపాక శ్రీరామ్, గోకేడ ప్రసాద్, కాయల మణికంఠ, తామరాడ ఎంపీటీసీ గోకేడ రాజా, సత్యంశెట్టి గణేష్, సుంకర రాజు, రేపూరి శ్రీనివాస్, కాయల లక్ష్మణ్, కాయల వినయ్, బచ్చుల రాజు, గ్నోడ పండు, మేక గణేష్, పప్పల సతీష్, దివాకర్, సత్యంశెట్టి ప్రసాద్, అంకం వీరబాబు, అడపా అర్జున్ ఇతరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నెహ్రూ



**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 7:** వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని శనివారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ జగ్గంపేట లోని గణేష్ మండపాలను దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఎంప్లాయిస్ కాలనీ, ఎరకల కాలనీ, జ్యోతుల నెహ్రూ కాలనీ, టాక్సీ స్టాండ్, ఆటో స్టాండ్లు, శ్రీరాంనగర్, పద్మనాభ నగర్, శెట్టి బలిజి కాలనీ, సంఘం వీధి, గెద్దపేట, మార్కెట్ సెంటర్, జయ నర్సింగ్ హెూమ్, తదితర కాలనీలో గల గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, కొత్త కొండబాబు, రుచి హెూటల్స్ నాగేంద్ర, డాక్టర్ రమేష్, వేములకొండ జోగారావు బచ్చల సుధీర్, పీలా మహేష్, నాండ్ల చిరంజీవి, కొండ్రోతు శ్రీను, అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# పెనకనమెట్ట గ్రామ వాసులు విజయవాడకు స్వయంగా వెళ్లి వరద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ

### వరద బాధితులకు నిత్యం అండగా ఉంటున్న కాకర్ల సత్యేంద్ర

**కొవ్వూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 7:** విజయవాడలోని రాజీ నగర్, డివిజన్ 63 లో కొవ్వూరు నియోజవర్గం, కొవ్వూరు మండలం నుండి పెనకలమెట్ట గ్రామ తెలుగుదేశం పార్టీ శ్రేణులు స్వయంగా వచ్చి ఇబ్బంది పడుతున్న వరద బాధితులను గుర్తించి ఇంటింటికి వెళ్లి నిత్యావసర వస్తువులు అందజేయడం జరిగిందని కొవ్వూరు నియోజకవర్గ యువ నాయకులు కాకర్ల సత్యేంద్ర ప్రసాద్ తెలియజేయటం జరిగింది. ఈ నిత్యావసర వస్తువులు సమకూర్చిన కొవ్వూరు నియోజకవర్గ నాయకులకు కాకర్ల సత్యేంద్ర ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా వరదభాధితులు నిత్యావసరాలు అందించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపినట్లు సత్యేంద్ర తెలియజేశారు. పెనకనమెట్ట గ్రామ సర్పంచ్ మేకల శ్రీను ఆధ్వర్యంలో టీడీపీ దళిత నాయకులు సోమలక్ష్మి యూత్, కొడమంచిలి వెంకటరావు సంయుక్తగా విజయవాడ వరద బాధితుల కోసం ఎస్సీ పేటలో నగదును



సమాకూర్చి 150 కుటుంబాలకు నిత్యావసర సరుకులు బియ్యం, కందిపప్పు, పంచదార, వంట నూనె, కరాచీ సబ్బులు, పేస్టులు మొదలగునవి పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా వరద బాధితులను పరామర్శించి, ధైర్యం చెప్పారని యువ నాయకులు సత్యేంద్ర



చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు వరిగేటి కాంతారాజు, కొవ్వూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొక్కిరిపాటి శ్రీహరి, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో శోభాయమానంగా గణపతి ఉత్సవ మండపాలు.





### మండలంలో 85 గణపతి చతుర్థి మహెూత్సవ మండపాలు.


**ఏలేశ్వరం, పెన్ పవర్, సెప్టెంబర్ 7:** మండలంలో ప్రతి గ్రామంలో శోభాయమానంగా గణపతి ఉత్సవ మండపాలు తీర్చిదిద్దబడ్డాయి. హిందువుల ఆరాధ్య దైవం తొలి పూజలు అందుకునే వినాయక చవితిని పరిష్కరించుకొని శనివారం ఉదయం నుంచి భక్తులు గణపతి ఉత్సవ పందిళ్ళలో కొలువైన వివిధ స్వరూపాల గణపతి విగ్రహాలను దర్శించుకునేందుకు భక్తులు క్యూ కట్టారు. స్థానిక పాత బస్టాండ్ వద్ద ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి ఆలయానికి భక్తులు తరలివచ్చి వేద పండితుల మంత్రోత్సవాల మధ్య ప్రత్యేక పూజలు అందించారు. పట్టణంలో 36 భారీ గణనాథల మండపాలు వెలిశాయి. ఏలేశ్వరం పట్టణ వాసులతోపాటు చుట్టుపక్క గ్రామాల ప్రజలు పూజలు అందుకోవడానికి కొలువైన భారీ విగ్రహాలను సందర్శించి ధూప దీప నైవేద్యాలు తో ప్రత్యేక పూజలు అందించారు. పట్టణంలో కాలేజీ రోడ్లో రెండు భారీ వినాయక ప్రతిమను భక్తులు దర్శించుకుని భక్తులు పూజలు అందించారు. అలాగే మార్కెట్ వీధి, పల్లపు వీధి, పైడి మల్లమ్మ తల్లి గుడి వీధి, సభర పేట రామాలయం వీధిలో, నర్సీపట్నం రోడ్ లో వెంకట సూర్య థియేటర్ వద్ద, నీయిలి పేట రామాలయం వద్ద, లింగవరం కాలనీ, కంబాల పాలెం కాలనీ, దెబ్బల పాలెం సాయి నగర్, సంతోషిమాత గుడి వద్ద, లింగంపర్తి రోడ్ లో ఆటో వర్కర్స్ యూనియన్ ఏర్పాటు చేసిన మండపం, ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద, తోటవీధిలో ఇలా ప్రతి వీధిలో ఆయా ప్రాంతాల ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో శోభాయమానంగా తీర్చిదిద్దిన వినాయక మండపాలను దర్శించుకున్న భక్తులు ప్రత్యేక పూజలు అందించారు. పట్టణంలో 36 ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో పోలీసుల అనుమతి తో భక్తులు వినాయక ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఏలేశ్వరం పోలీస్ ఎస్ఐ ఎన్. రామలింగేశ్వరరావు తెలిపారు. అలాగే మండలంలో మ వీడు, జే అన్నవరం, తూర్పు లక్ష్మీపురం, సి రాయవరం, రమణయ్యపేట, లింగంపర్తి, భద్రవరం, పేరవరం, సిరిపురం, పెద్దనాపల్లి, తిరుమాలి గ్రామాల్లో గణపతి ఉత్సవాలకు అనుమతులు పొందారన్నారు. మొత్తం మీద మండలంలో 85 ప్రాంతాల్లో గణపతి చతుర్ధి మహెూత్సవాలకు ఉత్సవ కమిటీలు అనుమతుల పొందారన్నారు.

## వాడ వాడలా వినాయక చవితి ఉత్సవాలు



**వై రామవరం / అడ్డతీగల, పెన్ పవర్,సెప్టెంబర్ 7 :** వై.రామవరం, అడ్డతీగల మండలాలలో వినాయక చవితి ఉత్సవాలను భక్తులు శనివారం ఘనంగా నిర్వహించారు. గతంలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో చేసిన విగ్రహాలనే భక్తులు ఎక్కువగా ఉపయోగించేవారు అని పలువురు తెలిపారు. ప్రస్తుతం పర్యావరణానికి ఏ విధమైన హాని కలగ కుండా ఉండే విధంగా వినాయకుని ఆలయాల వద్ద మట్టి వినాయక విగ్రహాలను పూజించ డం జరిగిందని తెలిపారు. ఈరోజు ఉదయం నుండే వినాయకుని ఆలయాల వద్ద వివిధ రకాల పత్రులతో వినాయకునికి విశేషంగా భక్తులు పూజలు నిర్వహించారు.

## శృంగార వల్లభ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ





**పెద్దాపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 7 :** పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో కొలువై తొలి తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామి దివ్యక్షేత్రం శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీగా మారింది. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొనేందుకు వేకువజాము నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం స్వామి వారికి నిత్య కైంకర్యాలను అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులను అనుమతించారు. స్వామి వారిని ఈరోజు సుమారు ఆరు వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ. 62,080, అన్నదాన విరాళాల ద్వారా రూ.35,757, కేశ ఖండన ద్వారా రూ. 2,000, తులాభారం ద్వారా రూ. 150, లడ్డు ప్రసాదం ద్వారా రూ. 8,640, మొత్తం రూ.1,08,627 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం పులిహెూర ప్రసాదం పంపిణీ చేశామని, సుమారు మూడు వేల ఐదు వందల భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణచార్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన యువకుడు అదృశ్యం- కేసు నమోదు



**వై రామవరం,పెన్ పవర్, సెప్టెంబర్ 7 :** మండలంలోని దేవరమడుగుల గ్రామానికి చెందిన లోత సూర్యా రెడ్డి (33 ) అనే గిరిజనుడు అదృశ్యమయ్యడని, భార్య వెంకటలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని వై.రామవరం ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు. ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 5వ తేదీ గురువారం రాత్రి ఏడు గంటలకు తన భర్త బయటకు వెళ్లాడని, నేటికీ తిరిగి రాలేదని ఆమె ఫిర్యాదు చేసిందని అన్నారు. బయటకు వెళ్లేటప్పుడు తన భర్త నిక్కర్ తో ఉన్నాడని తెలిపింది అన్నారు.చేలో, చుట్టు పక్కల గ్రామస్తులు వెతికిన సూర్య రెడ్డి ఆచూకీ తెలియలేదు అన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ప్రమాదంలో అప్పన పాలెం బ్రిడ్జి, రాకపోకలు బంద్.







**ఏలేశ్వరం, పెన్ పవర్, సెప్టెంబర్ 7:** అప్పన్నపాలెం ఏలేశ్వరాన్ని కలిపే బ్రిడ్జ్ శనివారం మళ్ళీ కుంగిపోయింది. గతంలో బ్రిడ్జ్ కృంగిపోయి నది ఒడ్డు నుంచి విడిపోయింది. దీంతో అప్పుడు బ్రిడ్జిపై రాకపోకలను అధికారులు నిషేధించారు. తాత్కాలిక మరమ్మత్తులుగా గొయ్యి పడ్డ ప్రాంతంలో మట్టిని పూడ్చి రాకపోకలను పునరుద్ధరించారు. కానీ ద్విచక్ర వాహనాలు, కాలినడకన వెళ్లే వారికి మాత్రమే అనుమతిచ్చారు. 2000 సంవత్సరంలో ఏలేరు రిజర్వాయర్ అధికారులు 12000 క్యూసెక్కుల నీటిని ఏలేరు దిగు ప్రాంతాలకు ప్రధాన కాలువ ద్వారా విడుదల చేశారు. అప్పటికే బ్రిడ్జ్ పిల్లర్స్ ఆనుకొని ఉన్న ఇసుకను అక్రమంగా తరలించడంతో బ్రిడ్జ్ కుంగిపోయి పూర్తిగా దెబ్బతింది. దాని స్థానంలో మరో బ్రిడ్జి పునర్ నిర్మిస్తామని నాయకులు అధికారులు తెలిపారు. కానీ ఇప్పటివరకు ఏ విధమైన చర్యలు తీసుకోక పోవడంతో ద్విచక్ర వాహనాలు, కాలి నడకన పాత చారులు మాత్రమే పైన సాగిస్తున్నారు. బ్రిడ్జ్ కి సంబంధించిన మూడు పిల్లర్లు కుంగిపోవడం, బ్రిడ్జ్ పలుచోట్ల ముక్కల ముక్కలుగా తన సహజ స్వరూపాన్ని కోల్పోయి ప్రమాద స్థాయికి చేరుకుంది. ఈనెల నాలుగవ తేదీన జిల్లా కలెక్టర్ ఎస్ షాన్ మోహన్ ఆదేశాల మేరకు ప్రాజెక్ట్ అధికారులు 2500 క్యూసెక్కుల వరద నీటిని ప్రధాన కాలువ ద్వారా దిగువ ప్రాంతాలకు విడుదల చేస్తున్నారు. దీంతో అప్పనపాలెం బ్రిడ్జి వద్ద మట్టి కొట్టుకుపోయి పెద్ద గోతులు ఏర్పడ్డాయి. విషయం తెలుసుకున్న స్థానిక తహసిల్దార్ ఆర్ వెంకటేశ్వర రావు, ఎస్సై ఎన్ రామలింగేశ్వరరావులు తమ సిబ్బందితో కలిసి వచ్చి బ్రిడ్జిపై రాకపోకలను నిషేధించారు. రెవెన్యూ శాఖ హెచ్చరిక బోర్డును ఏర్పాటుచేసి, పోలీస్ పహారా ఏర్పాటు చేశారు. ఏలేశ్వరం పట్టణం నుండి అప్పన్నపాలెం, లింగవరం పాకలు, జగ్గంపేట మండలంలోని మామిడాడ, ఇరుపాక, మర్రిపాక, నరేంద్ర పట్నం, పట్టం భావరం తదితర గ్రామాలకు అప్పన పాలెం బ్రిడ్జి ప్రధాన రహదారి. గట్టు తెగిపోవడంతో ఆ ప్రాంతవాసులు నిత్యవసర సరుకులు, వ్యాపార లావాదేవీలకు, రైతుల పండించిన పంటలు ఏలేశ్వరుడు మార్కెట్కు రావాలంటే వీలుపడిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అయితే విషయం తెలుసుకున్న స్థానిక బిజెపి నాయకుడు పైల సుభాష్ చంద్రబోస్, ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం సభ్యుడు రౌతు సహదేవుడు లు ప్రజలు పడుతున్న ఇబ్బందులను అధికారులకు వివరించి త్వరితగతిన బ్రిడ్జ్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరారు.

## గణపతి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ సొసైటీ అధ్యక్షుడు పరిమి బాబు



**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 7 :** వినాయక చవితి సందర్భంగా శనివారం గండేపల్లి గ్రామంలో సొసైటీ మాజీ అధ్యక్షుడు పరిమి బాబు, సుంకవల్లి రమేష్ మరియు టిడిపి నాయకులు గణపతి పందిళ్లను సందర్శించి దర్శించుకున్నారు. ముందుగా పురాతన వినాయకుని ఆలయం, వెలమపేట వినాయక గుడి, రజకులపేటలో వినాయకున్ని దర్శించుకున్నారు. అదేవిధంగా గ్రామంలోని పలు గణపతులను దర్శించుకుని పూజలు నిర్వహించారు.

## కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాబ్జి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 7:**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మార్నీడి బాబ్జీని ఆ పార్టీ నియమించింది. ఈ మేరకు ఇండియన్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. తాడేపల్లిగూడెం కు చెందిన బాబ్జి ఇప్పటివరకు నరసాపురం జిల్లా అధ్యక్షునిగా పనిచేస్తున్నారు. విభజన ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో గడ్డు కాలనీ ఏర్పడింది అటువంటి పరిస్థితుల్లో సైతం 2014 నుండి బాబ్జి కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవ చేస్తున్నారు. ఈయనను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏఐసిసి నియమించడం పట్ల పలువు కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో వినాయకచవితి వేడుకలు



**పెద్దాపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 7 :** పెద్దాపురం పట్టణ, మండల పరిధిలోని గ్రామాల్లో వినాయక చవితి వేడుకలను శనివారం ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఓం గణాధిపతయే నమః. సర్వ శుభాల్ని కలిగించేవాడు.. సకల విఘ్నాలను తొలగించేవాడు.. దేవగణాలకు గురువు.. విఘ్నాధిపతి.. భక్తుల కొంగుబంగారం. వినాయకుడు తొమ్మిది రోజులపాటు భక్తుల పూజలందుకొనున్నాడు. వాడవాడలా ఏర్పాటు చేసిన చలువ పందిళ్లు, భారీ సెట్టింగ్‌లు, మండపాల్లో గణనాథులు కొలువు దీరారు. భక్తులు వినాయక చవితి పూజ, వ్రతాలను తమ ఇండ్ల వద్ద భక్తిప్రపత్తులతో ఆచరించుకున్నారు. తొమ్మిది రోజుల పాటు నవరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు ఉత్సవ కమిటీలు ఏర్పాట్లు పూర్తి చేశాయి. గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు.

## వినాయక నవరాత్రుల ఉత్సవాలు



**టీ నరసాపురం, పెన్ పవర్, సెప్టెంబర్7:** కృష్ణాపురం గ్రామంలో శ్రీ గ్రామ ముత్యాలమ్మ కమిటీ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని భక్తిశ్రద్ధలతో ఆ గణేష్ నాధుడిని భక్తిశ్రద్ధలతో పూజించాలని కోరారు ఈ కార్యక్రమంలో. భూక్యా వేణుగోపాల్. ధరావత్ రవి. భూక్యా శ్రీనివాస్. దేశవత్ వెంకట్. జరబలకృష్ణ ప్రసాద్. ధరాత్ విజయ్. భూక్యా శివాజీ. జరబలరమేష్. భూక్యా ధనలక్ష్మి. జరబలఐశ్వర్య. ధరావత్ అరుణ. భూక్యా భవాని తదితరులు పాల్గొన్నారు.

## సుఖశాంతులతో ఉండాలి: నరిశే



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 7:** వినాయక చవితి సందర్భంగా ప్రజలు సుఖశాంతులతో ఉండాలని నరసాపురం బిజెపి వీడియో ఇన్చార్జి నరిశే సోమేశ్వరరావు అన్నారు. తాడేల్లిగూడెం పట్టణంలోని పలు విఘ్నేశ్వరస్వామి మండపాలను దర్శించి పూజలు చేశారు.ఈ సందర్భంగా సోమేశ్వరావు మాట్లాడుతూ తాడేపల్లిగూడెం నియోజక వర్గ ప్రజలందరు విఘ్నేశ్వర స్వామి కరుణా కటాక్షలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరారు. కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వంలో ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని తెలిపారు. అందరికీ అభివృద్ధిఐశ్వర్యంతో సంతోషంగా ఉండాలని అన్నారు.

## ఘనంగా గణపతి నవరాత్రులు ప్రారంభం





**గంగవరం ,పెన్ పవర్ , సెప్టెంబర్ 7:** వినాయక చవితి ని పురస్కరించుకొని శనివారం గణపతి నవరాత్రులు మండలంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని ప్రతి గ్రామంలోనూ భారీ గణనాధులను ప్రతిష్టించారు. శనివారం ఉదయం నుండి చవితి పందిళ్లు లో ఏర్పాటుచేసిన గణనాధులను భక్తులు దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే తీర్థప్రసాదాలను స్వీకరించారు. తొమ్మిది రోజులపాటు జరిగే నవరాత్రి వేడుకలలో పలుచోట్ల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుకు ఉత్సవ కమిటీలు సన్నద్ధమవుతున్నాయి. గణపతి నవరాత్రుల నిర్వహణకు యువకులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

# హాస్పిటల్ పై దాడి ఘటన లో ముద్దాయిలు అరెస్ట్

**కొత్తపేట, పెన్ పవర్ సెప్టెంబర్ 7** శుక్రవారం కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం లో ప్రగతి నర్సింగ్ హోమ్ పై దాడి ఘటన లో ముద్దాయిలును పోలీస్ లు శనివారం అరెస్ట్ చేసినారు .ఈ దాడి లో పాల్గొన్న ఆరుగురుని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కొత్తపేట ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచిన పోలీసులు .సీసీ టివి పుట్టేజ్ ఆదారముగా దాడికి పాల్పడిన వారిని గుర్తించినారు అరెస్ట్ అయిన వారి వివరాలు

1.చిటికెన బాలబాలాజీ(బాలాజి )తండ్రి వెంకటరమణ 23 సంవత్సరాలు, (గౌడ) ,దుర్గమ్మ గుడివీధి, గంటిపెదపూడి గ్రామం, పి.గన్నవరం మండలం. 2) కుప్పాల సూర్యనారాయణ (పెద్దకాపు) తండ్రి మసేనురావు 33 సంవత్సరాలు (కాపు)రాజీవ్ కాలనీ, గంటి పెదపూడి గ్రామం, పి.గన్నవరం మండలం. 3) కుప్పాల జయబాబు తండ్రి సత్తిబాబు 25 సంవత్సరాలు (కాపు) రాజీవ్ కాలనీ, గంటి పెదపూడి గ్రామం, పి.గన్నవరం మండలం. 4) దంగేటి వెంకటరామ దుర్గారావు తండ్రి వీరవెంకటసత్యనారాయణ 33 సంవత్సరాలు (కాపు) రాజీవ్ కాలనీ, గంటి పెదపూడి గ్రామం, పి.గన్నవరం మండలం. 5) దిరిసిల చరణ్ తేజ తండ్రి శ్రీనివాసరావు 35 సంవత్సరాలు, (కాపు) గంటి గ్రామం, కొత్తపేట మండలం.



6) యర్రంశెట్టి సాయి హేమంత్ రాజ్ కుమార్ తండ్రి శేషగిరిరావు 26 సంవత్సరాలు (కాపు) వినాయక గుడివీధి, గంటి పెదపూడి గ్రామం, పి.గన్నవరం మండలం,అనువారిని గుర్తించి అరెస్టు చేసి కొత్తపేట జుడీష్యల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వారి ముందుహాజరు పరచినారు.

# హైవే లో చిరుత సంచారం

## -ఇంఛార్జ్ డీఎఫ్‌వో భరణి

**లాలాచేరువు, పెన్ పవర్, సెప్టెంబర్ 7 :** రాజమహేంద్రవరం అటవీ ప్రాంత పరిధిలో చిరుత సంచారం కలకలం రేపింది. దీంతో అటవీ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. లాలా చెరువు హౌసింగ్ బోర్డు కాలనీ, దివాన్ చెరువు పుష్కరవనం మధ్యలో అటవీశాఖ సిబ్బంది నివాసాలు ఉన్న ప్రాంతంవైపు చిరుత ఒక జంతువుపై దాడి చేసి దివాన్ చెరువు జాతీయ రహదారిపై రోడ్డు దాటడాన్ని పలువురు వాహనదారులు గమనించారు. చిరుత సంచారంపై స్థానికులు, పోలీసులు, అటవీ శాఖ అధికారులకు తెలియజేయగా వారు స్పందించారు. దీంతో అటవీ శాఖ సిబ్బంది ఏర్పాటుచేసిన ట్రాప్ కెమెరాలతో సహాయంతో చిరుత సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు ధ్రువీకరించారు. స్థానిక ప్రజలు అర్థం అప్రమత్తంగా ఉండాలని ఇంఛార్జ్ డీఎఫ్‌వో భరణి హెచ్చరికలు జారీచేశారు. శనివారం స్థానిక డీ.ఎఫ్.వో. కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గత రెండు రోజులుగా చిరుత సంచరిస్తున్నట్లు ఆమె తెలిపారు. చిరుత ఆచూకి కోసం ముమ్మరంగా చర్యలు చేపట్టామని తెలిపారు. చిరుత జాడ కోసం ట్రాఫ్ కెమెరాలను ఏర్పాటు చేశామని త్వరలోనే చిరతను బంధిస్తామని పేర్కొన్నారు. చిరుతను బంధించడానికి బోన్లను ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించారు. నగర శివారు ప్రాంతంలో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**సీసీ కెమెరాలో నిక్షిప్తం..... :**

చిరుత సంచారిస్తున్న ప్రాంతంలోకి అటవీ సిబ్బంది, పోలీసులు వెళ్లి ఆ ప్రాంతంలోని సీసీ పుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించారు. జాతీయ రహదారి వద్ద దూరదర్శన్ కేంద్రం వెనుక చిరుత సంచారించినట్లు అధికారులు సృష్టం చేశారు. చిరుత సంచారం దృశ్యాలు దూరదర్శన్ కేంద్రం సీసీ కెమెరాలో

ఆరు ప్రాంతాల్లో ట్రాప్ కెమెరాల ఏర్పాటు



నిక్షిప్తం అయినట్లు పేర్కొన్నారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి....**

చిరుత సంచారించి ప్రాంతాల్లో 6 ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేశారు. అవసరమైతే మరిన్ని ఏర్పాటు చేసే యోచనలో ఉన్నారు. రిజర్వ్ ఫారెస్టు సమీపంలో ఉన్న హౌసింగ్ బోర్డు కాలనీ, స్వరూపానగర్, రూపానగర్, శ్రీరాం పురం, దివాన్ చెరువు గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. సాయంత్రం ఆరు నుంచి ఉదయం ఆరు గంటల వరకు ఒంటరిగా ఎవరూ బయట తిరగవద్దని పేర్కొన్నారు.

**నగరానికి పులి కొత్త కాదు....**

రాజమహేంద్రవరం నగరంలో పులి సంచారం అనేది నగర ప్రజలకు కొత్త కాదు. 2008 సంవత్సరంలో ఓ చిరుత పులి అటవీ ప్రాంతం నుంచి రాజమహేంద్రవరం చేరుకుని లలితానగర్లో గృహ నివాసాల మధ్యకు చేరుకుంది. అక్కడ కుక్కల తరుముతుండటంతో ఓ ఇంటి స్నానపు గదిలో దూరింది. అప్పటికే అలసిపోయిన అది ఘాడ నిద్రకు చేరుకుంది. తెల్లవారు జామున గమనించిన ఆ ఇంటి మహిళలు స్నానపు గది తలుపు గడియ పెట్టి



విషయం పోలీసులకు చెప్పడంతో వారిచ్చిన సమాచారంతో అటవీశాఖ అధికారులు అక్కడికి చేరుకుని నానా హైరానాపడి ఆ చిరుతపులిని బందించారు. అదే విదంగా 2011లో ఓఎన్జిసి బేస్ కాంప్లె క్స్ ఆవరణలో ఓ చిరుతపులి ప్రవేశించి ఓ వసతిగృహం ఆవరణలోని పెంపుడు కుక్క పై దాడికి ప్రయత్నించడంతో అక్కడ యజమానులు గుర్తించి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించగా వారు బోనులు పెట్టి, ఎర వేసి కష్టపడి బంధించారు. ఇదే విదంగా 2018లో ఓఎన్జీసీ బేస్ కాంప్లెక్స్ లోని దట్టమైన వనంలోకి ప్రవేశించిన రెండు చిరుత పులులను అటవీ శాఖ అధికారులు బందించారు. ఆ సమయంలోనే రాజమహేంద్రవరం కేంద్ర కారాగారం ఆవరణలోని ఆరుబయలు జైలు తోటల్లో నుండి చిరుతపులి పరుగు పెడతూ బయటకు వెళ్లడంతో అక్కడే కాపలాగా ఉన్న సిబ్బంది చూసి ఆందోళనకు గురయ్యారు. మరలా ఆరు ఏళ్ల తర్వాత గురువారం రాత్రి నగరంలో పులి సంచారం కనపడటంతో ఆ ప్రాంత వాసులకు భయం కలిగిస్తుంటే నగరంలో చర్చనీయాశమైంది.

**చిరుత పులులు వచ్చేది ఈ దారిలోనే.....**

చిరుత పులులు అటవీ ప్రాంతంలో నుంచి మైదాన ప్రాంతాల వైపు వస్తుండానికి కారణం ఆహార వేట. దానిలో భాగంగా రాత్రి సమయంలో అవి దారి తప్పి ఇష్టానుసారం వెళుతూ నగరాల్లోకి ప్రవేశిస్తున్నాయి. రాజమహేంద్రవరం నగరంలో కనిపించిన పులులన్నీ అడ్డతీగల వైపు నుంచి మల్లిశాల మీదుగా వస్తున్నవేనని అటవీ శాఖ అధికారులు చెప్తున్నారు.

## భారీ ర్యాలీ కి సమాజాన్ని సమాయత్తం చేస్తున్న ప్రకృతి ప్రేమికులు.

**ఏలేశ్వరం, పెన్ పవర్, సెప్టెంబర్ 7:** స్థానిక ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం భారీ ర్యాలీ సమాజాన్ని సమాయత్తం చేయడానికి కి ముమ్మర ప్రయత్నాలు చేపట్టింది. దీనిలో భాగంగా గత మూడు రోజులుగా స్థానిక ప్రభుత్వ ప్రవేట్ స్కూల్లో యాజమాన్యాలను, వివిధ వర్తక వ్యాపార సంస్థలను, యువతను ప్రకృతి పర్యావరణ పరిరక్షణ కోసం అవగాహన కల్పిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఈనెల 13వ తేదీన ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం నిర్వహించి తలపెట్టిన భారీ ర్యాలీకి సమాజాన్ని సమాయత్తం చేయడానికి వ్యూహాలు రచిస్తుంది. ఈ మేరకు విజయ నర్సింగ్ హోమ్ ఆవరణలో ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షుడు డాక్టర్ విజయబాబు అధ్యక్షతన శనివారం సమావేశం నిర్వహించారు. సంఘ సభ్యులు భారీ ర్యాలీ జరిగేటట్లు, పరిసరాల శుభ్రతతో పాటు పలు ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేందుకు సమాజాన్ని మేల్కొల్ప డానికి కృషి చేయాలని అధ్యక్షుడు విజయబాబు కోరారు. ఈ సమావేశంలో పలువురు సంఘ



సభ్యులు సలహాలు సూచనలు చేశారు. వాటిని స్వాగతిస్తూనే అందరూ అంకితభావంతో పనిచేసినప్పుడు ర్యాలీ విజయవంతం అవుతుందని డాక్టర్ విజయబాబు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రవహిస్తున్న వాగుల పై నుండి ప్రయాణాలు చేయవద్దు



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, సెప్టెంబర్ 7** ఏజెన్సీలో కురుస్తున్న వర్షాల కారణంగా పొంగిన కొండ వాగులు పైనుండి దాటే ప్రయత్నాలు చేయవద్దని జీలుగుమిల్లి ఎస్ఐ పి నవీన్ కుమార్ సూచించారు .శనివారం రాత్రి జీలుగుమిల్లి వాగు ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు గాను పొంగి ప్రవహిస్తోంది దానిని పరిశీలించారు .రహదారుల గుండా వెళ్లేవారు చూసుకొని జాగ్రత్తగా వెళ్లాలని అన్నారు. ఉదృతంగా ప్రవహించే వాగులు పై నుండి వెళ్ళవద్దని అన్నారు. వాగులు పొంగి ప్రవహిస్తుంటే తగ్గేవరకు వెళ్లవద్దని సూచించారు. వర్షాలు కురిసే సమయంలో రాత్రి వేళలో ప్రయాణాలు మానుకోవాలని తెలిపారు.

# ఐదు పబ్బుల్లో దాడులు.. నలుగురికి డ్రగ్స్ పాజిటివ్..

హైదరాబాద్: ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వీబీ కమలాసన్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం అర్ధరాత్రి వరకూ ఐదు పబ్బుల్లో అధికారులు దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నలుగురు డ్రగ్స్ తీసుకున్నట్టు పాజిటివ్ వచ్చిందన్నారు. ఐదు పబ్బుల్లో నిర్వహించిన తనిఖీల్లో 33 మందికి డ్రగ్ డిటెక్షన్ కిట్స్‌తో పరీక్షించగా నలుగురికి పాజిటివ్ వచ్చినట్లు ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. శేరిలింగంపల్లి నాలెడ్జ్ సిటీలోని %ఎ/o% కోరం క్లబ్‌లో ఏడుగురిని డ్రగ్ డిటెక్షన్ కిట్స్ సాయంతో పరీక్షలు నిర్వహించగా ఇద్దరికి పాజిటివ్ వచ్చింది. జూబ్లీహిల్స్ లోని %ఎ/o% బేబీలోన్‌లో 12 మందికి డ్రగ్ డిటెక్షన్ కిట్స్‌తో పరీక్షలు నిర్వహించగా ఇద్దరికీ పాజిటివ్ వచ్చింది.డ్రగ్స్ పాజిటివ్ వచ్చిన వారిలో వరంగల్‌కు చెందిన చిన్న నిగేష్, శ్రీకాకుళంకి చెందిన నార్త్ రవికుమార్, మూసాపేటకు చెందిన టీవీఎస్ కేశవరావు, చార్మినార్‌కు చెందిన అబ్దుల్ రహీమ్‌లు ఉన్నారు. ఈ తనిఖీల్లో జాయింట్ కమిషనర్ ఖురేషి, హైదరాబాద్ రంగారెడ్డి అసిస్టెంట్ కమిషనర్ ఆర్ కిషన్, అనిల్ కుమార్ రెడ్డిలతో పాటు టీజీ నాబ్ పోలీసులు, ఎక్సైజ్ పోలీసులు పాల్గొన్నారు. కాగా.. ప్రతి వీకెండ్‌లోనూ పోలీస్ అధికారులు పబ్‌లపై దాడులు నిర్వహిస్తూ వస్తున్నారు. వారం క్రితం కూడా టిజినాబ్, ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. హైదరాబాద్, రంగారెడ్డిలోని 25 పబ్బులపై తనిఖీలు నిర్వహించారు. పబ్బుల్లో కాస్త అనుమానంగా వ్యవహరించిన 107 మందికి డ్రగ్ డిటెక్షన్ కిట్లతో పరీక్షలు నిర్వహించగా.. ఐదుగురికి పాజిటివ్ అని తేలింది. డ్రగ్స్



సరఫరా, వినియోగంపై నార్కోటిక్ బ్యూరో అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ క్రమంలోనే సరికొత్త కార్యక్రమానికి కార్యాచరణ రూపొందించారు. డ్రగ్స్ ఫ్రీ నగరమే లక్ష్యంగా తెలంగాణ నార్కోటిక్ బ్యూరో అధికారులు లోకల్ స్మగ్లర్లతో పాటు అంతర్రాష్ట్ర ఘరానా స్మగ్లర్ల ఆటకట్టించే పనిలో పడ్డారు. ఈ క్రమంలోనే పలు పబ్బులపై ఆకస్మిక దాడులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా డ్రంకెన్ డ్రైవ్ తరహాలోనే డ్రగ్స్ టెస్టులను నిర్వహిస్తున్నారు. ప్రధానంగా కార్పొరేట్ కాలేజీల విద్యార్థులు, ఐటీ కంపెనీ ఉద్యోగులు మత్తు బారిన పడుతున్నట్లు గుర్తించారు.

## గంగవరంలో వాహనాల తనిఖీ



**గంగవరం ,పెన్ పవర్, సెప్టెంబర్ 7:** గంగవరం వై జంక్షన్ లో శనివారం గంగవరం అడిషనల్ ఎస్సై రాంబాబు ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు గోకవరం- అడ్డతీగల, రంపచోడవరం- అడ్డతీగల ప్రధాన రహదారిలో వెళ్లే వాహనాలను తనిఖీలు నిర్వహించి అనుమానస్పద వ్యక్తుల నుండి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రజాక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎంసెట్, నీట్ కోచింగ్!

### రోజూ ప్రత్యేక తరగతులు.. విద్యా శాఖ ఉత్తర్వులు

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేకంగా ఎంసెట్, నీట్ కోచింగ్ ఇప్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే ఒకేషనల్ కోర్సులు చదువుతున్న వారి నైపుణ్యాలను అభివృద్ధి పరచి ప్రత్యేక జాబ్‌మేళాలను నిర్వహించనున్నారు. ఈమేరకు శుక్రవారం విద్యా శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలల్లో చదివే విద్యార్థులతో పోటీ పడేలా ప్రభుత్వ కళాశాలల్లోని విద్యార్థులను తీర్చిదిద్దాలని నిర్ణయించారు. ముఖ్యంగా ఎంసెట్, నీట్ వంటి పోటీ పరీక్షలను ఎదుర్కోవడానికి వీలుగా రాష్ట్రంలోని 400 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎంసెట్, నీట్, జేఈఈ, సీఏ వంటి కోర్సుల కోచింగ్ నిర్వహించడానికి వీలుగా ప్రభుత్వం ఆదేశాలను జారీ చేసింది.ఇందులో భాగంగా రోజు 50 నిమిషాల పాటు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తారు. ఇందుకు ఇప్పటికే జూనియర్ లెక్చరర్లకు నిపుణులతో ప్రత్యేక శిక్షణ కూడా ఇప్పించారు. ఈ కోచింగ్‌లో ప్రతీ వారం విద్యార్థులకు ప్రత్యేక టెస్ట్‌లను కూడా నిర్వహిస్తారు. విద్యార్థులకు అందించడానికి వీలుగా ప్రత్యేక స్టడీ మెటీరియల్‌ను తెలుగు అకాడమీ ద్వారా సిద్ధం చేస్తున్నారు. అంతేగాక ప్రభుత్వ జూనియర్ ఒకేషనల్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నైపుణ్యాలను పెంచి, వారికి ఉద్యోగాలు వచ్చేలా చర్యల్ని తీసుకోవాలని విద్యాశాఖ అధికారులు నిర్ణయించారు. రాష్ట్రంలో సుమారు 187 కళాశాలల్లో ఒకేషనల్ కోర్సులు ఉన్నాయి. మొత్తం 22 రకాల కోర్సులను నిర్వహిస్తున్నారు. ఇందులో కంప్యూటర్ సైన్స్, మెకానికల్, సివిల్ వంటి 7 ఇంజనీరింగ్ కోర్సులు కూడా ఉన్నాయి.ఈ విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించడానికి వీలుగా ప్రత్యేక చర్యల్ని తీసుకోనున్నారు. ముఖ్యంగా ఆయా రంగాల కంపెనీలు, సంస్థలతో అవగాహనఒప్పందాలు చేసుకుని కళాశాలలతో అనుసంధానం చేయాలని నిర్ణయించారు. కోర్సు ముగిసిన తర్వాత ఒక ఏడాది పాటు ఆయా కంపెనీలు, సంస్థల్లో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇప్పించనున్నారు. అనంతరం జాబ్‌మేళాలను నిర్వహించి ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాలను అమలుపరచడం కోసం ప్రత్యేక అకడమిక్ గైడెన్స్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.ఈ సెల్‌లో పనిచేయడం కోసం ముగ్గురు జూనియర్ లెక్చరర్లను డిప్యూటేషన్‌పై నియమించనున్నారు. మరో ముగ్గురు డేటా ఎంట్రీ ఆపరేటర్లను కూడా నియమిస్తారు. ఇక నుంచి రెగ్యులర్‌గా అకడమిక్ క్యాలెండర్‌ను రూపొందించడం, దానిని అమలుచేయడం, ఆడిట్‌ను నిర్వహించడం వంటి వాటిపై దృష్టి పెట్టనున్నారు.

## అలిపిరి నడకమార్గంలో.. త్వరలో దివ్యదర్శనం టోకెన్ల జారీ

### తితిదే ఈవో శ్యామలరావు

తిరుమల: కాలినడకన తిరుమల వచ్చే భక్తులకు త్వరలో అలిపిరి పాదాల మండపం వద్ద దివ్యదర్శనం టోకెన్ల జారీని పునఃప్రారంభించనున్నట్లు తితిదే ఈవో జె శ్యామలరావు తెలిపారుఅన్నమయ్య భవనంలో తితిదే డయల్ యువర్ ఈవో కార్యక్రమం అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. 'భక్తులకు ఆధార్ ప్రామాణికంగా సేవలు అందించేందుకు కేంద్రప్రభుత్వం నుంచి ప్రాథమికంగా అనుమతి లభించింది. దీనిపై త్వరలోనే రాష్ట్రప్రభుత్వం నుంచి నోటిఫికేషన్ వెలువడనుంది.

# సర్వసిద్ధి వినాయకుడు, అంకమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

## ఇంటూరి నాగేశ్వరరావు, కంచర్ల శ్రీకాంత్








**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబరు 7**

కందుకూరులో శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయం పునర్నిర్మాణం జరిగి ఏడాది పూర్తయిన సందర్భంలో శనివారం ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమాన్ని అశేష భక్తజనం మధ్య, భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందేందుకు విచ్చేసిన ఇంటూరి నాగేశ్వరరావు, సౌజన్య దంపతులు,కంచర్ల శ్రీకాంత్ లకు ఆలయ కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానిస్తూ శాలువాతో సత్కరించారు.ఆలయ పండితులు నేతలకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ ప్రదక్షిణ అనంతరం ఎమ్మెల్యే నాగేశ్వరరావు దంపతులు, కంచర్ల శ్రీకాంత్ తదితరులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా, అంకమ్మ తల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అంకమ్మ తల్లి ఆలయ నిర్మాణం భక్తులకు కనువిందు చేస్తోందని ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు, అధికారుల సమన్వయంతో మిగిలిన పనులు కూడా సకాలంలో పూర్తి చేసేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటానని వెల్లడించారు. ఈ ఆలయం కందుకూరు పట్టణానికే తలమానికంగా నిలిచేలా కృషిచేస్తానని తెలిపారు. ఆలయానికి ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. విజయవాడలో వరద బాధితుల కష్టాలను అందరం చూస్తున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవిశ్రాంత కృషితో బాధితులు త్వరగా కోలుకున్నారని అన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో మనమందరం బాధితులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారికి సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారని అన్నారు. అంకమ్మ తల్లి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణం అద్భుతంగా ఉందంటూ ప్రశంసించారు. గత ఏడాది కింద అంకమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణం మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారన్నారు. పార్టీలకతీతంగా ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ప్రతిష్టంగా ఆలయాన్ని నిర్మించారన్నారు. శ్రీ అంకమ్మ తల్లి దేవాలయం కందుకూరు పట్టణానికి తలమానికంగా రూపుదిద్దుకుంది అన్నారు. దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తో మాట్లాడి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అలాగే టిటిడితో మాట్లాడి రాజగోపారాన్ని కూడా పూర్తి చేయడానికి కృషి చేస్తామన్నారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి కృష్ణవేణి, శిల్పి శ్రీనివాస్, కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు పిడికిటి వెంకటేశ్వర్లు, మంచిరాజు మురళీమోహన్, కొడాలి కోటేశ్వరరావు, టిడిపి నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసరావు, చిలకపాటి మధు, బెజవాడ ప్రసాద్, షేక్ రఫీ, చదలవాడ కొండయ్య, ముచ్చు శ్రీను, ముప్పవరపు వేణు,అల్లం వెంకటేశ్వర్లు, తలమంచి బ్రహ్మయ్య, మేడా మల్లికార్జున, అత్తంటి శివ, దారం విజయ్, ముచ్చు లక్ష్మీరాజ్యం, కల్లూరి శైలజ ఇంకా పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఇంటూరిని కలిసిన ఆర్యవైశ్యులు



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 7**

పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సోదరులు శనివారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీ శ్రీ శ్రీ అంకమ్మ తల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారి చిత్రపటాన్ని శ్రీలక్ష్మి వాచ్ అండ్ మొబైల్ షోరూం యజమాని చక్కా చెన్నకేశవరావు ఎమ్మెల్యే కి అందజేశారు. వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు, మురారిశెట్టి సుధీర్, కోట కిషోర్, రవ్వా శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

# నూతన సూపర్ లగ్జరీ సర్వీసులను ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి

## స్వయంగా బస్సు నడిపిన ఎమ్మెల్యే ఇంటూరి












**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 7**

కందుకూరు ఆర్టీసీ డిపోకు కొత్తగా కేటాయించిన 3 సూపర్ లగ్జరీ సర్వీసులను కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బస్సును స్వయంగా కొంత దూరం డ్రైవ్ చేశారు. అనంతరం డిపో నుంచి పోస్ట్ ఆఫీస్ సెంటర్, ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా తిరిగి డిపో వరకు బస్సులను ట్రయిల్ రన్ నిర్వహించగా ఎమ్మెల్యేతో పాటు అధికారులు, టిడిపి నాయకులు అందులో ప్రయాణించారు. ఈ మూడు బస్సు సర్వీసులను కందుకూరు – హైదరాబాద్ మధ్య నడపనున్నట్లు అధికారులు తెలిపారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరు డిపోకు లాభాలు వచ్చేలా అధికారులు, కార్మికులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే అవకాశం ఉన్న రూట్లలో ప్రజలకు వీలుగా బస్సులు నడపాలన్నారు.ఈ సందర్భంగా అధికారులు, యూనియన్ల నాయకులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఆర్టీసీ గ్యారేజ్, బస్టాండ్ ఆవరణలో అసంపూర్తిగా ఉన్నచోట సీసీ రోడ్లు నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. కోవూరురోడ్డు వైపు నుంచి డ్రైనేజీ వాటర్ బస్టాండ్ లోపలికి చేరుతోందని, అ లీకేజీ ను అరికట్టాలని కోరారు. మహిళా సిబ్బంది కోసం ప్రత్యేక రూము నిర్మించాలన్నారు. అలాగే ఆటోలు, బస్ స్టాండ్ ఆవరణ లోపలికి రావటం వల్ల ఇబ్బందిగా ఉంటుందని డిపో అధికారులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. విజయవాడ, వైజాగ్, బెంగుళూరుకు బస్సు సర్వీసులు పెంచాలని, ఒంగోలు వెళ్లే టూస్టార్ సర్వీసులను కూడా అదనంగా నడపాలని యూనియన్ల నేతలు ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే , ఈ సమస్యలన్నీ సంబంధిత మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డిపో ఇన్చార్జ్ మేనేజర్ శ్రీనివాసరావు, సీఐ ప్రసాద్, ఎంఎఫ్ రాజి, కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, టిడిపి నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, చిలకపాటి మధు, షేక్ రఫీ, కూనం నరేంద్ర, షేక్ సలాం, సవిడిబోయిన వెంకటకృష్ణ, ముప్పవరపు వేణు, ముచ్చు వేణు, పులి నాగరాజు, మేడా మల్లికార్జున, వడ్డెళ్ళ రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో గణేషుని మండపాల ఏర్పాటుకు 67 దరఖాస్తులు –సీఐ జీ.మంగారావు



**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 07:**

మండలంలోని 24 పంచాయితీలలో గణేషుని మండపాల ఏర్పాటుకు 67 దరఖాస్తులు వచ్చాయని గుడ్లూరు సర్కిల్ సీఐ జీ.మంగారావు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మంగారావు మాట్లాడుతూ మండల కేంద్రమైన గుడ్లూరు మరియు మండలం పరిధిలోని గ్రామాల నుండి మొత్తం 76 దరఖాస్తులు నమోదయ్యాయన్నారు. అందులో తొమ్మిది డబుల్ ఎంట్రీలు కాగా, 67 దరఖాస్తులను నమోదు అయ్యినట్టు అయినదన్నారు. ఇందులో 11 ధరకాస్తులు పెండింగ్ లో ఉండగా, మిగిలినవాటికి అనుమతులు ఇవ్వడం జరిగినదన్నారు. మండపాల పరిశీలనకు ఇప్పటికే పోలీస్ సిబ్బందితో పాటు తను కూడా స్వయంగా వెళుతున్నట్టు సీఐ తెలిపారు. ఏమైనా కారణాలరీత్యా అనుమతులు తీసుకొని వారిని గుర్తించి వారితో నమోదు చేయించడం జరుగుతుందని, గణేష్ మండపాలు ఏర్పాటు చేసి అనుమతులు తీసుకొనివారు ఇప్పటికైనా సంబంధిత సైట్ లో నమోదు చేసుకోవాలని, అలా తెలియకుంటే స్థానిక పోలీసుల సహాయంతో నమోదు చేసుకోవచ్చునని సీఐ తెలియజేశారు.

# నాలుగు షాపుల్లో దొంగతనం

## ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకుంటామన్న ఎమ్మెల్యే

**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 7**

పట్టణంలోని పెద్దబజారులో నిన్న రాత్రి ఒంటిగంట సమయంలో నాలుగు షాపుల్లో దొంగతనం జరిగింది. గాయత్రి జువెలర్స్ షట్టర్ పగులగొట్టి లక్షల విలువైన బంగారు ఆభరణాలు చోరీ చేశారు. పక్కన రెండు పచారీ షాపులు, రైస్ ట్రేడర్స్ లోనూ దొంగతనం జరిగింది. ఈ నేపథ్యంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శనివారం ఉదయం ఆయా షాపులను పరిశీలించి, బాధితులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తమ కష్టార్జితమైన సొమ్ము దొంగల పాలైందని జుయెలర్స్ యజమాని అనుమాల శెట్టి శ్రీకాంత్ దంపతులు ఎమ్మెల్యే ఎదుట బోరున విలపించారు. వారిని ఓదార్చి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే, తప్పక న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.దొంగతనం జరిగిన తీరు, సీసీ కెమెరాల్లో రికార్డ్ అయిన దృశ్యాలు, చోరీకి గురైన ఆభరణాలు, నగదు వివరాల గురించి పోలీసు అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. సీసీ కెమెరాలు, టెక్నాలజీ ఆధారంగా త్వరగా దొంగలను పట్టుకోవాలని డి.ఎస్.పి, సీఐ, ఎస్ఐ లను ఎమ్మెల్యే ఆదేశించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ పట్టణంలో మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా గట్టిచర్యలు తీసుకుంటామని తెలిపారు. మరో రెండు మూడు రోజుల్లో వ్యాపారులు, పోలీసులతో కలిసి సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. పట్టణ పరిధిలో గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రస్తుతం పనిచేయడం లేదని, వాటిని బాగు చేసి అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటామని నాగేశ్వరరావు తెలిపారు. అలాగే ప్రతి షాపులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని వ్యాపారులకు సూచించారు. పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు, బిజెపి కన్వీనర్ ఘట్టమనేని హరిబాబు, ఆర్యవైశ్య నాయకులు సుధీర్, అల్లూరయ్య, నరసింహం, సుధాకర్ తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.








# దళితుడైనంత మాత్రాన దోచుకోవటానికి ఎవరైనా సర్టిఫికెట్ ఇచ్చారా.?

## టిడిపి రాష్ట్ర నాయకులు మాదిగాని గురునాధం

## నందిగం సురేష్ భార్య బేబీల త,సీఎం చంద్రబాబుకి క్షమాప ణలు చెప్పాలంటూ డిమాండ్

**చీరాల, సెప్టెంబర్ 07,పెన్ పవర్**

దళితుడైనంత మాత్రా న, నందిగం సురేష్ కి రాజకీ యంగా,అవినీతి అక్రమమార్గా ల్లో డబ్బు సంపాదించుకోవటా నికి, ఎవరైనా సర్టిఫికెట్ ఇచ్చా రా? అంటూ, నందిగం సురేష్, సురేష్ సతీమణి బేబీలత ను, చీరాల కు చెందిన ప్రముఖ దళిత నేత, ఎస్.డి.ఎఫ్. రాష్ట్ర అధ్యక్షులు, తెలుగుదేశం రాష్ట్ర నాయకులు మాదిగాని గురు నాథం ప్రశ్నించారు.ముఖ్యమం త్రి చంద్రబాబునాయుడు, విజయవాడ వరదల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే, నందిగం సురేష్ ను అక్రమ అరెస్ట్ చేశారంటూ, బేబీలత చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, మాదిగాని గురునాథం గురు నానక్ కాలనీలోని, విజయ వాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిగాని గురునాథం మాట్లాడుతూ, అరిటాకులు అమ్ముకునే నందిగం సురేష్ కి, ఎం.పి. కాగానే, 25 ఫారిన్ కార్లు ఎలా కొన్నాడో చెప్పాలంటూ బేబీ లతను నిలదీశారు. దళితుడైన మాత్రాన, ప్రజల సొమ్ము దోచు కోవటానికి, హక్కు ఎవరు ఇ చ్చారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు హెరిటెజ్ సంస్థను స్థా పించి, అంచెంచెలుగా ఎదిగా రని చెప్పారు. ఆదాయ లెక్క లు చూపిస్తూ, ఆదాయ పన్ను చెల్లిస్తున్నారన్నారు. దోచుకు తినటం..,ప్రజల్ని దోపిడికి గురి చేయటం.., ఎమ్మెల్యే జగన్ కి, ఆ పార్టీ నాయకులకి, బాగా అలవాటన్నారు.అందుకే నంది గం సురేష్ కి కేటాయించిన సె క్యూరిటీని, పెంపుడు కుక్కలకి సెక్యూరిటీగా ఉపయోగించు కున్నారో.?, లేదో.?, సమాధా నం చెప్పాలంటూ డిమాండ్ చేశారు. అలాగే మూడు రాజ ధానుల ఉద్యమం చేసిన ఉద్య మ నాయకుల్ని, కార్యకర్తల్ని మోసంచేసి, కోట్ల రూపాయలు దోచుకున్న మాట నిజమో.?, కాదో.?, చెప్పాలన్నారు. ఇక రాజధాని ప్రాంతంలోని 29 గ్రా మాల్లో గ్రావెల్, ఇసుక, పైపు లు, ఇసుక భూములు, నకిలీ డాక్యుమెంట్స్ సృష్టించి, అ మ్ముకోవటంతో పాటు, దందా లు చేసింది నిజం కాదా...?, అంటూ నిగ్గదీశారు. వెలగ పూడిలో జరిగిన,మరియమ్మ అనే మహిళ హత్యలో, సురేష్ పాత్ర వుందో.?, లేదో.?, నిజం చెప్పాలన్నారు. అప్పుడు..., ఇప్పుడు..., ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, దళితులకి అండగా నిలబడి న్యాయం చేశాడన్నారు.మీరు, మీ జగన్, దళితుల్ని మోసం చేసి, అందలం ఎక్కి, కోట్లు కొల్లగొట్టారని ఆరోపించారు. జగన్ వై.సి.పి పార్టీ నుంచి నందిగం సురేష్ ను, సస్పెండ్ చేయకపోతే దళితులు క్షమిం చరన్నారు. నందిగం సురేష్ అరెస్ట్ అయితే, ఒక్క దళిత సంఘం కూడా,ఎందుకు ఆ అరెస్ట్ ను ఖండించలేదో అర్థం చేసుకోవాలన్నారు.నందిగం సురేష్ భార్య బేబీలత, సీఎం చంద్రబాబు పై చేసిన వ్యాఖ్య లను, వెనక్కి తీసుకుని, తక్షణ మే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశం లో తెలుగుదేశం సీనియర్ నా యకులు, ఎంపి పొలిటికల్ సెక్రటరీ నరసింహా చౌదరి పాల్గొన్నారు.



## పీసీపల్లి ఇంచార్జి ఎస్సైగా కోటయ్య



**పీసీపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 07**

పీసీపల్లి ఇంచార్జి ఎస్సైగా జి. కోటయ్య నియమితులయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న రమేష్ బాబు బదిలీ పై మర్రిపూడి స్టేషన్ కు వెళ్లారు. ఈ క్రమంలో జిల్లాలో జరిగిన సాధారణ బదిలీల్లో బాగంగా ఈయన పీసీపల్లి స్టేషన్ కు వచ్చారు.

## దర్శి పట్టణంలో ప్రారంభించిన బిజెపి సభ్యత్వం నమోదు కార్యక్రమం



**దర్శి, పెన్ పవర్ ,సెప్టెంబర్ 7**

భారతీయ జనతా పార్టీ సభ్యత నమోదు కార్యక్రమాన్ని దర్శి పట్టణంలోని పొట్టి శ్రీరాములు వీధిలో ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సభ్యత్వ కోకన్వీనర్ డాక్టర్ జె వి నారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తిండి నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో అతి పెద్ద పార్టీ అయినా బిజెపిలో సభ్యులుగా చేరి దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. దర్శి నియోజకవర్గ ఇన్చార్జి మాడపాకల శ్రీనివాసులు మాట్లాడుతూ సభ్యత్వ నమోదును ప్రతి కార్యకర్త పండుగల నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు,దర్శి పట్టణ సభ్యత్వ ఇన్చార్జి కనితి నాగభూషణాచారి మాట్లాడుతూ దర్శి పట్టణంలో ప్రతి వార్డులో సభ్యత్వాన్ని నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి చెరుకూరి అనిల్ కుమార్, కుంచా సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్ సేవలను వినియోగించుకోవాలి

**లోక్ అదాలత్ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి**

**కావలి పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 07**



ఈనెల 14 వ తేదీన జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ సేవలను నియోగించుకోవాలని కక్షిదారులకు లోకఅదాలత్ సభ్యులు ఎం.మాలకొండ రెడ్డి తెలిపినారు. కోర్టుకు రాని కేసులు పెండింగ్ కేసులు ఖర్చు కాలయాపన లేని అప్పిల్ లేని అంతిమ తీర్పులను లోక్ అదాలత్ లో ఇవ్వటం జరుగుతుందని తెలిపినారు. అలాగే కావలి న్యాయస్థానాల న్యాయమూర్తుల ఆధ్వర్యంలో ఈనెల 14 వ తేదీన శనివారం కావలి లో జరుగు మెగా లోక్ అదాలత్ లో కక్షిదారులకు సత్వర న్యాయం అందుతుందని తెలిపారు. లోక్ అదాలత్ లో నిరుపేదలకులకు ఉచిత న్యాయ సహాయము న్యాయ సలహాలు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపినారు. ఈ మెగా జాతీయ లోక ఆధాలత్ లో కొండాపురం, జలదంకి, కలిగిరి, కావలి, బోగోలు, మండలాల నుండి కక్షిదారులు సత్వర న్యాయం కొరకు ఈ లోక్ అదాలత్ సేవలను వినియోగించుకొని ప్రశాంతంగా జీవించాలని తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వర స్వామికి పూజలు

*వాడ వాడలా వెలిసిన వినాయక మండపాలు.*

*గ్రామాలకు తరలివెళ్లిన వినాయక విగ్రహాలు.*



**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 7**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం కొమరోలు మండలంలోని ఆలయాలలో వినాయక స్వామికి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆ సందర్భంగా భక్తులు మట్టి విగ్రహాలను ,పూజ సామాగ్రి కొనుగోలు చేసి ఇళ్లలో విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు .ప్రధాన ఆలయాల్లో నిర్వహించిన పూజా కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఆంజనేయస్వామి ఆలయ కూడలిలో గల విఘ్నేశ్వర స్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి .వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని కొమరోలు తో పాటు అన్ని గ్రామాలలో వినాయక మండపాలు వాడవాడలా వెలిశాయి. కొమరోలు లోని వినాయక విగ్రహాల తయారీ కేంద్రం నుంచి కొనుగోలు చేసిన పలు రకాల వినాయక విగ్రహాలను భక్తులు కేరింతలు కొడుతూ ప్రత్యేక వాహనాలలో గ్రామాలకు తరలించుకుని వెళ్లారు .కొమరోలు లో కూడా వీధి వీధిలో ఏర్పాటు చేసిన మండపాలలో వినాయక విగ్రహాలను ప్రతిష్టించారు .మూడు రోజులపాటు పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో భారత ప్రతిష్టను పెంచిన ప్రకాశం జిల్లా వాసి







**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 7**

అంతర్జాతీయ స్థాయిలో ప్రకాశం జిల్లా వాసి భారతదేశ ప్రతిష్టను మరింత ఇనుమడింప చేశారు ఇటీవల నేపాల్ దేశంలో జరిగిన స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొన్న ప్రకాశం జిల్లా వాసి జి శ్రీనివాసరావు మూడు బంగారపు పథకాలను సాధించి భారత దేశ ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయిలో మరింత పెంచారు నేపాల్ దేశంలోని ఫోక్రా నగరంలో అంతర్జాతీయ స్థాయిలో జరిగిన స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొన్న శ్రీనివాసరావు 100 మీటర్ల ఫ్రీ స్టైల్ విభాగంలో మరియు బ్రెస్ట్ స్ట్రోక్ 100 మీటర్ల విభాగం తోపాటు బటర్ ఫ్లై స్ట్రోక్ 50 మీటర్ల విభాగంలో ప్రథమ స్థాయిలో నిలచి మూడు బంగారపు పథకాలను కైవసం చేసుకున్నారు నేపాల్ దేశంలో జరిగిన కార్యక్రమంలో శ్రీనివాసరావుకు నేపాల్ ప్రభుత్వం మూడు బంగారు పథకాలు అందించి సత్కరించింది ఈ సందర్భంగా అంతర్జాతీయ స్విమ్మింగ్ పోటీల ద్వారా భారత ప్రతిష్టను మరింతగా పెంచిన శ్రీనివాసరావు పొదిలి పెన్ పవర్ రిపోర్టర్ తో తన అనుభవాలను పంచుకున్నారు ఆయన శనివారం నాడు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలోని గోగినేని వారి పాలెం గ్రామానికి చెందిన తాను చిన్నప్పటినుండి ఈత పట్ల మక్కువతో తమ గ్రామానికి సమీపంలో గల మూసి వాగు నుండి ఈత నేర్చుకోవడం ప్రారంభించామని చెప్పారు తనకు చిన్నప్పటినుండి ఉన్న ఈత సరదా నేడు అంతర్జాతీయ స్థాయిలో భారత ప్రతిష్టను పెంచేందుకు ఎంతగానో తోడ్పడిందని శ్రీనివాసరావు తన ఆనందాన్ని వ్యక్తం చేశారు స్వతహాగా పేదరికంలో పుట్టిన తాను నేపాల్ లో జరిగే అంతర్జాతీయ స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొనేందుకు ఆర్థిక ఇబ్బందులు పడాల్సి వచ్చింది అన్నారు పొదిలి పట్టణానికి చెందిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్ వద్దకు తాను వెళ్లానని, ఆయన స్పందించి తనకు 2000 రూపాయలు ఆర్థిక సాయం అందించాలని శ్రీనివాసరావు చెప్పారు గత ప్రభుత్వంలో కూడా స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, మంత్రి రోజాల వద్దకు వెళ్లడం జరిగిందన్నారు అయితే ప్రభుత్వం వద్ద నిధులు లేవని సమాధానమిచ్చారని శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు అయినప్పటికీ ఈత పట్ల ఉన్న మక్కువతో అంతర్జాతీయ స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొనడం జరిగిందన్నారు ప్రస్తుతం తాను పొట్టకూటి కోసం పొదిలిలోని పాఠశాలల్లో విద్యార్థులకు చేతి వ్రాత నేర్పిస్తున్నట్లు శ్రీనివాసరావు తెలిపారు తాను నేపాల్ లో జరిగిన అంతర్జాతీయ స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొని బంగారు పథకాలు సాధించడం పట్ల తన శ్రేయోభిలాషులు, మిత్రులు, తన బంధువైన నగేష్ లాంటి వారు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారని, ఆ సంఘటన తనకు ఎంతో సంతృప్తి నిస్తుందని శ్రీనివాసరావు చెప్పారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తన సామర్థ్యాన్ని, నైపుణ్యాన్ని గుర్తించి తన జీవనోపాధికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని శ్రీనివాసరావు కోరారు.

## వినాయక విగ్రహం పంపిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్





**దర్శి ,పెన్ పవర్ సెప్టెంబర్ 7**

పెద్దారవీడు మండలం దేవరాజు గట్టు వద్ద రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంపై స్పందించిన జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్. జరిగిన ఘటనపై ఆరా తీసి 11 మంది యువకులకు ఐన తీవ్ర గాయల పట్ల చలించిపోయిన ఎస్పీ దామోదర్. దీంతో పండుగను విరమించుకున్న గ్రామస్తులకు మరో విగ్రహం అందజేసి పండుగ వాతావరణం నింపిన ఎస్పీ. ఇదిలా ఉండగావినాయక చవితి పండుగను పురస్కరించుకొని శుక్రవారం దొనకొండ మండలం దేశరెడ్డి పల్లె గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్తలు వినాయక స్వామి విగ్రహాన్ని తీసుకొని వెళుతుండగా విగ్రహంలో ఉన్న ట్రాక్టర్ను ఎదురుగా లారీ ఢీకొట్టడంతో డాక్టర్లు ఉన్న సుమారు 11 మందికి గాయాలయ్యాయి తరలించారు విషయం తెలుసుకున్న దర్శి శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఈరోజు నరసరావుపేటలో వైద్యశాలకు వెళ్లి చికిత్స పొందుతున్న కార్యకర్తలను సందర్శించి పరామర్శించారు సూచించారు. అనంతరం వారికి మెరుగైన వైద్యం అందించాలంటే డాక్టర్లను సూచించారు.

## మట్టి వినాయక విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేసిన దామ మధుసూదన రావు



**కావలి : పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 07**

కావలి పట్టణంలోని 34 వ వార్డులో ఉన్న ఆపద్బాంధవ సేవ ట్రస్ట్ చైర్మన్ దామ మధుసూదన రావు ఆధ్వర్యంలో పట్టణంలోని కలుగోళమ్మ గుడి వద్ద దాదాపు 300 మందికి ఉచితంగా మట్టి వినాయకుని ప్రతిమలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మల్లిశెట్టి వెంకటేశ్వర్లు చేతులు మీదగా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మల్లిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలి అనే సంకల్పంతో వినాయక చవితి పండుగ సందర్బంగా మట్టితో తయారుచేసిన విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేసిన ఆపద్బాంధవ సేవ ట్రస్ట్ చైర్మన్ దామ మధుసూదన రావు ను అభినందించారు. ఈకార్యక్రమంలో సూరిశెట్టి రామకృష్ణ,పసుపులేటి నారాయణ, పువ్వాడి వెంకటేశ్వర్లు, టైం టు హెల్ప్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు





**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 7**

వినాయక చవితి పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు కోరారు శనివారం నాడు ఆయన మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల మండపాలను సందర్శించారు ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వినాయక చవితి పండుగను పునస్కరించుకొని ఎటువంటి అల్లర్లు, గొడవలకు పాల్పడిన, అటువంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు రాగద్వేషాలకు, పార్టీలకు అతీతంగా ప్రజలు ఐకమత్యంతో ఉంటూ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ వెంకటేశ్వర్లు సూచించారు అలాగే వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని కూడా ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్న ఊరుకునేది లేదని సీఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు పొదిలి సీఐ వెంకటేశ్వర్లు తోపాటు ఎస్ఐ వేమన కూడా పాల్గొన్నారు.

## కాపునాడు సేవాసమితి మండల కన్వీనర్ గా ప్రముఖ జ్యోతిష్యులు శానం రాజేష్ నియామకం.



**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 07**

గుడ్లూరు మండల కాపునాడు సేవాసమితి మండల కన్వీనర్ గా ప్రముఖ జ్యోతిష్యులు శానం రాజేష్ నియామకం శనివారం జరిగినది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు సేవాసమితి తరపున ఉమ్మడి ప్రకాశం జిల్లా గుడ్లూరు మండల కాపునాడు సేవాసమితి మండల కన్వీనర్ గా ప్రముఖ జ్యోతిష్యులు శానం రాజేష్ నియామకం జరిగినదన్నారు. కాపునాడు సేవాసమితి జాతీయ అధ్యక్షులు మల్లెల శివనాగేశ్వరరావు, జాతీయ ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాసులు ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా మండల కన్వీనర్ శానం రాజేష్ మాట్లాడుతూ కాపునాడు సేవాసమితి ఆధ్వర్యంలో తన పరిధిలో ఉన్న సమస్యల విషయంలో నిరంతరం పనిచేస్తానని ఈ సంధర్భంగా తెలియజేశారు.

## ప్రశాంతమైన వాతావరణంలో వినాయక చవితి పండుగను జరుపుకోండి- డిఎస్పి ఎం. వెంకటరమణ

**కావలి : పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 07**

వినాయక చవితి పండుగ సందర్భంగా కావలి పట్టణంలోని ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కావలి డిఎస్పి ఎం వెంకటరమణ తెలిపారు. అలాగే కావలి పట్టణంలో ఉన్న అన్ని కుల మతాలు,పార్టీలకు సంబంధించిన వ్యక్తులతో డిఎస్పీ కార్యాలయంలో శనివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి డిఎస్పి వెంకటరమణ మాట్లాడుతూ, వినాయక చవితి పండుగను అందరూ భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఏ విగ్రహం దగ్గర కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీజేలు, పెట్టకుండా ప్రశాంతమైన వాతావరణంలో వినాయక చవితి పండుగను ప్రతి ఒక్కరు జరుపుకోవాలని ఎక్కడ కూడా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా ఉండాలని అలాగే విగ్రహాలు నిర్వహిస్తున్న నిర్వాహకులు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



ఈ కార్యక్రమంలో ఒకటో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ యండి ఫిరోజ్ పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ఫలాలు అర్హులందరికీ దక్కాలి




**రాష్ట్ర మాదిగ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బిక్షాలు మాదిగ**


**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 7**

ఎం.ఆర్.పి.ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల పాటు సుదీర్ఘ పోరాటం చేసి ఎన్నో త్యాగాలు చేసిన ఫలితంగా సాధించిన ఏబిసిడి వర్గీకరణ పలాలు అర్హులందరికీ దక్కాలని రాష్ట్ర మాదిగ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బిక్షాలు మాదిగ కోరారు శనివారం నాడు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన మాదిగ టీచర్లకు సన్మాన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన భిక్షాల్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడం వల్ల మాదిగ కులస్తులు అన్ని విధాల ప్రయోజనం పొందినట్లు అయిందన్నారు మాదిగ ఉపాధ్యాయులు జాతి కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఈ కార్యక్రమానికి జిల్లా ఎం ఈ ఎఫ్ అధ్యక్షులు కే ఐజక్ మాదిగ అధ్యక్షత వహించారు కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు బి ఏసుదాస్ మాదిగ, జిల్లా ఎం ఈ ఎఫ్ కోశాధికారి జాలయ్య మాదిగ, దుడ్డు జయ, టి శేషయ్య, ఎమ్మార్పీఎస్, ఎం ఈ ఎఫ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాడ వాడల ఘనంగా వినాయక చవితి వేడుకలు







**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 7**

గిద్దలూరు పట్టణం 'పరిసర గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు శనివారంనాడు ఘనంగా భక్తి శ్రర్ధలతో ఘనంగా నిర్వహించారు శనివారం నిర్వాకులు ఆనందోత్సాహాలతో రంగులు చల్లుకుంటూ బాజా భజంత్రీలు వాయిద్యాల మధ్య ఉదయం గణనాధులు మండపాలు తరలి వెళ్లారు శనివారం మండపాలకు తరలివెళ్లిన గణపతులకు అర్చకులు అష్టోత్ర శతనామావాళి విధమైన పత్రితో పూజాది కార్యక్రమాలనిర్వహించి తీర్ధ ప్రసాదాలను భక్తులకు నొసంగారు ఈ వేడుకలు మూడు రోజుల పాటు వైభవంగా నిర్వహిస్తారు. పట్టణం లోని రేడియో భావి సెంటర్ లో ఏర్పాటు చేసిన నవ వస్త్ర గణపతి మండపం హైలెట్ గా ఉంది ఈ గణపతి విగ్రహాన్నీ ఈ ఏడాది ముంబాయి నుంచి తెప్పించి ప్రతిష్టించారు వేడుకలు వాడవాడలా వైభవంగా సాగుతున్నాయి భక్తులు మాండపాలకు చేరుకొని ఆయా స్వాముల సందర్శించి పూజలు నిర్వహిస్తున్నారు పాండు రంగారెడ్డి నగర్ 'యాల్లా వారి వీధి జీవిళ్ళ భావి గణపతి ఆలయం కసెట్టివారీ సెంటర్లోని గణపతి ఆలయంలో అట్లే వాడవాడలా మండపాల ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తున్నారు

## కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షునిగా చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి



**చీరాల, సెప్టెంబర్ 07,పెన్ పవర్**

కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షునిగా, చీరాల మా జీ శాసనసభ్యులు ఆమంచి కృష్ణమోహన్ నియమితుల య్యారు. ఈ మేరకు ఏఐసిసి జనరల్ సెక్రటరీ యం.పి. కె.సి. వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు.కాంగ్రెస్ పార్టీలో జడ్పి టిసిగాను, ఎంపీపీగాను, సమ ర్థవంతంగా పదవీ బాధ్యతలు నిర్వర్తించిన ఆమంచి, 2009 లో చీరాల నుండి కాంగ్రెస్ పార్టీ నుండే శాసన సభ్యునిగా ఎన్ని కయ్యారు. గతంలో కాంగ్రెస్ ఉ మ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షుని గా పని చేశారు.రాష్ట్ర విభజన అంశంపై, 2014లో కాంగ్రెస్ ను విబేదించి, స్వతంత్ర అభ్యర్థిగా చీరాల నుండి పోటీ చేసి, శాస నసభ్యునిగా గెలుపొంది,రాష్ట్ర వ్యాప్తంగా చరిత్ర సృష్టించారు. తొలుత టిడిపిలో చేరి, ఆ పార్టీ లో ఇమడలేక, 2019 ఎన్నికల సమయంలో, టిడిపి ని వీడి, వైసిపీలో చేరి చీరాల నుండి, పోటీ చేసి ఓటమి చెందారు. ఆ తర్వాత వైసిపీ పర్చూరు నియోజకవర్గం ఇంచార్జిగా పని చేశారు. 2024ఎన్నికల్లో వైసిపీ చీరాల నియోజకవర్గం సీటు నిరాకరించటంతో, కాంగ్రెస్ పార్టీ లో చేరి, చీరాల నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి, 40 వేల ఓట్లు సాధించి, తృతీ య స్థానంలో నిలిచారు. కాంగ్రె స్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షు నిగా, ఆమంచి ని నియమించ డం పట్ల, ఆయన అనుచరులు హర్షం వ్యక్తం చేశారు.

## నవ వస్త్రాగణపతిని దర్శించుకున్న ముత్తుముల






**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 7**

గిద్దలూరు రేడియో భావి సెంటర్ లోని నవ వస్త్ర గణపతి ని గిద్దలూరు శాసన సభ్యులు ముత్తు ముల ఆశోక్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈసందర్భంగా మండపం నిర్వాహకులు ఆశోక్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు పూజా నంతరం ఆశోక్ రెడ్డి కి స్వామి శేష వస్త్రం సమర్పించి వేదాసుశీస్సు అందజేసి తీర్ధ ప్రసాదాల నొసంగారు ఆయన వెంట తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వినాయకుడికి ప్రత్యేక పూజలు పాల్గొన్న ఎమ్మెల్యే





**కావలి : పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 07**

ఓ బొజ్జ గణపయ్య... నీ బంటు నేనయ్య అంటూ బుజ్జి గణపయ్యాల నుండి పెద్ద పెద్ద గణనాథుల వరకు కొలువు తీరారు. పల్లె ,పట్టణం, ఊరు, వాడ అని తేడా లేకుండా వీధి వీధిన మండపాలతో గజేంద్రుడు పూజలు అందుకుంటున్నాడు అంగరంగ వైభవంగా ధామ్ ధామ్ గా నవరాత్రి వేడుకలు అంబరాన్ని అంటే విధముగా సంబరాలు ప్రారంభమయ్యాయి ప్రధమ పూజలు అందుకునే ప్రాణయ నాధుడికి పోటా పోటీగా కళ్ళు చెదిరే మండపాలు మెరిమెట్లు గోలిపే విద్యుత్ దీపా కాంతుల నడుమ కొలువుదిరాయి ఆలయాలను తలపించే రీతిలో భారీ సేట్టింగ్లతో నైపుణ్యాలైన కళాకారులతో శ్రమించి మండపాలను చూడ చక్కని ఆధ్యాత్మికశోభ ఉట్టిపడేలా రూపొందించారు. కావలి పట్టణంలోని ఉదయగిరి బ్రిడ్జి సెంటర్లో జనసేన నాయకుడు సిద్దు,మరియు తెలుగుదేశం పార్టీ మాజీ సోమశిల ప్రాజెక్ట్ చైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాన్ని శనివారం సాయంత్రం కావలి శాసనసభ్యులు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు అనంతరం పూజ కార్యక్రమాలు నిర్వహించి కావలి పట్టణ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పోతుగంటి అలేఖ్య,మరియు శ్రీకాంత్ ఆర్యవైశ్య నాయకులు తిరువీధి ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు విగ్రహ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బెల్లంకొండ కళాశాలలో ఘనంగా వినాయక చవితి పండుగ వేడుకలు

**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 7**

పొదిలి మండలంలోని కంబాలపాడు గ్రామంలో గల బెల్లంకొండ కళాశాలలో శనివారం నాడు వినాయక చవితి పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి బెల్లంకొండ విద్యాసంస్థల అధినేతలు డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, బెల్లంకొండ విజయలక్ష్మి దంపతులు తోపాటు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ప్రత్యేక పూజలు జరిపారు.



# ఆదిదేవుడితో పాటు వ్యక్తిత్వవికాస గురువు కూడా వినాయకుడే

### నాదెండ్లలో వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్న ప్రత్తిపాటి





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 08:**

సర్వవిఘ్నాధిపతి అయిన వినాయకుడు ఆదిదేవుడితో పాటు యువతరానికి మంచి వ్యక్తిత్వ వికాస గురువు కూడా అన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తి పాటి పుల్లారావు. ఆయన ఆహార్యం నుంచి మహిమల వరకు ఒక్కొక్క అంశం ఒక్కొక్క ప్రత్యేకతను సంతరించుకున్నాయని తెలిపారు. తల్లిదండ్రులు, గురువుల పట్ల గౌరవ మర్యాదలు ఎలా ఉండాలో చెప్పడమే కాదు... శరీరబలం కన్నా బుద్ధిబలం గొప్పదని చాటిన అద్భుతమూర్తి వినాయకుడన్నారు. నాదెండ్ల మండల కేంద్రంలోని వినాయక స్వామి ఆలయంలో చవితి వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా శనివారం గణనాథుడి పూజల్లో స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు వేదాశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ఆవరణలో భక్తులకు ప్రసాద వితరణను ప్రత్తిపాటి ప్రారంభించారు. అనంతరం మాట్లాడిన ఆయన వినాయకుడి దర్శనం ఆనందదాయకం, ఆయనలోని ప్రతిపార్శ్వం ఒక వ్యక్తిత్వ వికాస పుస్తకం అన్నారు. మంచి సంతానంగా, మంచి విద్యార్థిగా, మంచి నాయకుడిగా, మంచి మనిషిగా ఉన్నతంగా ఎదగాలనే ప్రతిఒక్కరు అవన్నీ తప్పక తెలుసుకోవాలన్నారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి షేక్ కరిముల్లా. నాదెండ్ల సొసైటి మాజీ అధ్యక్షుడు నల్లమోతు హరిబాబు నాదెండ్ల గ్రామ టీడీపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడికి ఆరోగ్యభద్రతే కూటమి ప్రభుత్వం లక్ష్యం

### చిన్నారి చికిత్సకు సీఎం సహాయ నిధి చెక్కు అందించిన ప్రత్తిపాటి



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 08:**

రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి కూడా ఆరోగ్య భద్రతే లక్ష్యంగా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. రాష్ట్రంలోని ఏ ఒక్కరు ఆకలి అన్న మాట లేకుడా, ఆరోగ్య సమస్యలకు ఇబ్బంది పడకుం డా జీవితం సాగించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పమని స్పష్టం చేశారు. నాదెండ్ల మండలం తూబాడుకు చెందిన సయ్యద్ జిలానీ 6 నెలల కుమార్తెకు అత్యవసర చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన లక్షా 20 వేల రూపాయల చెక్కును శనివారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు వారికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన చిన్నారి వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కును బాధిత కుటుంబానికి అందజేసినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయనిధిని కూడా పూర్తిగా దుర్వినియోగం చేశారని, అవసరంలో ఉన్నవారికి సాయం చేయడానికి మాత్రం చేతులు రాని వైకాపా ప్రభుత్వంలో అక్రమార్కులకు కోట్లకుకోట్లు దోచిపెట్టారన్నారు. ఇప్పుడు అలాంటి పరిస్థితుల్లేవని, నిజంగా అవసరంలో ఉన్న ప్రతిఒక్కరికి ముఖ్యమంత్రి సహాయనిధిని నుంచి సహాయం లభిస్తుందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన తెదేపాతోనే సాధ్యమని పునరుద్ఘాటించారు. ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యంబారిన పడినవారు సహాయం కోసం సంబంధిత పత్రాలతో నేరుగా తనను సంప్రదించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి షేక్ కరిముల్లా.టీడీపి నాయకులు దగ్గుమల్లి సాంబ శివరావు. తుబాడు గ్రామ నాయకులు సలావుద్దీన్. బషీర్.తదితరులు ఉన్నారు.

# పండగ రోజు ప్రజాసేవలోనే

### అధినేత ఆరోగ్యం, ప్రజా సంక్షేమం కోసం వినాయకునికి ప్రత్యేక పూజలు

### పూజల అనంతరం తక్షణమే వరద ముంపు బాధితులకు సహాయక చర్యలు





**చీరాల, సెప్టెంబర్ 07,పెన్ పవర్:**

వినాయక చవితి పర్వదినాన కూడా ప్రజాసేవ లోనే, చీరాల నియోజకవర్గ శాసన సభ్యులు మద్దులూరి మాల కొండయ్య నిమగ్నమ య్యారు. కేతన కొండలోని ఆ ర్కే ఇంజనీరింగ్ కాలేజ్ ఆవర ణలో, కుమారుడు డాక్టర్ మ హేంద్ర నాథ్, కుటుంబ సభ్య లతో కలిసి, ప్రజా సంక్షేమం కోసం, టిడిపి అధినేత చంద్ర బాబు ఆరోగ్యం కోసం, చీరాల ఎమ్మెల్యే కొండయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.వయ స్సు ను, ఆరోగ్యాన్ని ఏ మాత్రం లెక్కచేయకుండా, ప్రజా సంక్షే మం కోసం, వరద ముంపు బా ధితులకు సేవలందించేందుకు, అహర్నిశలు శ్రమిస్తున్న పార్టీ అధినేత చంద్రబాబు ఆరోగ్యం బాగుండాలని, అలాగే వరద ముంపు నుండి ప్రజలు కోలుకొ ని, సుఖ శాంతులతో ఉండాల ని, వారు విఘ్నేశ్వరునికి ప్రత్యే క పూజలు నిర్వహించారు. పూజల అనంతరం జోరు వర్షం కురుస్తున్నా, ఏమాత్రం లెక్కచే యకుండా, ఏమాత్రం ఆలస్యం చేయకుండా, వర్షంలో తడు స్తూనే, అధికారులతో కలిసి, విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించారు. సహాయక చర్యలలో భాగం గా, ఆహారం, వాటర్ బాటిల్స్, ఇతర నిత్యావసరాలను పంపిణీ చేశారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com

# మాలకొండ ఆదాయం రూ. 6,01,831

**వలేటివారిపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 07**

అయ్యవారి పల్లి పంచాయతీ పరిధిలోని మాలకొండ లో వెలిసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారికి శనివారం భక్తుల నుండి వివిధ రూపాల ద్వారా రూ 6,01,831 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కేబి శ్రీనివాసరావు తెలిపారు. ఆలయ అర్చకులు గౌరి శంకర్, నృసింహ చార్యులు స్వామివారిని అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.


# గణేష్ నగర్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకలు





**పెద్ద దోర్నాల పెన్ పవర్ సెప్టెంబర్ 7**

పట్టణం 'మరియు మండలంలోని గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా శనివారం గణేష్ నగర్ లో ఘనంగా భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు బాజా భజంత్రీలు వాయిద్యాల మధ్య ఉదయం గణనాధులు మండపాలు తరలి వెళ్లారు మండపాలకు తరలివెళ్లిన గణపతులకు అర్చకులు నరసింహ సాయి అష్టోత్ర శతనామావాళి విధమైన పత్రితో పూజించి గణేష్ కమిటీ ఆధ్వర్యంలో కమ్మ నాయుడు అలియాస్ చిన్న పండు డి చెన్నారెడ్డి సాఫ్ట్వేర్ కంప్యూటర్స్ కార్యక్రమాల నిర్వహించి భక్తులకు తీర్ధ ప్రసాదాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ముదిరాజ్ పాలెంలో కొలువుదీరిన భారీ వినాయకుడు

## కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన ఎమ్మెల్యే దంపతులు










**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 7:**

వినాయకచవితి నవరాత్రులు సందర్భంగా కందుకూరు పట్టణంలోని ముదిరాజు పాలెం వద్ద భారీ గణనాధునుని ఏర్పాటు చేశారు. అంకమ్మ తల్లి దేవాలయం వద్ద నుండి ముదిరాజ్ పాలెం వరకు మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు. అంకమ్మ తల్లి ఆలయం వద్ద స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు దంపతులు గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరి కాయలు కొట్టారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ , పట్టణ టిడిపి నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, దామా మల్లేశ్వరరావు, ఉప్పుటూరి శ్రీనివాసరావు లు విఘ్నేశ్వరుడుని దర్శించుకున్నారు. అనంతరం ఊరేగింపుగా బయలుదేరిన గణనాధుడు ముదిరాజ్ పాలెం రామాలయం వద్ద నవరాత్రి పూజలకై కొలువుదీరారు. అధిక సంఖ్యలో స్థానిక మహిళలు, యువకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మత్స్యకార సంఘం అధ్యక్షులు కొంగల నాగరాజు, మత్స్యకార సంఘం సభ్యులు, విగ్రహ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## కందుకూరు గాయత్రీ జ్యూయలర్స్

# బంగారు షాపులో దొంగతనం








**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 7**

పట్టణంలోని పెద్ద బజారులో మహాత్మా గాంధీ విగ్రహం ఎదురు ఉన్న బంగారు షాపులో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. బంగారు షాపు తో పాటు ఇరుపక్కల ఉన్న రెండు కిరాణా షాపులు, ఒక బియ్యం షాపులో దొంగతనం చేశారు. కందుకూరు సిఐ వెంకటేశ్వరరావు పోలీస్ సిబ్బంది దొంగతనం జరిగినషాపులు వద్దకు వచ్చి వివరాలు సేకరించారు.పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.తాళాలు పగలగొట్టి లోనికి ప్రవేశించిన దొంగలు బంగారు షాపులోని సీసీ కెమెరాలు ధ్వంసం చేశారు. దొంగతనం జరిగిన ప్రదేశాలను ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరరావు డిఎస్పి శ్రీనివాసులు పరిశీలించి వివరాలను తెలుసుకున్నారు.

## వినాయక చవితి పండగ వేడుకల్లో పాల్గొన్న బొల్లా నరసింహారావు



**పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 07**

మండలంలోని కంబాలదిన్నె గ్రామం నందు శనివారం గడ్డమీద పాత బ్యాంకు దగ్గర వినాయక చవితి పండగ సందర్భంగా స్వామి విగ్రహాన్ని మండపంలో ఏర్పాటు చేయడం ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, లక్ష్మీ నరసాపురం యమ్.పి.టి.సి సభ్యుడు బొల్లా నరసింహారావు,పామూరు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న. ఈ కార్యక్రమంలో మాజీ యమ్. పి.టి.సి సభ్యుడు ఇర్రి కోటిరెడ్డి, పామూరు మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, కంబాలదిన్నె టిడిపి కోఆర్డినేటర్ గోళ్ళ వీరబాబు, చుంచు కొండయ్య, ఏలూరి నరసింహారావు పామూరు మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు రాయవరపు శ్రీకాంత్, ఓరుగంటి సుబ్బమ్మ ,ఉడతా కిషోర్ , చుంచు లక్ష్మీనరసింహం, గోళ్ళ వెంకట్రావు బత్తిన రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# తొలిరోజు పూజలందుకున్న గణనాధులు.

## ప్రత్యేక అలంకరణ, విద్యుత్ కాంతుల్లో గణేషుని మండపాలు.

**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 07**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం తొలిరోజు గణనాధులు విశేష పూజలందుకున్నారు. మండల కేంద్రంతో పాటు, మండల వ్యాప్తంగా వినాయక చవితి పండుగను ఊరువాడ అంతటా పిల్లలు, పెద్దలు, యువకులు సర్వాంగసుందరంగా ముస్తాబు చేసిన మండపాలలో కొలువుదీరిన విఘ్నేశ్వరుడికి అర్చకుల ద్వారా భక్తిశ్రద్ధలతో మొదటి పూజను ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి అంటేనే ఎంతో ఉత్సహంతో రెట్టించిన ఆనందంతో ఉండే యువకులు గణనాధునికి ప్రత్యేక మండపాలను ఏర్పాటుచేసి, వాటిని పూలు, పండ్లతో అలంకరించి జై భోలో గణేష్ మహరాజ్ కీ జై అంటూ నినాదాలు చేస్తూ గణనాధులను అందులో ప్రతిష్ట చేశారు. ఆయా ప్రాంతాలకు చెందిన భక్తులు వారు ఏర్పాటు చేసుకున్న గణేషుని వద్దకు నూతన వస్త్రాలు ధరించి, వినాయకునికి ఇష్టమైన ఫలహారాలను సమర్పించి, తమ కోర్కెలు స్వామికి తెలిపి, విఘ్నాలు తొలగి సంతోషంగా ఉండేలా చూడమని వేడుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## వరద బాధితుల సహాయార్థం ఆహార ప్యాకెట్ల తరలింపు




**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 7**

విజయవాడలోని వరద బాధితుల సహాయార్థం పొదిలి రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో శనివారం నాడు ఐదువేల ఆహార ప్యాకెట్లను ప్రత్యేక వాహనంలో తరలించారు ఈ కార్యక్రమంలో పొదిలి మండల తహసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డి, ఇన్చార్జి ఆర్ ఐ కె సుబ్బారావు, వి ఆర్ ఓ మురళి తో పాటు పలువురు సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## వరద బాధితుల సహాయార్థం

**లాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆహార పొట్లాలు తరలింపు**




**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 7**

విజయవాడలో నీ వరద బాధితులను ఆదుకునేందుకు లాల్ ఫౌండేషన్ సేవా సంస్థ ముందుకు వచ్చింది వరద బాధితులకు అందించేందుకు 500 ఆహార పొట్లాలను లాల్ ఫౌండేషన్ సంస్థ శనివారం నాడు ప్రత్యేక వాహనంలో విజయవాడకు తరలించారు ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రమేష్ బాబు, కే సుబ్బారావు, ముల్లా జిలాని, వి ఎస్ మాలిక్, లాల్ ఫౌండేషన్ ప్రతినిధులు ఆకిబ్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో ఈనెల 9న జాబ్ మేళా...



**పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 08:**

పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి, శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 9న నరసరరావుపేటలోని కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఎన్ఏసీ శిక్షణ కేంద్రం వద్ద జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సంజీవరావు ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ఆదేశాల మేరకు నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా జాబ్ మేళా ఏర్పాటు చేసినట్టు వివరించారు.

## పండుగపూట ఇంట్లో విషాదం

**స్నేహితుడి జన్మదిన వేడుకలు**

**వెళ్లి వస్తూ అనంత లోకాలకు**




**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబరు 7**

గిద్దలూరు పట్టణం కుమ్మరి అమం కట్ట సమీపంలో నివాసం ఉంటున్న అడ్డంకి సుదర్శన్ (25) తన స్నేహితుడి జన్మదిన వేడుకల కు తాటిచెర్ల మోటుకు వెళ్లి తిరిగి గిద్దలూరు వస్తుండగా మోటారు సైకిల్ అదుపుతప్పి క్రిందపడటం తో సుదర్శన్ అక్కడి కక్కడే మృతి చెందాడు ఈ సంఘన శుక్రవారంనాటి అర్ధరాత్రి చోటు చేసుకుంది దీంతో ఆకుటుంభంలో విషాదం చోటు చేసుకుంది సూదర్శనకు ఇటీవల నే వివాహం జరిగి 3 నెలల బాబు ఉన్నాడు బాలునికి ఇటీవలే నామకరణం చేసినట్లు తెలిసింది ఈ సంఘటన తో సుదర్శన్ తల్లి నాగలక్ష్మి భారీ దుఃఖ సాగరంలో మునిగి పోయారు సుదర్శన్ తండ్రి టీచరగా పనిచేస్తూ గత రెండేళ్ల క్రితం మరణించాడు దాంతో సూదర్శనకు కారుణ్య నియామకం క్రింద ఉద్యోగం కూడా వచ్చింది తెల్లవారితే వినాయక చవితి పండుగ జరుపు కోవాల్సి ఉండగా విషాదం చోటు చేసుకుంది తల్లి భార్య శోకసంద్రంలో మునిగి పోయారు వివరాల్లోకి వెళితే రాచర్ల మండలం ఎడవల్లి గ్రామ అడ్డ రోడ్ సమీపంలోని అమరావతి అనంతపురం జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనం అదుపుతప్పి సుదర్శన్ (25) మృతి చెందిన సంఘటన శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది . తాటిచెర్లలో స్నేహితుడి పుట్టినరోజుకి వెళ్లి తిరిగి ఇంటికి తిరిగి వెళుతున్న సమయయంలో సుదర్శన్ రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# జైజై గణేశా.. జైకొడతా గణేశా...

**నియోజకవర్గంలో కోలాహలంగా గణనాథుడు విగ్రహాలు.**

**పండుగ వాతావరణం గా పల్లెలు పట్టణాలు -గణేశుని విగ్రహాల వద్ద బారులు తీరిన భక్తులు**



యర్రగొంపాడలెం లోని విగ్రహం



పుల్లలచెరువు లోని విగ్రహం



త్రిపురాంతకం లోనిళగణేశుని విగ్రహం

**(పెన్ పవర్ ఆర్ సిఇన్ చార్జి యర్రగొండపాలెం సెప్టెంబర్ 7)**

వినాయక చవితి పర్వదినం సందర్బంగా నియోజకవర్గ పరిధిలో అన్నీ గ్రామాల్లో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాల్లో వినాయకుని ప్రతిమలు కొలువు దీరాయి. భారీ ఊరేగింపు నడుమ ప్రధాన సెంటర్ల నుండి విగ్రహాలను తరలించడంతో మండల కేంద్రాల్లో కోలాహలం నెలకొంది. ప్రధానంగా యర్రగొండపాలెం, త్రిపురాంతకం, దోర్నాల మండల కేంద్రాల్లో వినాయకుని భారీ విగ్రహాలను ఏర్పాటు చేసి 5రోజుల పాటు భజనలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయనున్నారు. తొలిరోజు శనివారం విశేష పూజలు నిర్వహించారు. స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. ఆయా పార్టీ కార్యాలయాల్లో వేడుకలు జరుపుకుని పురోహితులచే పూజలు జరిపించి అభివృద్ధికి విఘ్నాలను తొలగించి ఆదుకోవాలని బొజ్జ గణపయ్యను కోరారు. కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు అసౌకర్యం కలుగకుండా విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసారు. యర్రగొండపాలెం మండల కేంద్రంలో టీడీపీ, వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసి పూజలు చేయించారు. అన్నీ మండల కేంద్రాలు, గ్రామాల్లో భక్తులు, దాతల సహకారంతో విగ్రహాలను ఏర్పాటు చేసారు. విగ్రహ ఏర్పాటు సమయంలో పోలీస్ శాఖ అనుమతులు తప్పనిసరి కావడంతో ఈ మేరకు దరఖాస్తులు చేసుకున్నారు.ఉత్సవాల నిర్వహణపై సీఐ ప్రభాకర్ రావు మాట్లాడుతూ పోలీస్ శాఖ అనుమతులు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. అనుమతి లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేస్తే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరించారు.

**వరద బాధితులకు అండగా..**

## ఐఎంఏ గుంటూరు బ్రాంచ్....

**గుంటూరు, పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 08**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారి తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర వర్షాలు కురిసిన సంగతి తెలిసిందే. వారం రోజులపాటు కురిసిన వర్షాలు ప్రజలకు నీడ లేకుండా చేశాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో బుడమేరు పొంగి విజయవాడ వాసులను ముంచెత్తింది. ఇళ్లలోకి పెద్దఎత్తున నీరు చేరి దిక్కుతోచని స్థితికి చేరుకున్నారు. అయితే వారిని ఆదుకునేందుకు ఏపీ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. బుడమేరుకు పడిన గండ్లు పూడుస్తూ మరోసారి వరద ముంచెత్తకుండా ఏపీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. మరో పక్క బాధితులను ఆదుకునేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది. అందుకు అనుగుణంగా వరద బాధితులను ఆదుకునేందుకు ప్రజలు సైతం ముందుకు రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా ఇప్పటికే పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు, కంపెనీలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తమకు చేతనైనా సాయం చేస్తూ బాధితు కుటుంబాలను ఆదుకోవడంలో ఏపీ ప్రభుత్వానికి అండగా నిలుస్తున్నారు.

**ఐఎంఏ గుంటూరు సాయం..**

విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాలకు సాయం చేసేందుకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుంటూరు బ్రాంచ్ ముందుకొచ్చింది. వరదల కారణంగా ఇళ్లల్లో పేరుకుపోయిన బురద తొలగించేందుకు అవసరమైన 50మెషీన్లను ఏపీ అగ్నిమాపకశాఖకు అందించింది. ఇప్పటికే బురద తొలగింపు చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. అయితే యంత్రాల కొరతతో పనులు అనుకున్నంతమేర ముందుకు సాగడం లేదు. దీంతో అగ్నిమాపకశాఖకు తమవంతుగా 50యంత్రాలు అందించగా.. ఇప్పటికే రూ. 25లక్షల సాయం సైతం అందించింది. ఈ సందర్భంగా ఐఎంఏ ఏపీ అధ్యక్షుడు నంద కిషోర్ మాట్లాడుతూ.. "బుడమేరుకు ఊహించనంత వరద వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు మావంతు సాయం అందించేందుకు ముందుకొచ్చాం. ఇంతకు ముందు రూ. 25లక్షల ఆర్థికసాయం చేశాం. ఇప్పుడు బురద తొలగించేందుకు 50మెషీన్లు అందిస్తున్నాం. మెడికల్ క్యాంపులు సైతం నిర్వహిస్తున్నాం. వరద వల్ల ఎలాంటి అనారోగ్యాలు రాకుండా చర్యలు తీసుకుంటున్నాం. వరద బాధితులకు ఎలాంటి అనారోగ్యం అనిపించినా క్యాంపుల వద్దకు వచ్చిన ఉచిత వైద్యం పొందాలి" అని అన్నారు. మరోవైపు ప్రభుత్వం అడిగిన వెంటనే తమ వంతు సాయం అందించేందుకు వైద్యులు ముందుకొచ్చారని ఐఎంఏ గుంటూరు సెక్రటరీ బూసిరెడ్డి నరేంద్ర చెప్పారు. చిన్నచిన్న సందుల్లో ఉన్న ఇళ్ల వద్దకు అగ్నిమాపక యంత్రాలు వెళ్లలేకపోతున్నాయని ఆయన తెలిపారు. దీంతో బురద తొలగింపు పనులు ఆలస్యం అవుతున్నట్లు వెల్లడించారు. ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని, అందుకే తమ వంతుగా 50మెషీన్లు సేకరించి విజయవాడకు పంపిస్తున్నట్లు నరేంద్ర వెల్లడించారు. వరద ప్రభావం నుంచి విజయవాడ వాసులు త్వరగా బయటపడాలని కోరుకుంటున్నట్లు ఐఎంఏ గుంటూరు సెక్రటరీ నరేంద్ర ఆకాంక్షించారు.





## సీఎం సహాయ నిధికి ముస్లిం యూత్ సొసైటీ 25వేలు



**స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం పెన్ పవర్ సెప్టంబర్ 7**

విజయవాడ జలప్రళయంలో అభాగ్యులుగా మారిన వారిని ఆదుకునేందుకు పట్టణానికి చెందిన ముస్లీం యూత్ సోసైటి తన దాతృత్వం చాటుకుంది. ముస్లిం యూత్ సొసైటీ ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితుల సహాయార్థం విరాళాలు సేకరించి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ ముస్తాక్ అహ్మద్ కు డాక్టర్ షేక్. ఇస్మాయిల్ 25వేల రూపాయల నగదు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతు పృకృతి సృష్టించిన జల విలయతాండవంలో ఎందరో బలైపోయారని,కనీసం త్రాగునీరు,ఆహారం అందక అగచాట్లు పడ్డారని అటువంటి వారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని అన్నారు.ఈ సందర్భంగా ముస్లీం యూత్ సొసైటి అందించిన సహయార్దానికి సయ్యద్ ముస్తాక్ అహ్మద్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం యూత్ సొసైటీ సభ్యులు సయ్యద్ ముక్తియార్, షేక్ చోటు, షేక్ షరీఫ్, ముస్లిం సోదరులు షేక్ సత్తార్, షేక్ సుభాని, షేక్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## సాయంత్రం 6 గంటల్లోపే నిమజ్జనానికి అనుమతి

**సిఐ హజరత్తయ్య**

**సింగరాయకొండ పెన్ పవర్, సెప్టెంబర్ 7**

వినాయక చవితి ఉత్సవాలు ఈనెల 7 వతేది నుండి జరుగుతున్న సందర్భంగా వినాయక నిమజ్జనం కొరకు కనిగిరి, కందుకూరు, కొండేపి నియోజకవర్గం నుండి పాకల సముద్రం నకు వచ్చు భక్తులకు సింగరాయకొండ సిఐ హజరత్తయ్య పలు సూచనలు చేశారు. సాయంత్రం 6 గంటల తర్వాత పాకల సముద్రంలో వినాయక నిమజ్జనం నకు అనుమతి లేదు అని అన్నారు. భక్తులు ఆ సమయం గమనించి 6 గంటల లోపు నిమజ్జనం చేసుకునేటట్లు ఏర్పాటు చేసుకోగలరు అని తెలిపారు. నిమజ్జనం నకు పాకల వచ్చే భక్తులు నిమజ్జనం తర్వాత చెల్లెమ్మ గారి పట్టపాలెం నుండి వాహనాలను తీసుకొని రావాల్సిందిగా కోరుచున్నాము అని అన్నారు.పోలీసు వారు ట్రాఫిక్ సమస్య లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి ఉన్నారు అని, భక్తులు కూడా గమనించి ట్రాఫిక్ రూల్స్ పాటించవలసిందిగా కోరారు.పాకల సముద్రం వద్ద భక్తులకు అన్ని ఏర్పాట్లు పోలీసు వారు చేసి ఉన్నారు అని అన్నారు. వినాయక నిమజ్జనం చేయు భక్తులు తప్పనిసరిగా పై నిబంధనలు పాటించవలసిందిగా వారు కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మహేంద్ర పాల్గొన్నారు.



**విద్యార్థి కాలు ఆపరేషన్ కు అమ్మ ఫౌండేషన్**

## పదివేల రూపాయలు ఆర్థిక సహాయం

**జారిపడంతో విద్యార్థి కాలుకు అయిన ఫ్రాక్చర్.**

**ఆర్థిక ఇబ్బందులతో అల్లాడుతున్న తాటిచెర్ల గ్రామానికి చెందిన బోగోలు ఆంజనేయులు కుటుంబం.**

**విద్యార్థి కుటుంబానికి 10,000 ఆర్థిక సహాయం అందజేసిన అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్.**

**బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ కు అమ్మ ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు.**



**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 7**

స్కూలుకి వెళ్లి వస్తుండగా వర్షంలో జారిపడి కాలు ఫ్రాక్చర్ అయిన విద్యార్థి కి ఆపరేషన్ చేయించేందుకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నట్లుగా సమాచారం అందుకున్న అమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ బాధిత కుటుంబానికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు .కొమరోలు మండలం తాటిచెర్ల గ్రామానికి చెందిన బోగోలు ఆంజనేయులు, వెంకటరమణమ్మ కుమారుడు ఇటీవల స్కూలుకు వెళ్లి వస్తూ, వర్షంలో జారిపడ్డాడు. అతనిని గిద్దలూరు లోని డిజిఆర్ ఆసుపత్రికి తరలించగా అక్కడ పరీక్షించిన వైద్యులు విద్యార్థి కాలుకు ఫ్రాక్చర్ అయిందని, ఆపరేషన్ చేయవలసి ఉంటుందని తెలిపారు .అయితే పేదరికంతో అల్లాడుతున్న ఆంజనేయులు కుటుంబం ఆపరేషన్ చేయించేందుకు ఆర్థిక స్థోమత లేక మానసికంగా కృంగిపోయారు .సదరు సమాచారం తెలుసుకున్న అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, అమ్మ ఫౌండేషన్ సభ్యుల సహకారంతో పదివేల రూపాయలు సేకరించి శనివారం బోగోలు ఆంజనేయులు దంపతులకు అందజేశారు ఆ మేరకు ఆంజనేయులు కుటుంబ సభ్యులు అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వెంకటేశ్వర్లు యాదవ్ కు, సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు .ఆ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ కోశాధికారి సుధాకర్ యాదవ్ ,తాటిచెర్ల గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.


# గుండె లయ తప్పితే..?

బీపీ, షుగర్ లాంటి జీవనశైలి వ్యాధులు పెరుగుతుండడంతో గుండెపోటుతో పాటుగా ఈ ఆర్టియల్ ఫైబ్రిలేషన్ సమస్య కూడా పెరుగుతున్నది.

గుండెజబ్బులు అనగానే వెంటనే గుండెపోటు గుర్తుకొస్తుంది. కానీ గుండెపోటు సమస్య మాదిరిగానే గుండెజబ్బు కూడా ఉంటుంది. హృదయ స్పందనలో తేడాల వల్ల ఆర్టియల్ ఫైబ్రిలేషన్ అనే సమస్య ఇటీవల కాలంలో ఎక్కువైందన్నారు ఎస్టేర్ ప్రైమ్ ఆస్పత్రి ఇంటర్వేన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ రఘు. బీపీ, షుగర్ లాంటి జీవనశైలి వ్యాధులు పెరుగుతుండడంతో గుండెపోటుతో పాటుగా ఈ ఆర్టియల్ ఫైబ్రిలేషన్ సమస్య కూడా పెరుగుతున్నది. కాబట్టి దీనిపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని డాక్టర్ రఘు సూచించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్టియల్ ఫైబ్రిలేషన్ వ్యాధికి గల కారణాలు, నివారణోపాయాలను వివరించారు.

**ఆర్టియల్ ఫైబ్రిలేషన్ అంటే?**

గుండె సాధారణంగా నిమిషానికి 72 సార్లు కొట్టుకుంటుంది. ఈ హృదయ స్పందన ఒక క్రమపద్ధతిలో ఉండాలి. రెండు హార్ట్ బీట్ల మధ్య గ్యాప్ ఎక్కువైనా, తక్కువైనా హృదయ స్పందనలో తేడా వస్తుంది. దాంతో గుండె మరింత వేగంగా కూడా కొట్టుకోవచ్చు. ఇలా హృదయ స్పందనల్లో ఏర్పడే అపసవ్యతలనే ఆర్టియల్ ఫైబ్రిలేషన్ అంటారు. దీనివల్ల శరీరంలోని అవయవాలకు రక్తం సక్రమంగా సరఫరా కాదు. దాంతో రక్తం అంతా గుండె గదుల్లోనే పేరుకుపోతుంది. ఇలా నిల్వ కాబడిన రక్తాన్ని క్రమంగా గడ్డలుగా ఏర్పరుస్తుంది. ఈ రక్తం గడ్డలు గుండెకు మాత్రమే పరిమితం కాకుండా శరీరం అంతటా ప్రయాణిస్తాయి. ఇవి మెదడుకు సులువుగా వెళ్తాయి. అలా మెదడు రక్తనాళాల్లో ఈ గడ్డలు చేరినప్పుడు మెదడుకు రక్తసరఫరాలో అంతరాయం కలిగి బ్రెయిన్ స్ట్రోక్ వస్తుంది. పక్షవాతం రావడానికి 40 నుంచి 50 శాతం ఏట్రియల్ ఫిబ్రిలేషనే కారణం.



**ఎలా కనుక్కోవడం?**

ఆర్టియల్ ఫైబ్రిలేషన్ వల్ల హృదయ స్పందనల్లో వచ్చే హెచ్చుతగ్గులు స్థిరంగా ఉండవు. ఒక్కసారిగా తేడాలు వచ్చి, మళ్లీ మామూలవ్వొచ్చు. అందువల్ల ఈ సమస్యను ఈసీజీ ద్వారా తెలుసుకోవడం కూడా కొన్నిసార్లు కష్టం అవుతుంది. వైద్య సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన తరువాత హృదయ స్పందనల రేటును రికార్డు చేయడానికి అనేక రకాల డివైస్‌లు వచ్చాయి. యాపిల్ వాచ్‌లు, ప్రత్యేకమైన సాంకేతికత ద్వారా రూపొందించిన దుస్తుల ద్వారా కూడా వీటిని రికార్డు చేయవచ్చు. ఇంప్లాంటబుల్ లూప్ రికార్డర్ ద్వారా ఒక మైక్రోచిప్‌ని చర్మంలో అమర్చి, ఆర్టియల్ ఫైబ్రిలేషన్‌ను కనుక్కోవచ్చు. అయితే బీపీ, షుగర్ లాంటి వ్యాధులున్నవాళ్లు, అప్పటికే గుండెపోటు రావడం, గుండె పంపింగ్ సామర్థ్యం తక్కువగా ఉన్నవాళ్లు, ర్యుమాటిక్ హార్ట్ డిసీజ్ ఉన్నవాళ్లు, ఒకసారి స్ట్రోక్ వచ్చిన వాళ్లు ఈ పరీక్షల ద్వారా ఆర్టియల్ ఫైబ్రిలేషన్ సమస్య ఉందో లేదో చెక్ చేయించుకోవాలి. ఈ సమస్య ఉన్నవాళ్లలో గుండెదడ, ఆయాసం ఉంటాయి. ఎప్పుడూ నీరసంగా ఉంటుంటారు. కానీ పెద్దవాళ్లయితే వయసు వల్ల వచ్చిన నీరసం అని సరిపెట్టుకుంటుంటారు. కానీ అశ్రద్ధ చేయకూడదు. షుగర్ ఉండి, ఇలాంటి లక్షణాలుంటే ఏమాత్రం ఆలస్యం చేయకుండా డాక్టర్‌ను సంప్రదించాలన్నారు.

**ఎందుకిలా?**

సాధారణంగా వయసు పెరిగినాకొద్దీ శరీరంలోని అవయవాల్లో తేడాలు వస్తాయి. వాటి పనితీరు మందగిస్తుంది. అలా గుండె కొట్టుకోవడంలో కూడా సమస్యలు ఉత్పన్నమవుతాయి. దీనికి తోడు ఆధునిక జీవనశైలి వల్ల ముంచుకొచ్చిన అధిక రక్తపోటు, మధుమేహ వ్యాధులు ఉన్నవాళ్లలో కూడా ఈ ఆర్టియల్ ఫైబ్రిలేషన్ సమస్య వచ్చే అవకాశం ఎక్కువ. అంతేకాదు, ర్యుమాటిక్ హార్ట్ డిసీజ్ వల్ల కూడా గుండె కొట్టుకోవడంలో తేడాలు వస్తాయి.

**పరిష్కారం ఎలా.?**

మందుల ద్వారా గుండె గదుల్లో రక్తం గడ్డ కట్టకుండా చేయవచ్చు. నోటి ద్వారా తీసుకునే యాంటీ కోయాగ్యులెంట్ మందులు 65 నుంచి 70 శాతం స్ట్రోక్ రిస్క్ రాకుండా నివారిస్తాయి. అయితే వీటి వల్ల రక్తస్రావం అయ్యేందుకు ఆస్కారం ఉంటుంది. అందువల్ల ఇప్పుడు కొత్త మందులు వచ్చాయి. నావల్ యాంటి కోయాగ్యులెంట్స్ అనే ఈ మందులు మరింత సమర్థవంతంగా పనిచేస్తాయి. రక్తస్రావం అయ్యే అవకాశం చాలా తక్కువ. ఈ సమస్య ఉన్నప్పటికీ మంచి చికిత్సలున్నాయి. కాబట్టి అవగాహన పెంచుకుని, సకాలంలో డాక్టర్‌ను సంప్రదించాలని డాక్టర్ రఘు సూచించారు.

# బరువు దించే.. బేరియాట్రిక్ కాలం మారుతున్నది...

విధానాలు, ఆహారపు అలవాట్లు మారుతున్నాయి. దాదాపు అన్ని పనులూ టెక్నాలజీ సాయంతోనే జరిగిపోతున్నాయి. దీంతో శారీరక శ్రమ తగ్గిపోయింది. ఈ ధోరణి ఊబకాయానికి దారితీస్తున్నది. బరువు పెరిగేకొద్దీ జీవితం బరువుగా మారిపోతుంది. అయినా, నిర్లక్ష్యం చేస్తే తీవ్ర అనారోగ్య సమస్యలు రావచ్చు. ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదమూ ఉంది. బేరియాట్రిక్ సర్జరీలాంటి విధానాలతో ఊబకాయ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు.

**ఎవరికి చేయవచ్చు?**


బేరియాట్రిక్ సర్జరీ.. బరువును నియంత్రించే శస్త్రచికిత్స. ఇది 'బ్యారోస్' (బరువు) అనే పదం నుంచి వచ్చింది. అయితే, ఈ సర్జరీకి కొన్ని మార్గదర్శకాలు ఉన్నాయి. 40 బీఎంఐ (బాడీ మాస్ ఇండెక్స్)కంటే ఎక్కువ బరువు ఉన్నా.. లేదా 35 బీఎంఐ కంటే ఎక్కువ ఉండి.. మధుమేహం, అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, ఊపిరితిత్తులపై ఒత్తిడి (అబ్‌స్ట్రక్టివ్ స్లీప్ ఆప్నియా) తదితర సమస్యలతో బాధపడుతున్నా.. బేరియాట్రిక్ సర్జరీ చేయాలని ఓ నియమం. గత ఏడాది ఈ మార్గదర్శకాలకు కొన్ని మార్పులు చేశారు. ఆ ప్రకారం.. బీఎంఐ 35 కంటే ఎక్కువగా ఉన్నా.. బీఎంఐ 30 కంటే ఎక్కువ ఉండి వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నా.. బేరియాట్రిక్ సర్జరీ చేయవచ్చు. భారతీయుల విషయానికొస్తే.. బీఎంఐ 27 కంటే ఎక్కువ ఉంటూ.. ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉన్నప్పుడు నిరభ్యంతరంగా ఈ సర్జరీకి వెళ్లవచ్చు.

**బీఎంఐ ప్రకారం..** ఒక వ్యక్తి బరువు (కిలోలలో)ను ఎత్తు (మీటర్ స్కేర్‌లలో)తో భాగిస్తే వచ్చే ఫలాన్నే సదరు వ్యక్తి బీఎంఐగా పరిగణిస్తారు. సాధారణ వ్యక్తుల బీఎంఐ 18–27 మధ్య ఉండాలి. అదే,18 కంటే తక్కువ ఉంటే పోషకాల లోపంతో బాధపడుతున్నట్టు. బీఎంఐ 27.5 కంటే ఎక్కువైతే ఊబకాయంగా పరిగణించవచ్చు.బీఎంఐ 35 కంటే ఎక్కువైతే.. మార్బిడ్ ఒబేసిటీ. ప్రాణాంతక ఊబకాయంగా భావించాలి. బీఎంఐ 50 కంటే ఎక్కువైతే.. 'సూపర్ ఒబేసిటీ'గా పరిగణిస్తారు. ఇది చాలా ప్రమాదకర స్థాయి. శరీరం రోగాల పుట్టగా మారిపోవచ్చు.

**జాగ్రత్తలు :** బీఎంఐ 25 స్థాయిలో ఉన్నప్పుడే అప్రమత్తమైతే మంచిది. ఆరోగ్యకరమైన ఆహార విధానాన్ని కొనసాగించాలి. చెడు కొవ్వులకు, ప్రాసెస్ చేసిన ఆహారానికి దూరంగా ఉండాలి.రోజూ అరగంట అయినా వ్యాయామం చేయాలి. ఒత్తిడి పెంచుకోకూడదు. మూడుపదుల తర్వాత తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలి. బరువు పెరగడం వల్ల.. షుగర్ స్థాయి పెరుగుతుంది. ఊపిరితిత్తులపై ఒత్తిడి పెరుగుతుంది. ఫలితంగా శ్వాస సమస్య ఏర్పడుతుంది. సీ–పాప్ యంత్రాలు వాడాల్సిన పరిస్థితి ఉత్పన్నం అవుతుంది.

**కీళ్లనొప్పులు వస్తాయి...**

మహిళల్లో సంతానలేమి (ఇన్‌ఫెర్టిలిటీ) సమస్య వస్తుంది. ఫ్యాటీలివర్ ఏర్పడి.. సిరోసిస్‌కు దారితీసే ప్రమాదం ఉంది.



**నిర్ధారణ పద్ధతులు :** ఒక వ్యక్తి అధిక బరువు లేదా ఊబకాయంతో బాధపడుతున్న విషయాన్ని శాస్త్రీయంగా గుర్తించేందుకు రెండు పద్ధతులు ఉన్నాయి. మొదటిది.. అందరికీ తెలిసిన బీఎంఐ. రెండోది.. వెయిస్ట్ హిప్ రేషియో (నడుము/తుంటి నిష్పత్తి). ఈ నిష్పత్తి మహిళల్లో 0.8 కంటే తక్కువ ఉండాలి. పురుషుల్లో 1 కంటే తక్కువ ఉండాలి. అనంతరం రక్తపరీక్షలు, ఊపిరితిత్తులు, గుండె పరీక్షల ద్వారా ఏ అవయవంపై ఎంత ఒత్తిడి పడుతుందో తెలుసుకోవచ్చు.

**చికిత్సా విధానాలు :** అధిక బరువుకు రెండురకాల ఆధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఒకటి సర్జికల్ పద్ధతి. దీన్నే బేరియాట్రిక్ సర్జరీ అంటారు. రెండోది.. ఎండోస్కోపిక్ పద్ధతి. బేరియాట్రిక్ పద్ధతిలో న్యూరో హార్మోనల్ సైకిల్‌ను నియంత్రించడంతో పాటు శరీరంలోని ఇన్సులిన్ రెసిస్టెన్స్‌ను తగ్గించి, ఇన్సులిన్ ఊటను బాగా పెంచుతారు. ఫలితంగా జీవక్రియ వేగవంతమై, కొవ్వు కరిగిపోతుంది. బేరియాట్రిక్ సర్జరీకి పెద్దగా సమయం పట్టదు. మొత్తం శస్త్రచికిత్స గంటన్నర నుంచి రెండు గంటల్లో పూర్తవుతుంది. రోగిని నాలుగు రోజుల్లో డిశ్చార్జ్ చేయవచ్చు. శస్త్ర చికిత్స జరిగిన 10 రోజుల తరువాత రోగులు సాధారణ జీవనాన్ని గడపవచ్చు.

**ఎండోస్కోపిక్ పద్ధతి :** ఇది కూడా సురక్షితమైన విధానమే. కాకపోతే, 27–30 బీఎంఐ ఉన్నవారికే ఎండోస్కోపీ ద్వారా చికిత్స చేస్తారు. ఇందులో మళ్లీ రెండురకాలు. ఇంట్రాగ్యాస్ట్రిక్ బెలూన్

ఈ పద్ధతిలో రోగి పొట్టలోకి సైలైన్ నింపిన సిలికాన్ బెలూన్ పంపుతారు. దాదాపు ఆరు నెలల తర్వాత.. దాన్ని ఎండోస్కోపీ పద్ధతిలో తొలగిస్తారు. రోగి ఆరోగ్య పరిస్థితిని బట్టి ఆ తర్వాత మరో బెలూన్ పంపాలా లేదా అనేది నిర్ణయిస్తారు.

**బేరియాట్రిక్ సర్జరీతో ఉపయోగాలు**

70–80 శాతం అదనపు బరువు తగ్గిపోతుంది.
80–90 శాతం టైప్–2 డయాబెటిస్ నియంత్రణలోకి వస్తుంది.
70–80శాతం అధిక రక్తపోటు అదుపులోకి వచ్చేస్తుంది.
ఊపిరితిత్తులపై ఒత్తిడి తగ్గిపోతుంది. ఇక, సీ–పాప్ అవసరం ఉండదు.
మహిళల్లో సంతానలేమి సమస్య తీరిపోతుంది.అవయవ మార్పిడి అవసరమైన రోగులకు తగిన అవయవాలు లభిస్తాయి. ఎందుకంటే, అధిక బరువు సమస్య ఉన్న వారికి.. వారి పరిమాణానికి సరిపడా అవయవాలు లభించడం కష్టం.

**ఎండోస్లీవ్ :** ఎండోస్కోపిక్ స్లీవ్ గ్యాస్ట్రోప్లాస్టీ.. పద్ధతిలో రోగి పొట్ట సైజును తగ్గిస్తారు. దీంతో, ఇట్టే పొట్ట నిండిపోతుంది. తక్కువ ఆహారం తీసుకుంటారు. ఈ రెండు పద్ధతుల్లోనూ ఇన్‌పేషెంట్‌గా ఉండాల్సిన అవసరం రాదు. దాదాపుగా అదే రోజు డిశ్చార్జ్ చేస్తారు. తొలుత కొంత అసౌకర్యంగా అనిపించినా.. వెంటనే సర్దు కుంటుంది. ఈ విధానాల్లో తీవ్ర దుష్ఫలితాలు ఉండవు. అన్నిటికీ మించి ఊబకాయం వల్ల వచ్చే ప్రాణాపాయం తప్పుతుంది.

# తమలపాకుతో చాలా లాభాలు

**తమలపాకు ఆరోగ్యానికి మంచిది. ఇందులో కాల్షియం, ఫోలిక్ యాసిడ్, విటమిన్ ఎ, సి పుష్కలంగా ఉంటాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలోనూ సాయపడుతుంది. తమలపాకు తింటే మరెన్నో ఉపయోగాలు..**



ప్రతి రోజు 7 తమలపాకులను ఉప్పుతో కలిపి ముద్దగా నూరి వేడినీళ్లతో తీసుకుంటే బోద వ్యాధితో బాధపడుతున్న వారికి చక్కని ఫలితం కనిపిస్తుంది. తమలపాకు రసాన్ని రెండు కళ్లలోనూ చుక్కలుగా వేస్తే రేచీకటి సమస్య క్రమంగా తగ్గుతుంది. తమలపాకు రసాన్ని టీ స్పూన్ మోతాదులో తీసుకుంటే గుండె పనితీరు మెరుగుపడుతుంది. ఎక్కువగా కూర్చొని పనిచేసేవారికి సాధారణంగా ఎదురయ్యే సమస్య వెన్నునొప్పి. వేడిగా ఉండే తమలపాకు రసాన్ని కొబ్బరినూనెతో కలిపి బాగా మిక్స్ చేసి, వెన్నుకు మర్దన చేయడం వల్ల తక్షణ ఉపశమనం కలుగుతుంది. శ్వాస సంబంధిత సమస్యతో బాధపడేవారు ఆవనూనెను గోరువెచ్చగా చేయాలి. దీనిలో తమలపాకును నానబెట్టి ఈ మిశ్రమాన్ని ఛాతి మీద రాస్తే ఉపశమనం దొరుకుతుంది.రోజూ ఒక తమలపాకును తింటే మలబద్ధకం సమస్య తగ్గిపోతుంది. దెబ్బలు తగిలినప్పుడు వాపు, రక్తం గడ్డ కట్టడం లాంటివి జరిగినప్పుడు తమలపాకును వేడి చేసి వాపు లేదా రక్తం గడ్డ కట్టిన ప్రాంతంలో కట్టులాగా కడితే వెంటనే ఉపశమనం కలుగుతుంది.భోజనం తర్వాత తమలపాకు తింటే నోరు శుభ్రమవుతుంది. ఇది జీర్ణక్రియకు బాగా తోడ్పడుతుంది. కానీ ఈ ఆకును అధికంగా తీసుకుంటే అనర్థాలు ఎదురవుతాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పాన్, ఇతర ఏ రూపంలో అయినా రోజుకు ఒక ఆకును మించి తీసుకోవద్దని చెబుతున్నారు.చుండ్రు సమస్యతో బాధపడుతున్నవారు తమలపాకులను ముద్దగా చేసి తలకు పట్టించాలి. గంటసేపు ఆగి తలస్నానం చేస్తే చుండ్రు సమస్య తగ్గుతుంది. ఇలా చుండ్రు సమస్య తగ్గేవరకు వారానికి రెండుసార్లు చొప్పున చేయవచ్చు.

# చలికాలంలో పిల్లల ఆరోగ్యాన్ని కాపాడండిలా..!

చలికాలం వచ్చిందంటే చాలు.. పెద్దలకే కాదు.. పిల్లలకూ శ్వాస కోశ సమస్యలు ఎదురవుతుంటాయి. దగ్గు, జలుబు, జ్వరం తదితర అనారోగ్య సమస్యలు పెద్దల కన్నా పిల్లల్నే ఎక్కువగా ఇబ్బందులకు గురిచేస్తాయి. ఈ క్రమంలో పిల్లల ఆరోగ్యాన్ని కాపాడడం చాలా అవసరం. కింద సూచించిన పలు సలహాలను పాటిస్తే చలికాలంలో పిల్లల్ని ఇన్‌ఫెక్షన్లు, శ్వాసకోశ సమస్యల బారి నుంచి కాపాడవచ్చు. మరి ఆ సలహాలు, సూచనలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందామా..! చలికాలంలో పిల్లలు పొద్దున్నే నిద్ర లేవడానికి బద్ధకిస్తుంటారు. ఈ సమస్య లేకుండా చేయాలంటే.. పిల్లల్ని రాత్రిపూట త్వరగా పడుకోబెట్టాలి. అలాగే తేలిగ్గా జీర్ణమయ్యే ఆహారాలను రాత్రి పూట ఇవ్వాలి. దీంతోపాటు పాలను కూడా తాగించాలి. దీంతో చక్కగా నిద్ర పడుతుంది. ఉదయాన్నే ఉత్సాహంగా నిద్ర లేస్తారు. చలికాలంలో రాత్రి లేదా పగలు ఎప్పుడైనా సరే పిల్లలు బయటకు వెళ్తుంటే ఉన్ని దుస్తులు వేయాలి. ఈ కాలంలో ఐస్‌క్రీములు, కూల్ డ్రింక్‌లు వంటివి కొనివ్వడం మానేయాలి. పిల్లల తలను కప్పి ఉంచేలా స్వెటర్, మంకీ క్యాప్‌లను ధరింపజేయాలి. చలికి పాదాలు పగలకుండా ఉండేందుకు సాక్సులు, షూ ధరింపజేయాలి. చేతులకు గ్లోవ్స్ వేయాలి.







# అన్ని ఫ్లూ జ్వరాలకీ ఒకే వ్యాక్సిన్!



జలుబు, దగ్గులతో అతలాకుతలం చేసేది ఫ్లూ. ఇప్పటికే కొన్ని రకాల ఫ్లూ వైరస్‌లకి వ్యాక్సిన్లు ఉన్నాయి. కాని కొన్ని రకాల వైరస్‌ల వల్ల కలిగే ఫ్లూని ఏమీ చేయలేకపోతున్నాం. అయితే ఇప్పుడు అన్ని రకాల ఫ్లూ వైరస్‌లనూ నియంత్రించడానికి ఒకే వ్యాక్సిన్‌ను రూపొందించడానికి కసరత్తు జరుగుతోంది. జలుబుకు మందులు వాడితే వారంరోజుల్లో వాడకపోతే ఏడు రోజుల్లో తగ్గుతుందని ఓ మాట ఉండనే ఉంది. అంటే జలుబును నియంత్రించే సరైన చికిత్స లేదని అర్థం. జలుబు కొన్ని వేల రకాల వైరస్‌లలో ఏదో ఒకదానివల్ల కలుగుతుంది. ఇవన్నీ ఫ్లూ వైరస్‌లే. అందుకే ఇన్ని రకాల వైరస్‌లకు వ్యాక్సిన్లు తయారుచేయడం కష్టమైంది. కాని ఇప్పుడు అన్నిటికీ కలిపి ఒకే వ్యాక్సిన్‌ను తీసుకొచ్చే పనిలో ఉన్నారు పరిశోధకులు. ఫ్లూ వైరస్‌ల ఉపరితలం మీద హీమాగ్లుటినిన్ అనే ప్రొటీన్ ఉంటుంది. హోస్ట్ కణాలపై దాడి చేయడానికి ఇదే మార్గదర్శనం చేస్తుంది. ఈ ప్రొటీన్ వల్లనే వైరస్ మనల్ని ఇన్‌ఫెక్ట్ చేస్తుంది. ఈ హీమాగ్లుటినిన్‌లో తల (హెడ్), తోక (స్టాక్) అనే రెండు భాగాలుంటాయి. వీటిలో తల భాగం అన్ని వైరస్‌లలో ఒకేలా ఉండదు. కాని స్టాక్ మాత్రం దాదాపుగా ఒకేలా ఉంటుంది. అందువల్ల హీమాగ్లుటినిన్ స్టాక్‌ను టార్గెట్ చేస్తూ వ్యాక్సిన్‌ను తయారుచేయవచ్చని భావిస్తున్నారు సైంటిస్టులు. ఇందుకోసం కైమెరిక్ హీమాగ్లుటినిన్ అనే ప్రొటీన్ రకంపై పరిశోధనలు కొనసాగిస్తున్నారు.

ఈ పరిశోధనలు విజయవంతం అయితే యూనివర్సల్ ఇన్‌ఫ్లుయెంజా వ్యాక్సిన్ రాక ఎంతో దూరంలో ఉండదంటున్నారు ప్రొఫెసర్ ఫ్లోరియన్ క్రామర్.

# ఆ కేసులో జైలుకు వెళ్తాడనే భయంతోనే ఇంగ్లండ్ చెక్కేశాడు.. బంగ్లా ఆల్ రౌండర్‌పై ట్రోల్స్



టెస్ట్ సిరీస్‌లో పాకిస్థాన్‌ను ఓడించిన తర్వాత బంగ్లాదేశ్ ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసం తారాస్థాయికి చేరుకుంది. బంగ్లాదేశ్ కెప్టెన్ నజ్ముల్ హసన్ శాంటో కూడా ఏ జట్టునైనా ఓడించగల సత్తా ఉందని చెప్పుకొచ్చాడు. సెప్టెంబరు 19 నుంచి భారత్‌తో జరగనున్న టెస్టు సిరీస్‌ను ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశాడు.ఆ కేసులో జైలుకు వెళ్తాడనే భయంతోనే ఇంగ్లండ్ చెక్కేశాడు.. బంగ్లా ఆల్ రౌండర్‌పై ట్రోల్స్ఇటీవలే పాకిస్థాన్‌పై బంగ్లాదేశ్ జట్టు చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. టెస్టు సిరీస్‌లో తొలిసారి పాకిస్థాన్‌ను ఓడించింది. బంగ్లాదేశ్ ఈ చారిత్రాత్మక ఫీట్‌లో షకీబ్ అల్ హసన్ కీలక సహకారం అందించాడు. అయితే రెండో టెస్టుకు ముందు అతడు జట్టు నుంచి తప్పుకునే ప్రమాదం ఏర్పడింది. బంగ్లాదేశ్‌లో అతనిపై హత్య కేసు నమోదు కావడమే దీనికి కారణం. అయితే, అతని ప్రాముఖ్యతను పరిగణనలోకి తీసుకుని, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు సిరీస్ తర్వాత చర్యలు తీసుకోవాలని చెప్పుకొచ్చింది. ఇప్పుడు సిరీస్ ముగియడంతో షకీబ్ తిరిగి తన దేశానికి వెళ్లకుండా ఇంగ్లండ్ వెళ్లాడు. హత్యకేసులో జైలుకు వెళ్తానన్న భయంతోనే ఇంగ్లండ్‌కు పారిపోయారా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.పాకిస్థాన్‌ను ఓడించిన బంగ్లాదేశ్ జట్టు సంబరాల్లో బిజీగా ఉంది. అయితే, షకీబ్ అల్ హసన్ ఇంగ్లాండ్‌కు బయలుదేరాడు. అక్కడ ఇంగ్లాండ్ కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటాడు. ఆ తర్వాత టెస్టు సిరీస్‌కు ముందు నేరుగా భారత్‌లో బంగ్లాదేశ్ జట్టుతో చేరనున్నాడు. షకీబ్‌పై బంగ్లాదేశ్‌లో పెండింగ్‌లో ఉన్న హత్య కేసులో జైలుకు వెళతాడనే భయంతో ఇంగ్లాండ్‌కు వెళ్లడంలో ఎలాంటి అర్థం లేదని తెలుస్తోంది. భారత్‌తో జరిగే కీలక సిరీస్‌కు ముందు అతను తీవ్రంగా ప్రాక్టీస్ చేయాలనుకుంటున్నాడు.
టెస్ట్ సిరీస్‌లో పాకిస్థాన్‌ను ఓడించిన తర్వాత బంగ్లాదేశ్ ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసం తారాస్థాయికి చేరుకుంది. బంగ్లాదేశ్ కెప్టెన్ నజ్ముల్ హసన్ శాంటో కూడా ఏ జట్టునైనా ఓడించగల సత్తా ఉందని చెప్పుకొచ్చాడు. సెప్టెంబరు 19 నుంచి భారత్‌తో జరగనున్న టెస్టు సిరీస్‌ను ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశాడు. పాకిస్థాన్ లాగానే ఈ సిరీస్‌లో షకీబ్‌కు కూడా అనుభవం అవసరమని, అది అతనికి కూడా తెలుసు. బహుశా అందుకే అతను విశ్రాంతి తీసుకోకుండా ఇంగ్లాండ్‌లో ప్రాక్టీస్ చేయాలని నిర్ణయించుకున్నాడు అని తెలిపాడు.జూన్ 30లోగా ఈ పని చేయకపోతే క్లెయిమ్ చేసుకోలేరుహత్య కేసుపై కెప్టెన్ శాంటో ఏమన్నారు?షకీబ్ అల్ హసన్ హత్య కేసుకు సంబంధించి బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు బంగ్లాదేశ్ కెప్టెన్ శాంటో తన అభిప్రాయాన్ని వెల్లడించారు. షకీబ్ కేసు ప్రత్యేక అంశం అని ఆయన అన్నారు. జట్టులోని ప్రతి ఆటగాడు తనతో ఉన్నాడని శాంటో తెలిపాడు. షకీబ్ గురించి శాంటో మాట్లాడుతూ.. ఈ గేమ్‌పై తనకు చాలా మక్కువ ఉందన్నారు. అతను ఎప్పుడూ జట్టు గురించే ఆలోచిస్తాడు. ఈ విషయంపై చీఫ్ అడ్వైజర్ ఆటగాళ్లతో మాట్లాడితే.. అందరూ షకీబ్‌కు మద్దతిస్తారంటూ చెప్పుకొచ్చాడు.

# భారత్ చేరిన వెంటనే న్యూజిలాండ్ బిగ్ స్కెచ్.. బ్యాటింగ్ కోచ్‌గా మనోడినే దింపారుగా





న్యూజిలాండ్ క్రికెట్ జట్టు ప్రస్తుతం భారత పర్యటనలో ఉంది. గ్రేటర్ నోయిడాలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఆఫ్ఘనిస్తాన్‌తో నిర్వహించే ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో తలపడనుంది. ఈ మ్యాచ్ సెప్టెంబర్ 9 నుంచి 13 వరకు జరగనుంది. ఆసియాకు వచ్చిన తర్వాత, న్యూజిలాండ్ ఇద్దరు వెటరన్ కోచ్‌లను తన జట్టులో భాగంగా చేసుకుంది. న్యూజిలాండ్ క్రికెట్ జట్టు ప్రస్తుతం భారత పర్యటనలో ఉంది. గ్రేటర్ నోయిడాలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఆఫ్ఘనిస్తాన్‌తో నిర్వహించే ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో తలపడనుంది. ఈ మ్యాచ్ సెప్టెంబర్ 9 నుంచి 13 వరకు జరగనుంది. ఆసియాకు వచ్చిన తర్వాత, న్యూజిలాండ్ ఇద్దరు వెటరన్ కోచ్‌లను తన జట్టులో భాగంగా చేసుకుంది.కివీ జట్టు ఆసియాలో రాబోయే మూడు టెస్టు మ్యాచ్‌లను దృష్టిలో ఉంచుకుని శ్రీలంక మాజీ స్పిన్నర్ రంగనా హెరాత్‌ను స్పిన్ బౌలింగ్ కోచ్‌గా నియమించింది. అతను సక్లైన్ ముస్తాక్ స్థానంలో వచ్చాడు. టెస్టుల్లో 433 వికెట్లతో హెరాత్ టెస్టు ఫార్మాట్‌లో అత్యంత అనుభవజ్ఞుడైన స్పిన్నర్‌లలో ఒకడిగా నిలిచాడు. ఆఫ్ఘనిస్థాన్‌తో టెస్టు మ్యాచ్ ఆడిన తర్వాత న్యూజిలాండ్ శ్రీలంకతో రెండు టెస్టుల సిరీస్ ఆడాల్సి ఉంది. బ్లాక్‌క్యాప్‌లు అక్కడి దేశవాళీ బౌలర్‌ను తమ జట్టులో భాగంగా చేసుకోవడానికి ఇదే కారణం అంటున్నారు.%నోయిడాలో జరగనున్న టెస్ట్ మ్యాచ్ కోసం న్యూజిలాండ్ తన జట్టులో టీమిండియా మాజీ బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్‌ను కూడా చేర్చుకుంది. ఇటీవలే టీమిండియా బ్యాటింగ్ కోచ్‌గా రాథోడ్ పదవీకాలం ముగిసింది. టీ20 ప్రపంచకప్ 2024 టైటిల్‌ను భారత్ గెలుచుకోవడంలో అతను కీలక పాత్ర పోషించాడు.
హెరాత్, రాథోడ్‌లు జట్టుకు కొత్త సమాచారాన్ని అందించడమే కాకుండా దేశీయ పరిస్థితులపై కూడా అవగాహన కల్పిస్తారని బ్లాక్‌క్యాప్స్ కోచ్ గ్యారీ స్టెడ్ అన్నారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ.. హెరాత్, రాథోడ్‌లు మా టెస్ట్ గ్రూప్‌లో చేరినందుకు చాలా సంతోషిస్తున్నాం. ఇద్దరు ఆటగాళ్లు క్రికెట్ ప్రపంచంలో ఎంతో గౌరవం ఉంది. మా ఆటగాళ్లు వారి నుంచి నేర్చుకునే అవకాశం కోసం ఎదురు చూస్తున్నారని నాకు తెలుసు. ఉపఖండంలో మూడు టెస్టు మ్యాచ్‌ల్లో రంగనాతో కలిసి పనిచేసే అవకాశం రావడం మా ముగ్గురు ఎడమచేతి ఆర్థోడాక్స్ స్పిన్నర్లకు, ముఖ్యంగా ఇజాజ్, మిచ్, రాచిన్‌లకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. గాలెలో టెస్టు ఫార్మాట్‌లో రంగనా 100కు పైగా వికెట్లు పడగొట్టాడు. మా జట్టు ఈ మైదానంలో రెండు టెస్టు మ్యాచ్‌లు ఆడుతుంది. అందువల్ల ఆ పిచ్‌పై అతని పరిజ్ఞానం అమూల్యమైనది' అంటూ చెప్పుకొచ్చాడు.

# పుష్పతో పెట్టుకోవడం కంటే సైడివ్వడమే బెటర్



పాన్ ఇండియా బిగ్గెస్ట్ మూవీ గా రాబోతున్న సినిమాల్లో పుష్ప సెకండ్ పార్ట్ కూడా టాప్ లిస్టులో ఉంది అని చెప్పవచ్చు. అల్లు అర్జున్ సుకుమార్ కాంబినేషన్లో రాబోతున్న ఈ క్రేజీ ప్రాజెక్టు పై అంచనాలు మామూలుగా లేవు. ఫస్ట్ పార్ట్ తోనే బాక్స్ ఆఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్పరాజ్ ఇప్పుడు రెండవసారి అంతకుమించి అనేలా సక్సెస్ అందుకోవాలి అని అడుగులు వేస్తూ ఉన్నాడు. అందుకు తగ్గట్టుగా ప్రమోషన్స్ కూడా ప్లాన్ చేస్తున్నారు. రీసెంట్ గా విడుదలైన టీజర్ ఏ స్థాయిలో రెస్పాన్స్ అందుకుందో స్పెషల్ గా చెప్పనవసరం లేదు. కాబట్టి తదుపరి అప్డేట్స్ విషయంలో కూడా అంతే జాగ్రత్తగా ఉంటున్నట్లు సమాచారం. మెగా ప్రశంసలు బాక్సాఫీస్ వద్ద కలెక్షన్స్ అనుకున్నట్లు రావాలి అంటే కంటెంట్ బలంగా ఉండడం మాత్రమే కాదు.. పోటీగా ఇతర సినిమాలు కూడా పెద్దగా ఉండకూడదు. అలాగని పుష్ప 2కి పోటీగా వచ్చే సినిమాలకు ప్రమాదం ఉండకుండా ఉండదు. పుష్పరాజ్ ఏ మాత్రం క్లిక్ అయినా బాలీవుడ్ సినిమాలు సైతం బొక్కబోర్లా పడే అవకాశం ఉంది. ఎందుకంటే రీసెంట్ గా వచ్చిన టీజర్ తోనే పుష్పరాజ్ తాకిడి గట్టిగా ఉండబోతున్నట్లు ఒక సూచనలు అయితే వచ్చాయి. దీంతో పుష్పరాజ్ కు ఎదురుగా వెళ్లే ధైర్యం ఎవరు చేయకపోవచ్చు అని అర్థమవుతుంది. ఈ సినిమా ఆగస్టు 15 డేట్ కు రాబోతున్న విషయం తెలిసిందే. అయితే ఇదే డేట్ కు అజయ్ దేవగన్ రోహిత్ శెట్టి కాంబినేషన్లో రాబోతున్న సింగం ఎగైన్ సినిమా కూడా రావాలని అనుకుంది. అయితే ఇప్పుడు పుష్ప రాజ్ సినిమాకి ఎక్కువ స్థాయిలో డిమాండ్ పెరుగుతోందని వాళ్ళు తప్పుకునేలా కనిపిస్తున్నారు. కేజీఎఫ్ కంటే అద్భుతమైన ఆఫర్లు మైత్రి మూవీ మేకర్స్ కు వస్తున్నట్లుగా తెలుస్తోంది. డిస్ట్రిబ్యూటర్స్ వీలైనంత ఎక్కువ థియేటర్లో పుష్ప రాజ్ కోసం బ్లాక్ చేసుకునే అవకాశం అయితే ఉంది. ఇక అజయ్ దేవగన్ సినిమాకు కూడా థియేటర్స్ దొరుకుతాయి కానీ ఎక్కువగా పుష్ప 2 హడావిడి ఉంటే మాత్రం ముప్పు తప్పదు. కాబట్టి సినిమాను దీపావళికి వాయిదా వేసుకోవాలని చూస్తున్నారు. అంతేకాకుండా అజయ్ సినిమా షూటింగ్ కూడా చాలా వరకు బ్యాలెన్స్ ఉంది. ఎంత స్పీడ్ గా వర్క్ చేసినా కూడా ఆ సమయానికి వచ్చే అవకాశం లేదట.
అది కూడా ఒక కారణం. అందుకే సినిమాను వాయిదా వేసే ఆలోచనలో ఉన్నట్లుగా తెలుస్తోంది.
పుష్ప 2కి అయితే బాలీవుడ్లో మిగతా ఎవరు కూడా పోటీగా వచ్చే ప్రయత్నం చేయాలని అనుకోవడం లేదు. మరి ఈ అవకాశాన్ని పుష్ప సినిమా సినిమా ఎలా ఉపయోగించుకుంటుందో చూడాలి.

# బుట్ట బొమ్మకి మళ్లీ హ్యాండ్ ఇచ్చారా..?



నిన్న మొన్నటిదాకా సూపర్ ఫాం లో ఉన్న హీరోయిన్ సడెన్ గా ఒక్క ఆఫర్ కూడా లేక కెరీర్ డైలమాలో పడేలా చేసుకుంది. స్టార్ హీరోల సరసన ఫస్ట్ ఆప్షన్ తనే అనిపించుకున్న అమ్మడు కాస్త స్టార్ ఛాన్స్ కాదు కనీసం ఏ అవకాశం కూడా ఇవ్వలేనంతగా దూరమైంది. మొన్నటిదాకా చేతి నిండా సినిమాలతో అదరగొట్టిన అమ్మడు కాస్త ఇప్పుడు చేతిలో సినిమా లేక ఖాళీ అయ్యింది. లేటెస్ట్ గా ఒక సినిమా డిస్కషన్ స్టేజ్ లో ఉందని అనుకుంటుండగా ఇప్పుడు ఆ ఛాన్స్ కూడా వేరే హీరోయిన్ కు దక్కిందని తెలుస్తుంది. టాలీవుడ్ లో అన్ లక్కీ టైం కొనసాగిస్తున్న హీరోయిన్ గా బుట్ట బొమ్మ పేరు వినిపిస్తుంది. దువ్వాడ జగన్నాథం ముందు రెండు సినిమాలు చేసినా అమ్మడు వాటితో సక్సెస్ అందుకోలేదు. డీజేతో అమ్మడు ఆడియన్స్ మనసులు గెలిచింది. ఇక అప్పటి నుంచి వరుస స్టార్ సినిమాలతో దూసుకెళ్లింది. యాక్టింగ్ పరంగా సోసోగానే అనిపించినా గ్లామర్ షోలో ఫస్ట్ క్లాస్ మార్కులు కొట్టేసిన పూజా హెగ్డే టాలీవుడ్ లో టాప్ ప్లేస్ దక్కించుకుంది. అయితే సడెన్ గా వరుస ఫ్లాపులు ఆమె గ్రాఫ్ పడిపోయేలా చేసింది. సినిమాలు ఆడకపోవడంతో ఆమెకు ఛాన్సులు కూడా కరువయ్యాయి. మహేష్ గుంటూరు కారం నుంచి తప్పుకోవడం ఆమెను మరింత రిస్క్ లో పడేసింది. అయితే న్యాచురల్ స్టార్ నాని హీరోగా సుజిత్ డైరెక్షన్ లో చేయబోయే సినిమాలో పూజా హెగ్డే నటిస్తుందని టాక్ వినిపించింది. అయితే పూజాని అనుకున్నారో లేదో కానీ ఇప్పుడు ఆమె ప్లేస్ లో మిస్టర్ బచ్చన్ హీరోయిన్ భాగ్య శ్రీ బోర్స్ ని హీరోయిన్ గా ఫిక్స్ చేస్తున్నారట. పూజా హెగ్డే దాదాపు ఫిక్స్ అనుకుంటున్న ఈ ఒక్క ఆఫర్ కూడా ఆమె చేతి నుంచి జారిపోయింది. సో టాలీవుడ్ లో పూజా బ్యాడ్ టైం ఇంకా కొనసాగుతూనే ఉంది. రవితేజ, నాని ఇలా టైర్ 2 హీరోల సినిమాల్లో కూడా పూజాని తీసుకునేందుకు ఆసక్తి చూపించట్లేదు. అందుకే బాలీవుడ్ వైపే ఆఫర్ల కోసం ప్రయత్నాలు చేస్తుంది పూజా హెగ్డే. నాగ చైతన్య హీరోగా చేస్తున్న నెక్స్ట్ సినిమాలో పూజా బేబికి ఛాన్స్ ఇస్తున్నారని టాక్ నడుస్తుంది. చైతు సినిమా ఒక లైలా కోసం సినిమాతోనే తెలుగు తెరకు పరిచయమైన పూజా హెగ్డే ఈ టఫ్ టైం లో మళ్లీ రెండోసారి కూడా చైతన్య సినిమా తోనే రాబోతుంది. మరి ఈ ఛాన్స్ అమ్మడికి మరిన్ని అవకాశాలు వచ్చేలా చేస్తుందా లేదా అన్నది చూడాలి.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com